

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కడప

fb.com/vaartha Digital

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-9-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 217 పేజీలు: 10+4 వెల: 8.00



న్యాయవ్యవస్థలోకి 'రోబో జడ్జి'లు!

భారత్‌లో పెరుగుతున్న వృద్ధతరం

5


## సవ్యంగా ఎరువుల సరఫరా



అందుబాటులో 77 వేల మె.ట ఎరువులు

మరో 10 రోజుల్లో రానున్న 41 వేల మె.ట

కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

### డిమాండ్ మేరకు రైతులకు అందజేత

**విజయవాడ, సెప్టెంబరు 6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందని....రైతులకు డిమాండ్ మేరకు ఎరువులు అందుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అధికారులు వివరించారు. ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో సిఎం చంద్రబాబు శనివారం టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. ఎరువుల సరఫరాపై రైతుల నుంచి నేరుగా తాను తెప్పించుకున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా సీఎం రివ్యూ చేశారు. అధికారులు ఇచ్చే సమాచారంతో పాటు ఆయా జిల్లాల నుంచి తెప్పించుకున్న సమాచారాన్ని పోల్చి ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ఏపి జిల్లాల్లో ఎంతెంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి...డిమాండ్ ఎలా ఉంది అనే విషయాలను ముఖ్యమంత్రికి వివరించారు.

**డిమాండ్ కు సరిపడా ఎరువుల లభ్యత**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. రేపు కాకినాడ పోర్టుకు ఒక వెజల్ వస్తోందని...దీని నుంచి 15 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్రంలో అందుబాటులో ఉంటాయని అధికారులు వివరించారు. ఇవి కాకుండా మరో 10 రోజుల్లో 41 వేల టన్నుల ఎరువులు రాష్ట్రానికి అదనంగా రానున్నాయని అధికారులు సిఎంకు వివరించారు. అయితే బాపట్ల, కృష్ణా, కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఎరువుల కొరత ఉందని... ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇతర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ సమస్య కూడా సత్వరమే పరిష్కరించాలని సిఎం సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నుంచి...జిల్లా కలెక్టర్ వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎరువుల సరఫరాను పరిశీలించాలని సిఎం సూచించారు. ఎరువుల లభ్యత గురించి రైతులకు వివరించి వాళ్ల ఎటువంటి ఆందోళన పడకుండా చూడాలన్నారు. అందరికీ ఎరువులు అందుతాయనే భరోసాను రైతులకు కల్పించాలని చెప్పారు. వచ్చే రబీలో వెబ్ ల్యాండ్ ఈ పంట అనుసంధానంతో రైతుల ఆధార్ ఆధారంగా ఎరువులు సరఫరా చేపట్టాలని అధికారులకు సిఎం సూచించారు. దీని కోసం ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని చెప్పారు. ఎవరు ఎంత పంట వేస్తారో ఈ పంట నమోదు ద్వారా చూసి వారికి అవసరమైన మేరకు ఎరువులు ఇచ్చే మెకానిజం తీసుకురావాలి.దీని కోసం అవసరమైన డేటా అనుసంధానం జరగాలని సిఎం అధికారులకు చెప్పారు. కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి బాధ్యత తీసుకుని రైతులకు ఎరువుల సరఫరాపై అవగాహన కల్పించడాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. అన్ని జిల్లాల్లో ఈ తరహా కార్యక్రమం చేపట్టి.ఎరువుల సరఫరాలో ఉన్న అన్ని అనుమానాలను తొలగించాలని చెప్పారు. అధికారులు సత్వర స్పందన, సమన్వయంతోనే స్పందించే ప్రభుత్వంగా ప్రజలు గుర్తిస్తారని అధికారులకు సీఎం తెలిపారు.

## నేడు సంపూర్ణ చంద్ర గ్రహణం




### ఎరుపు, నారింజ రంగులో దృశ్యం

రాత్రి 9.57 నుంచి తెల్లవారుజామున గం.1.26 దాకా భారత్, ఆసియా, ఆస్ట్రేలియా, ఐరోపా, అంటార్కిటిక్ ప్రాంతాల్లో కనిపించనున్న గ్రహణం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించనున్నది. ఈ ఏడాదిలో చివరి ఖగోళ అద్భుతంగా పిలిచే ఈ గ్రహణం 82 నిమిషాల సుదీర్ఘంగా వుండనుంది. వాతావరణంలో కనిపించనున్న మార్పులతో పాటు చంద్రుడు భూమికి చేరువగా వుండ డంతో ఈ గ్రహణం సాధారణంకంటే పెద్దదిగానూ, బ్లడ్ మూన్‌గా శాస్త్రజ్ఞులు నామకరణం చేశారు. ఎరుపు, నారింజ రంగులో చంద్ర గ్రహణం ప్రకాశవంతంగా కనువిందు చేయనుంది. ఆదివారం రాత్రి 9.57 గంటలకు మొదలుకానున్న ఈ గ్రహణం సోమవారం తెల్లవారుజామున 1.26 గంట ల వరకు వుంటుంది. మూడు గంటల 29

>>2

## కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ వంతెన!



కృష్ణా నదిపై కూచిపూడి నృత్యభంగిమలో ఐకానిక్ కేబుల్ వంతెన

విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారితో అనుసంధానం గుర్తింపునిచ్చేలా నృత్యభంగిమతో నిర్మాణం

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారితో అనుసంధానించేందుకు కృష్ణా నదిపై ఒక ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మిస్తుంది.వివిధ ఐకానికి మోడల్స్‌లో ఈ వంతెన ఉండాలన్నది క్రడా లక్ష్యం, ఆ దిశలో ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈవంతెన నిర్మాణం ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేయడం, ట్రాఫిక్‌ను తగ్గించడం కోసం మాత్రమే కాకుండా, అమరావతికి ఒక సాంస్కృతిక, శిల్పకళా గుర్తింపు తీసుకొచ్చేలా ఈ డిజైన్లను రూపొందించారు. ప్రభుత్వం నాలుగు విభిన్న డిజైన్లు రూపొందించి, వాటిలో ఉత్తమమైనదాన్ని ప్రజలే ఎంపిక చేయాలన్న ఉద్దేశంతో దిళిదీతి వెబ్‌సైట్‌లో ఓటింగ్‌కు పెట్టింది. ప్రతి పౌరుడికీ డిజైన్ ఎంపికలో భాగస్వామ్యం అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం సీఆర్డీఏ(క్రడ) అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లాలి. పేరు, ఫోన్ నంబర్ నమోదు చేయాలి. నలుగు డిజైన్లలో మీరు ఇష్టపడిన ఒక డిజైన్‌ను ఎంచుకోవాలి. క్యాప్చా కోడ్

>>2

## కొత్తగా 89 రైతు బజార్లు




### యేటా రూ.20 వేలకోట్ల టర్నోవర్: సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 80 కొత్త రైతు బజార్లను తీసుకొచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు.అధునాతన హంగులతో సత్వరమే రైతు బజార్లను నిర్మించాలని అధికారులను ఆదేశించినట్లు రైతు బజార్ల నిర్వహణ,కూరగాయలు,ఇతర గృహ అవసర వస్తువులు,రైతులకు గిట్టుబాటు ధర లభ్యత,దళారుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వ్యవసామ మార్కెటింగ్‌శాఖ అధికారులతో చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. ఏటా రూ.2,000 కోట్ల వ్యాపారం టర్నోవర్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు.కొత్తగా వచ్చే వాటితో పాటు పాత రైతుబజార్లలో సైతం కూల్ ఛాంబర్లు, కోర్డ్ రూంలను నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్రంలో 10 చోట్ల వీటిని ఏర్పాటు చేయడంతో రైతులు మార్కెట్‌లో తక్కువ ధర ఉన్నప్పుడు ఉత్పత్తులను అక్కడ నిల్వ చేసుకుని గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత వాటిని అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం కూరగాయలకే పరిమితమైన రైతుబజార్లలో వాణిజ్య పంటలను సైతం అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడతామని ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. రైతు బజార్లు ఇప్పుడు 127 ఉన్నాయి. వీటితో పాటు కొత్తగా మరో 80 రైతు బజార్లను ఏర్పాటు చేయనున్నాం. దీన్ని ఒక వ్యాపార సంస్థగా తీర్చిదిద్దనున్నాం. ప్రస్తుతం కూరగాయలకే పరిమితమైన రైతుబజార్లలో వాణిజ్య పంటలను సైతం అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడతాం చంద్రబాబు ఈ సందర్భంలో వ్యాఖ్యానించారు. పంట ఉత్పత్తుల తాజా ధరల వివరాలు

>>2

## బిసి సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు

### బిసిలపై సిఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం ఈ అవార్డు: మంత్రి సవిత



**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించింది. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధతమయ్యే నిరుద్యోగ బీసీ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు గానూ 2025 సంవత్సరానికి సంబంధించి ఈ అవార్డు లభించింది. ఈ అవార్డును ఈనెల 20 తేదీన న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ, సివిల్ సర్వెసెస్ కు ఉచిత కోచింగ్ అందజేశారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహణ చేపట్టింది. అత్యధిక ఉపాధ్యాయ పోస్టులను బీసీ నిరుద్యోగ యువత సాధించాలన్న లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించింది. ఈ ఉచిత శిక్షణ కేంద్రాల ద్వారా 1,674 మందికి కోచింగ్ అందజేశారు. వారికి నెలకు రూ.1500ల చొప్పున స్టయిఫండ్, పుస్తకాల కొనుగోలు మరో రూ.1000లు అందజేశారు. ఆన్ లైన్ లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ నిర్వహించగా, 4,774 మందికి ఈ శిక్షణను వినియోగించుకున్నారు. ఇలా ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా 6,470 మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ సన్నద్ధతకు ఉచిత శిక్షణ అందజేశారు. సివిల్ సర్వెసెస్ కు కూడా 83 మంది బీసీ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణ అందజేసింది. ఈ శిక్షణల ద్వారా వందలాది మంది బీసీ అభ్యర్థులు టీచర్, గ్రూప్1, రైల్వే సహా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించగలిగారు.

**స్కోచ్ అవార్డు రాకపై మంత్రి సవిత హర్షం**

బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు.నిరుద్యోగ బీసీ యువతను ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నతస్థానాల్లో నిలపాలన్న లక్ష్యంతో మెగా డీఎస్సీ, సివిల్ సర్వెసెస్ కోచింగ్ అందజేసినట్లు తెలిపారు. ఉచిత శిక్షణ ద్వారా ఎందరో బీసీ అభ్యర్థులు పలు ప్రభుత్వం ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. బీసీయువత ఉన్నతికి సీఎంచంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఈఅవార్డు నిదర్శనమన్నారు. జగన్ ప్రభుత్వంలో బీసీలు తీవ్ర నిరాదరణకు గురయ్యారన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను

>>2


లిక్కర్ కేసు నిందితులు ముగ్గురికి బెయిలు 2


## లిక్కరు స్కామ్ కేసు: మిథున్‌రెడ్డికి ముందస్తు బెయిలు



**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడు ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ ఇస్తూ తీర్పునిచ్చింది. ఏపీ లిక్కర్ కేసులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని మిథున్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు అనుమతి ఇవ్వడంతో జైలు నుంచి విడుదలయ్యారు. ఈ నెల 11న తిరిగి సరెండర్ కావాలని ఆదేశిచింది.



విచారణ చేస్తున్న పోలీసులు



చిన్నారి (ఫైల్)

## చిన్నారిని చిదిమేసిన కసాయితల్లి

### ఆర్నెల్ల బాలిక అదృశ్యంలో వీడిన మిస్టరీ

**తిరుపతి,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబంలో గొడవలు చివరకు నవమాసాలు మోసి కన్నకూతురినే కసాయిగా మారిన తల్లి చెరువులో పడేసి హతమార్చింది. ఈ విషాద సంఘటన శనివారం ఉదయం ఎన్నో ఉత్కంఠలతో చివరకు కన్నతల్లే కసాయిగా మారిన సంఘటన ఉది. తిరుపతి కొరమేనుగుంట దేవుడికాలనీలో తిరుపాల్, చందన నివాసముంటున్నారు.వీరికి ఆరునెలల చిన్నారి రమ్య ఉంది. అప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉండటంతోబాటు భర్త వేధింపులు భరించలేకచందనం శనివారం ఉదయం ఇంటికి సమీపంలోని చెరువులో దారుణంగా చిన్నారిని పడేసి హత్యచేసింది. ఆపై ఏమీ తెలియనట్లు బుకాయించి ఇంటివద్దనుండి కనిపించకుండా

>>2

## రాజధాని వైభవానికి ప్రతిబింబం అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్

వినియోగదారులకు ప్రత్యేక రాయితీలు

తక్షణ మంజూరు

జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి (నారెడ్కో) రాష్ట్ర చైర్మన్ గద్దె చక్రధర్




**విజయవాడ, సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని వైభవాన్ని ప్రతిబించేలా ఏర్పాటు చేస్తున్న అమరావతి ప్రాపర్టీ పెస్టివల్ 2025ను సద్వినియోగం చేసుకోవాలని జాతీయ స్దిరాస్తి అభివృద్ది మండలి (నారెడ్కో) రాష్ట్ర చైర్మన్ గద్దె చక్రధర్ అన్నారు. అందరికీ అందుబాటు ధరలలో సొంత ఇంటి కలను నెరవేర్చుకునే శుభతరుణం ఇదేనన్నారు. శనివారం నగరంలోని పార్క్ హయత్ లో ప్రాపర్టీ ఫెస్టివల్ ప్రారంభ సూచనగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవానికి సంబంధించి అన్ని విశేషాలతో తీర్చిదిద్దిన దృశ్య శ్రవణ ప్రదర్శనను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చక్రధర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్థిరాస్తి రంగం పట్ల అత్యంత సానుకూలంగా చేపట్టిన సంస్కరణల ఫలితంగా ప్రస్తుతం పురోగమన దిశలో ఉన్నామన్నారు. నారెడ్కో సెంట్రల్ జోన్ చైర్మన్ సందీప్ మండవ మాట్లాడుతూ సెప్టెంబరు 19,20,21 తేదీలలో నిర్వహించే ఈ కార్యక్రమంలో వినియోగదారులకు అమ్మకందారులు ప్రత్యేక రాయితీలు అందిస్తున్నాయన్నారు. అర్హతలు ఉన్న వారికి బ్యాంకులు సైతం తక్షణ రుణ మంజూరు పత్రాలు అందచేస్తాయని వివరించారు. సిఆర్ డిఎ సైతం ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేసి అయా లేఅవుట్‌లు, అపార్ట్‌మెంట్‌లకు

>>2


RAPHE mPhibr
प्रत्यक्षं किम् प्रमाणं

ఇండియాలో వినూత్న ఆవిష్కరణల అత్యుత్తమ ఎయిర్‌క్రాఫ్ట్ ఉత్పత్తిదారులుగా

మేం కాంపోజిట్ లేఅప్ టెక్నీషియన్స్‌ను అద్దె ప్రాతిపదికన ఆహ్వానిస్తున్నాం

ఉత్తరప్రదేశ్ నోయిడా

5+ సంవత్సరాల యొక్క అనుభవం

ప్రయోజనాలు

15 LPA వరకు జీతం
రిలొకేషన్ వ్యయాలు కవర్ అవుతాయి
ఉత్తేజం కలిగించే జాయినింగ్ బోనస్
అభివృద్ధి పొందే అవకాశాలు
40+ వార్షిక సెలవులు
ఆరోగ్య బీమా మరియు OPD ఖర్చులు కవర్ అవుతాయి
ఇన్-హౌస్ భోజన వసతి 24/7 రవాణా



ఇండియాలో 28 రాష్ట్రాల్లో 24 రాష్ట్రాల ప్రాతినిధ్యం గల భిన్నత్వం మేధా బృందంలో చేరండి!

ఇప్పుడే దరఖాస్తు చేయండి: hr@mphibr.com



గుజరాత్‌లోని జస్దాన్ తాలూకా జాంగ్వాడ్ గ్రామం సమీపంలో ఆదివారం ప్రమాదానికి గురైన కారు

## చిన్నారిని చిదిమేసిన కసాయితల్లి

>> పోయిందని ఆందోళన చెందారు. కొద్దిసేపట్లోనే పాపాకోసం తల్లిదండ్రులు హైరానా పడి పరిసరాల్లో వెదికారు. అయినా చిన్నారి ఆచూకీ తెలియలేదు. ఈ కేసును తొలుత మిస్సింగ్ క్రింద నమోదు చేసిన అలిపిరి పోలీసులు తీవ్రంగా పరిగణించి గాలింపు చేపట్టారు. ఆర్నెళ్ళ చిన్నారిని ఎవరైనా పథకం ప్రకారం అపహరించారా?లేక ఆకతాయిలు ఎవరైనా మద్యంమత్తులో ఎత్తుకెళ్ళారా అనే ఆందోళన ఆ ప్రాంతంలో చోటుచేసుకుంది. చిన్నారి కనిపించకుండా పోయిన సంఘటన తీవ్రంగా పరిగణించిన ఎస్పీ తదుపరి గాలింపుకు ఐదు ప్రత్యేక బృందాలు నియమించారు. కుటుంబసభ్యుల నుండి సేకరించిన సమాచారంతో సిఐ రామకిశోర్ ప్రత్యేక టీమ్‌లు గాలింపు చేపట్టారు. ప్రత్యేక డ్రోన్ కెమెరాలతో ఆ ప్రాంతాల్లో గాలించారు. అనుమానంతో తిరుపాల్, చందనలను విచారణ చేసిన పోలీసులకు దిమ్మతిరిగే సమాధానం తెలిసింది. దీంతో తల్లే హంతకురాలని తేలింది. ముగ్గురు కుమార్తెలు కావడం, ఆరునెలల చిన్నారిని చెరవులో పడేసి హత్యచేసింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా చిన్నారి తండ్రి పాతసామాన్ల వ్యాపారంచేస్తుస్తున్నారు.

## కొత్తగా 89 రైతు బజార్లు

>> ఎప్పటికప్పుడు తెలిసేలా రైతులు, వినియోగదారుల ఫోన్లకు మెసేజ్‌లు పంపే వ్యవస్థను ప్రభుత్వం రూపొందిస్తోంది. మొబైల్ యాప్‌లు సైతం అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తోంది. ధరల వివరాలను తెలియజేసే విధంగా ఎల్‌ఈడీ డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తున్నారు. రైతుబజార్ అనేది అన్నదాతకు, వినియోగదారుడికి మధ్య అనుసంధానమై ఉంది. ఇక్కడ రైతు పండించిన పంటకు మంచి ధర లభించడంతోపాటు ప్రజలకూ సరసమైన ధరల్లో కూరగాయలు దొరుకుతాయి. అందుకే వీటి సంఖ్య పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 127 రైతుబజార్లు ఉండగా మరో 80 ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇన్నాళ్లూ కూరగాయలకే పరిమితమైన రైతుబజార్లలో ఇక నుంచి వాణిజ్య పంటలూ విక్రయించేలా ప్రణాళిక రచిస్తోంది. చిన్న, సన్నకారు రైతులకు మద్దతుగా నిలిచేందుకు 1999వ సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్న చంద్రబాబు తెచ్చిన వ్యవస్థే రైతుబజార్. దళారుల దోపిడీకి ఏ విధమైన ఆస్కారం లేకుండా రైతులకు మేలు చేకూర్చడంతో పాటు ప్రజలకు తక్కువ ధరలకే నాణ్యమైన కూరగాయలను అందిస్తున్నాయి. గత 25 ఏళ్లుగా విశేష ఆదరణతో అంతకంతకూ విస్తరిస్తూ నేడు వీటి సంఖ్య 127కు చేరింది. ప్రతి ఏటా రైతుబజార్ల ద్వారానే దాదాపు 2 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యాపారం జరుగుతోంది. తక్కువ ధరలకే కూరగాయలు లభిస్తుండటంతో వీటిల్లో కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపడంతో రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే రైతుబజార్ల సంఖ్యను పెంచేందుకు కూటమి సర్కార్ కసరత్తు చేస్తోంది. ప్రధానంగా నగరాలు, పట్టణాలు విస్తరిస్తుండటంతో వాటి శివారు ప్రాంతాల్లో ఇంకొన్ని రైతుబజార్లను ఏర్పాటు చేసేందుకు చర్యలను చేపట్టింది.

## మోడీ గొప్ప ప్రధానమంత్రే.. కానీ..
### డొనాల్డ్ ట్రంప్ వాఖ్య

**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** భారత్‌పై అమెరికా భారీ సుంకాలు విధించడంతో రెండు దేశాల మధ్య సంబంధాలు ఇటీవల బలహీనపడ్డాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోడీని పొగిడినట్టే పొగిడి, అతడి తీరు నచ్చలేదని వ్యాఖ్యానించారు. ట్రంప్ శుక్రవారం వైట్‌హౌస్‌లో సిఇఒలకు ఇచ్చిన విందు సందర్భంగా మాట్లాడుతూ.. భారత్, రష్యాలకు దూరమయ్యాం అంటూ తన ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. ఆ రెండు దేశాలు చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయని పేర్కొన్నారు. దీనిపై శనివారం మీడియా ప్రశ్నించగా ఆయన స్పందించారు. రష్యా నుంచి భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తోందని, అది తనను చాలా నిరాశకు గురిచేసిందని చెప్పారు. 'భారత్‌తో సంబంధాల పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నారా..?' అని మీడియా ప్రశ్నించగా.. 'కచ్చితంగా' అని ట్రంప్ బదులిచ్చారు. 'నేను ఎప్పుడూ అదే కోరుకుంటా. ప్రధాని మోడీతో నేను ఎప్పుడూ స్నేహంగానే ఉంటా. ఆయన గొప్ప ప్రధాని. కానీ.. ప్రస్తుతం ఆయన చేస్తున్నది నాకు నచ్చడంలేదు. భారత్–అమెరికా దేశాల మధ్య ప్రత్యేకమైన బంధం ఉంది. దీనిపై ఆందోళన అవసరం లేదు' అని చెప్పారు.ఇటీవల మోడీ అమెరికాలో పర్యటించిన విషయాన్ని కూడా ట్రంప్ గుర్తు చేశారు. శుక్రవారం ఆయన ట్రూత్ సోషల్‌లో.. 'భారత్, రష్యాలను అమెరికా కోల్పోయింది. అవి రెండూ చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయి' అని పేర్కొన్నారు. ఆ పోస్టుతోపాటు ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు కలిసి ఉన్న ఫొటోను కూడా ట్రంప్ పంచుకున్నారు. ఆ మూడు దేశాలు సుదీర్ఘ, సుసంపన్న భవితవ్యం కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు వ్యంగ్య కామెంట్ చేశారు.

## అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది: ప్రధాని మోడీ

**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** రష్యా నుంచి తక్కువ ధరకు చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌తో యుద్ధానికి సహకరిస్తోందంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు తీవ్ర ఆగ్రహంతో ఉన్న విషయం తెలిసిందే. ఇందుకుగానూ భారత్‌పై భారీ సుంకాలు విధించారు. ట్రంప్ టారిఫ్స్‌తో ఇరు దేశాల మధ్య విభేదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చేటుచేసుకుంది. న్యూఢిల్లీపై విమర్శలు చేస్తూ వస్తున్న ట్రంప్.. తాజాగా స్వరం మార్చారు. భారత్–అమెరికా మధ్య ప్రత్యేక బంధం ఉందని, ప్రధాని మోడీతో స్నేహంగా ఉంటానని పేర్కొన్నారు. అంతేకాదు మోడీ గొప్ప ప్రధాని అంటూ కితాబిచ్చారు. ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ తాజగా స్పందించారు. ట్రంప్ సానుకూల వైఖరి అభినందనీయమంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. భారత్, అమెరికా మంచి భవిష్యత్తు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్‌గా మారింది.అంతకుముందు భారత్–అమెరికా బంధంపై ట్రంప్ ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టిన విషయం తెలిసిందే.

## చంద్ర గ్రహణం

>> నిమిషాల పాటు వుండనున్న గ్రహణ కాలంలో చంద్రుడిని గ్రహణం పూర్తిగా కమ్మేసే సమయం 82ని మిషాలుగా వుండనుంది. గ్రహణ మధ్య కాలం రాత్రి 11.41 గంటు. మోక్ష కాలం అర్ధరాత్రి 1.31 గంటలు. ఈ గ్రహణం భారత్‌తో పాటు ఆసియా, ఆస్ట్రేలియా, ఐరోపా, హిందూ మహా సముద్రం, అంటార్కిటికా. అట్లాంటిక్ మహా సముద్రా ప్రాంతంల్లోనూ కనిపించనుంది. ఇలాంటి గ్రహణం చాలా అరుదుగా సంభవిస్తుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. సూర్యుడు, చంద్రుడి మధ్యలో భూమి వచ్చినపుడు భూమి నీడ చంద్రుడిపై పడు తుంది. దీనివల్ల చంద్రుడు కొంత చీకటిగా లేదా పూర్తిగా చీకటిగా కనిపిస్తాడు. కాగా సంపూర్ణ చంద్ర గ్రహణంలో చంద్రుడు పూర్తిగా భూమి నీడలో కి వస్తాడు. ఈ సమయంలో సూర్యకాంతి చంద్రుడిని నేరుగా చేరదు. భూమి వాతారణంలో ఎరుపు, నారింజ రంగు కాంతి చంద్రుడిని చేరడం వల్ల ఇది బ్లడ్ మూన్‌లా కనిపిస్తుంది. కాగా ఈ గ్రహణాన్ని ఎటువంటి కళ్లద్దాలు లేకుండా చూడవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. కానీ బైనాక్యులర్, టె లిస్కోప్ ఉపయోగిస్తే మరింత స్పష్టంగా చూడవచ్చు. గ్రహణ సమయం ఆయా దేశాల సమయాన్ని బట్టి మారుతుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కాగా గ్రహణ సూతకాలం ఆదివారం మధ్యాహ్నం 12.57 గంటలకే మొదలవుతుందని వారంటున్నారు. ఇదే సమయంలో ఆలయాలను మూసివేయాలని, ఇళ్లలో పూజగదులను మధ్యాహ్నం 12 గంటలకే మూసివేయాలని వారు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో శ్రీకాళహస్తి దేవాలయం మిన హా తిరుపతి సహా అన్ని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను ఆదివారం మధ్యాహ్నం నుంచే మూసివేయనున్నారు. ఇక గ్రహణం తెల్లవారు జామున 1.26 గంటలకు ముగుస్తున్నా తెల్లవారుజామున సూర్యోదయానికి గంట ముందు వరకు సూతకాలం వుంటుందని ఆగమ పండితులు చెబుతున్నారు. దీ ని తరువాతే స్నానాధికాలు చేసి, ఇళ్లతో పాటు ఆలయాలను, పూజా గదులను కడగాలని, విగ్రహాలకు సంప్రోక్షణ చేయాలని ఆగమ పండితులు చెబుతున్నారు. కుంభరాశి, మిన రాశుల వారిపై ఈ గ్రహణం ప్రభావం వుంటుందని. ఈ రాశుల వారు గ్రహణ సమయంలో దైవ ప్రార్థన చేయాల ని వారంటున్నారు. ఇక ఆదివారం సాయంత్రం ఆరు గంటలకే భోజనాలు పూర్తి చేయాలని వారు చెబుతున్నారు. గర్భిణీ స్త్రీలు గ్రహణ సమయం లో బయటకు రావద్దని, ఇళ్లలోనే వుండాలని వారంటున్నారు. గ్రహణం ముగిసిన తరువాత అంటే సోమవారం ఉదయం ఆలయాలలో దాన, ధర్మాలు చేయడం మంచి ఫలితాలను ఇస్తుందని ఆగమ పండితులు చెబుతున్నారు.

## వారం - వర్జ్యం

07-09-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
○ పౌర్ణమి రా. 11.35
శతభిష రా. 9.38
వర్జ్యం : రా. 11.41–12.12
దు.సా. 4.35–5.24
శుభసమయం:ఉ. 6.30–7.15,సా. 7.30–8.10
రాహుకాలం – సా. 4.30–6.00

## వార్తాఫలం

**మేషం :** వివాదాస్పదమైన అంశాలలో తల దూర్చకండి. "తప్పించుకు తిరుగు వాడు ధన్యుడు సుమతీ" అన్నారు.

**వృషభం:** అనుకూల వాతావరణం కొత్త ఆశలకు దారితీస్తుంది. ప్రయాణాలు.

**మిథునం:** అధికారులు, సహోద్యోగులతో సామరస్యంగా మెలిగి లాభపడతారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**సింహం:**బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. శుభవార్తలు.

**కన్య :** సన్నిహితులు నుండి కీలక సమాచారం అందుకుంటారు. విరాళాలు సేకరిస్తారు.

**తుల :**పుస్తక పఠనం యందు ఆసక్తి కలిగి వుంటారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** ఏ పనిని చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. ఇంటా బయటా అనుకూలం.

**ధనుస్సు:** నూతన పెట్టుబడులకు అనుకూలమైన కాలం. ఋణ బాధల నుండి బయటపడుతారు.

**మకరం:** కోర్టుకేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. భూములు కొనుగోలు యత్నాలు చేస్తారు.

**కుంభం:**సంఘంలో మీకంటూ ఓ ప్రత్యేక గౌరవం ఏర్పడుతుంది. వివాహ యత్నాలు కలిసి వస్తాయి.

**మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. నూతన కాంట్రాక్టులు లభిస్తాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ వంతెన!

>> నమోదు చేసి, సబ్మిట్ చేయాలి. ఈ ఓటింగ్ ప్రక్రియ పూర్తిగా ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించేలా డిజైన్ చేశారు. ఈ నాలుగు డిజైన్‌లు కూడా కూచిపూడి నృత్య కళ, ఆధునిక ఇంజనీరింగ్ శైలి మేళవింపుతో ఉన్నాయి. హస్త ముద్ర రూపంలో: ఈ డిజైన్ కూచిపూడి నృత్యంలోని హస్త ముద్రను పోలి ఉంటుంది. రేడియేటింగ్ స్టైల్లో కేబుల్స్ ఉండటం వల్ల ఇది ఒక శక్తివంతమైన నిర్మాణంగా కనిపిస్తుంది. ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని, నాట్య కళను సమగ్రంగా చూపుతుంది. జంట పైలాన్ బ్రిడ్జ్ ఎరుపు, తెలుపు రంగుల్లో రూపొందిన ఈ డిజైన్ రెండు పైలాన్‌లతో ఉంటుంది. ఇది కూచిపూడిలో కనిపించే స్వస్తిక ముద్రను పోలి ఉంటుంది. ఇది భారతీయ సంస్కృతికి, సాంప్రదాయానికి చిహ్నంగా ఉంటుంది.ఎ ఆకార వంతెనఅమరావతిని సూచించేలా ఈ డిజైన్ ఆంగ్ల అక్షరం ఎ రూపంలో ఉంటుంది. అమరావతి పేరుని సూచించేలా ఉండటం, అభయ ముద్రలా ఉండటం వల్ల ఇది శాంతి, రక్షణకు సంకేతంగా కనిపిస్తుంది. ఇది అత్యంత ఆధునికతను ప్రతిబింబిస్తుంది.ఒఒ నమునాను కూచిపూడిలోని కపోత ముద్ర ఆధారంగా డిజైన్ చేశారు. చేతులు ఎత్తి నమస్కరించేలా ఉంటూ, ఓ స్వాగత ద్వారంలా కనిపిస్తుంది. ఇది సందర్శకులకు ఓ సంస్కృతిక అర్థం కలిగిన అపూర్వ అనుభూతిని కలిగిస్తుంది. ఈ ఐకానిక్ కేబుల్ వంతెన అమరావతిలోని రాయపూడి నుంచి ఎన్టీఆర్ జిల్లా మూలపాడు వరకు నిర్మించనున్నారు. దాదాపు 5 కి.మీ. పొడవుతో, ఇది రాజధానిని విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారికి అనుసంధానిస్తుంది. వంతెన పూర్తయిన తర్వాత, ఇది పర్యాటక ఆకర్షణగా మారే అవకాశమూ ఉంది. పక్కనే ఉన్న ప్రాంతాల అభివృద్ధికి సైతం దోహదపడుతుంది.

ఈ ఐకానిక్ బ్రిడ్జ్ కేవలం ఒక రహదారి కట్టడమే కాదు. ఇది మన సంస్కృతిని, కళను, అభివృద్ధిని ప్రపంచానికి చాటే ఒక ఐకానిక్ వంతెగా నిలవనుంది. ప్రజలే ఓటు వేసి ఎంచుకునే ఈ డిజైన్, అమరావతి నగరానికి శాశ్వత గుర్తింపునిస్తుందనే దానిలో ఎటువంటి సందేహం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ డిజైన్లలో మీకు ఏది ఇష్టమో మీరు ఓటు వేయడం ద్వారా అమరావతి నగర భవిష్యత్తులో మీ వంతు పాత్రను పోషించవచ్చు. మీరు ఇంకా ఓటు వేయలేదు అంటే, ఇప్పుడే వెబ్‌సైట్‌కి వెళ్లి ఓటు వేయండి. మీ అభిప్రాయం అమరావతి రూపాన్ని తీర్చిదిద్దుతుంది!. ఇది మన సంస్కృతి, కళ, అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుంది.

## లిక్కర్ కేసు నిందితులు ముగ్గురికి బెయిలు

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మద్యం కుంభకోణంలో కేసులో నిందితులుగా ఉన్న ఏ31ధనుంజయ రెడ్డి, ఏ32కృష్ణ మోహన్ రెడ్డి, ఏ33 బాలాజీ గోవిందప్పలకు ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ సంచలన తీర్పు వెలువరించింది. ముగ్గురు నిందితులు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఇరువర్గాల వాదనలు ముగిసినట్లు తెలిపింది.శనివారం ముగ్గురికీ బెయిల్ మంజూరు చేస్తూ.. ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు మే 14న బాలాజీ గోవిందప్ప, మే 17న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను సిట్ అరెస్ట్ చేసింది. ఈ నేపథ్యంలో ముగ్గురు బెయిల్ కోసం.. ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఏసీబీ కోర్టు విచారణ చేపట్టింది. ఈ మేరకు ఇవాళ(శనివారం) బెయిల్ మంజూరు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే.. ముగ్గురు పాస్‌పోర్ట్‌లు అధికారులకు అప్పగించాలని కోర్టు ఆదేశించింది. ఒక్కొక్కరు లక్ష చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని తెలిపింది. జగన్ ప్రభుత్వం హయాంలో మద్యం విక్రయాల లావాదేవిలన్ని నేరుగా జరిగాయి. అంటే ఎక్కడ డిజిటల్ చెల్లింపులు అనేవి జరగలేదు. దీంతో ఈ ప్రభుత్వంలో జే బ్రాండ్ మద్యం విక్రయాలకు తెర తీశారు. ఈ మద్యం తాగడం వల్ల అనేక మంది మృత్యువాత పడ్డారు. అలాగే పలువురు అనారోగ్యానికి గురయ్యారు. అంతేకాకుండా.. ఈ మద్యం విక్రయాల్లో భారీగా అవినీతి చోటు చేసుకుందంటూ ఆరోపణలు సైతం వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం కుంభకోణంపై సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డిను సిట్ అధికారులు అరెస్ట్ చేసి.. విచారించారు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్పలను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు.

## బిసి సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు

>> పక్కదారి పట్టించారన్నారు. బీసీల స్వయం ఉపాధి యూనిట్లు అందజేయకుండా నోట్లో మట్టికొట్టారన్నారు. నా బీసీలంటూ వెనుకబడిన తరగతుల వారిని జగన్ ఓటు బ్యాంకుగానే చూశాడన్నారు. బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఈ అవార్డు రాకతో తమపై మరింత బాధ్యత పెరిగిందని మంత్రి సవిత తెలిపారు.




న్యూఢిల్లీలోని మయూర్ విహార్ వద్ద ఉన్న ఫ్లైఓవర్ కింద ఆశ్రయం పొందుతున్న వరదబాధిత ప్రజలు

## రాజధాని వైభవానికి ప్రతిబింబం అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్

>> సంబంధించిన వాస్తవ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతుందన్నారు. రానున్న రోజుల్లో అమరావతి ప్రాంతంలో ధరలు పెరిగే అవకాశం ఉందని, ప్రస్తుతమే పెట్టుబడులకు అనువైన సమయమన్నారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ పరుచూరి మాట్లాడుతూ ఎ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించే స్థిరాస్తి ఉత్సవాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రారంభించనున్నారన్నారు. అరవైకి పైగా ప్రదర్శన సంస్థలు తమ ఉత్పత్తులను ప్రజలకు వివరిస్తాయన్నారు. రాష్ట్ర కోశాధికారి చావా రమేష్ మాట్లాడుతూ సాధారణ రిజిస్ట్రేషన్ తో ప్రతి ఒక్కరికీ ఉచిత ప్రవేశం కల్పించామని, ప్రాపర్టీ ఫెస్టివల్ వద్ద తక్షణ రిజిస్ట్రేషన్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని వివరించారు. సెంట్రల్ జోన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్థిరాస్తి రంగాన్ని బలోపేతం చేయటం వల్లే ప్రస్తుతం విభిన్న ప్రాజెక్టులు వినియోగదారులకు అందుబాటుకి వచ్చాయన్నారు. సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమణ మాట్లాడుతూ అమరావతి నిర్మాణం వేగవంతమైన తరుణంలో అందరి దృష్టి ఇక్కడే ఉందన్నారు. కార్యక్రమంలో సిఆర్డిఎ ప్రతినిధులు , సీతారామయ్య, వాసిరెడ్డి వంశీ, పివి కృష్ణ, కోడే జగన్, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం దసరా సమయంలో నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ ను ప్రజలలోకి తీసుకువెళ్లేలా నారెడ్కో వేదిక ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రతినిధి బృందం నిర్ణయించింది.

## నిమజ్జనంలో విషాదం
### కొత్తపట్నం బీచ్‌లో సముద్రంలో మునిగి ఇద్దరు మృతి

**కొత్తపట్నం. సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం మోటుమాల గ్రామానికి చెందిన పురిని నాగరాజు (50) ఈయనకు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు, మరో మృతుడు పురిని పాల చందద్రావు (45) ఈయనకు ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లోడు, ఉన్నట్లు సమాచారం. చిన్నపిల్లలు కావడంతో వారి యొక్క ఆవేదన వర్ణనాతీతంగా ఉన్నది. మోటు మాల గ్రామం మొత్తం శోకసముద్రంలో మునిగిపోయింది. వివరాల్లోకెళ్తే ప్రతి సంవత్సరం మోటుమాల గ్రామంలోని వినాయక నిమజ్జనాలు అన్ని ఒకేరోజు గుండుమాల సముద్ర తీరంలో జరుపుకుంటారు. ఈ సంవత్సరం కూడా శనివారం నిమజ్జనాలు జరిగాయి మధ్యాహ్నం ఒంటిగంటకు నిమజ్జన కార్యక్రమం ముగించుకొని అందరూ ఇళ్లకు చేరారనీ, మృతులతో పాటు మరో ముగ్గురు ఉన్నట్లు సముద్రం వద్ద ఉన్నట్లు సమాచారం. మృతుడు పురిని నాగరాజు సముద్రంలోకి వెళ్లి మునుగుతూ కొట్టుకుపోవడంతో మరో మృతులు బాలచందద్రావు తనను కాపాడుకోవడానికి వెళ్లగా ఇద్దరు సముద్రంలోకి కొట్టుకుపోయి తుది శ్వాస విడిచారు. మిగిలినవారు గ్రామస్తులు సమాచారం తెలియజేయడంతో స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై వి సుధాకర్ హుటా హుటిన సాధన స్థలాన్ని చేరుకొని పరిశీలించడం జరిగింది. మృతదేహాలను ఒంగోలు రిమ్స్ హాస్పటల్ కు పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్సై తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. మృతి చెందిన కుటుంబాలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఫోన్ ద్వారా పరామర్శించి వారి యొక్క కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. అలాగే వినాయక నిమజ్జన సమయంలో అందరూ జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

## ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపలేకపోయా
### రిపబ్లికన్ ప్రతినిధులతో ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** ఎన్నికలలో తానున ఇచ్చిన ఒక ముఖ్యమైన హామీని నెరవేర్చడంలో విఫలమయ్యానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా అంగీకరించారు. రష్యా ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపలేకపోయానని, అది తాను ఎదుర్కొన్న సమస్యల్లోకెల్లా అత్యంత కఠినమైనదని ఆయన పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లోని రోజ్ గార్డెన్‌లో కాంగ్రెస్ సభ్యులతో ఏర్పాటు చేసిన విందు సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో తనకు సత్సంబంధాలు ఉండటం వల్ల ఈ యుద్ధాన్ని చాలా సులభంగా ఆపగలనని మొదట భావించానని, కానీ అది జరగలేదని అన్నారు. నేను ఎన్నో యుద్ధాలను ఆపాను. కానీ అన్నింటికంటే సులభం అనుకున్న రష్యాఉక్రెయిన్ యుద్ధమే అత్యంత కఠినమైనదిగా మిగిలిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చాక ఏడు సుదీర్ఘ యుద్ధాలను ఆపానని తెలిపారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న కొన్ని అంతర్జాతీయ వివాదాలను కేవలం గంటల వ్యవధిలోనే పరిష్కరించగలిగానని ట్రంప్ ఈ సందర్భంగా చెప్పారు. కానీ ఉక్రెయిన్ విషయంలో మాత్రం ఆశించిన ఫలితం రాలేదని వివరించారు. గత ఏడు నెలల కాలంలో తాను చేసినంతగా ఎవరూ చేయలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఒక ఘర్షణ ముగియడం అసాధ్యమని అందరూ భావించారని, కానీ తాను రెండు గంటల్లో ముగించానని అన్నారు. కాగా, తాను అధ్యక్షుడిగా ఎన్నికైతే కేవలం 24 గంటల్లోనే రష్యాఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతానని ట్రంప్ తన ప్రచారంలో పదేపదే హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే, అధికారం చేపట్టిన తర్వాత ఈ విషయంలో చెప్పుకోదగ్గ పురోగతి కనిపించలేదు. ఇటీవలే ఆగస్టులో చరిత్రాత్మక అలస్కా సదస్సులో ఇరు పక్షాలతో చర్చలు జరిపినా, ఎలాంటి అధికారిక ఒప్పందం కుదరకపోవడం గమనార్హం.

# తురకపాలెంలో ప్రతిఒక్కరి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం కావాలి
### రేపటికల్లా రెడీ చేయండి: అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ సెప్టెంబర్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** అంతుచిక్కని ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు లోతైన అధ్యయనం చేయడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేయాల్సి బాధ్యతను హెల్త్ విభాగంలో క్షేత్రస్థాయి నుంచి ఉన్నత వైద్యాధికారుల వరకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏపీ చంద్రబాబు నాయుడు అన్నారు. కొన్ని రోగ లక్షణాలు అంతు చిక్కవు వాటిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలన్నారు.ఏ రోగం వల్ల ప్రాణ నష్టం ఉండకూదన్నారు.చికిత్స అందిస్తునే రోగుల దగ్గర నుంచి నమునాలను సేకరించి, నూతన తరుణోపాయాలను అందుబాటులోకి తేవాలన్నారు.గత రెండు నెలలుగా గుంటూరు జిల్లా తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో సంభవిస్తున్న వరుస మరణాలపైనా, ఆ గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్యారోగ్య శాఖాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయంలో దీనిపై చర్చించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. జులై, ఆగస్ట్ నెలల్లో ఈ గ్రామం నుంచి 20 మంది చనిపోవడానికి గల కారణాలపై మొదట దృష్టి పెట్టాలన్నారు.ఇది సామాన్య విషయం కాదన్నారు.అందుకే ముందుగా అనుమానిత లక్షణాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అన్నికోణాల్లోనూ పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం శని, ఆది వారాలు ప్రత్యేక వైద్య బృందాలు తురకపాలెం పంపించాలని... గ్రామంలోని అందరికీ నిర్దేశిత 42 వైద్య పరీక్షలు నిర్వహించి సోమవారం కల్లా హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలన్నారు. అక్కడ ప్రజల్లో నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి... దీనిని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలన్నారు. అనారోగ్య తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించాలని ఆదేశించారు.

**కేంద్ర వైద్య బృందాల సాయం తీసుకోండి**

సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఎయిమ్స్ సహా కేంద్ర వైద్య బృందాలు రప్పించండి...అవసరమైతే అంతర్జాతీయ వైద్యుల సాయం తీసుకోండి... పీల్చే గాలి, తాగే నీరు, తినే తిండి, భూమి ద్వారా బ్యాక్టీరియా వ్యాపించే అవకాశం ఉంది. అప్రమత్తంగా వ్యవహరించండి. తురకపాలెంలో అందరికీ సురక్షిత తాగునీరు అందించండి. పరిశుభ్రమైన వాతావరణం, ఆహారంపై అవగాహన కల్పించండి. ప్రతీ రోగిని వైద్య పర్యవేక్షణలో ఉంచాలి. హెల్త్ ప్రొఫైల్ నిరంతరం పర్యవేక్షించాలి. కొత్త కేసులు ఏమాత్రం నమోదుకాకూడదు. పరిస్థితులు నియంత్రణలోకి రావాలి... స్థానికుల్లో నమ్మకాన్ని పెంచాలి. జ్వరంతో బాధపడుతున్నవారి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండండి" అని సీఎం సూచించారు.మరోవైపు తురకపాలెంలో ప్రస్తుతం ఉన్న కేసులను పరిశీలిస్తే "మెలియోయిడోసిస్ లక్షణాలు ఉన్నట్టు వైద్యాధికారులు అనుమానం వ్యక్తం చేశారు. బ్లడ్ శాంపిల్స్ ల్యాబులకు పంపడం జరిగిందని... 72 గంటల్లో రిపోర్టులు వస్తాయని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. పశుపోషణ పైనా ఎక్కువ మంది ఆధారపడటంతో పశువుల నుంచి ఏమైనా బ్యాక్టీరియా వ్యాప్తి చెందవచ్చనే కోణంలోనూ పరిశీలన జరుపుతున్నామన్నారు. తురకపాలెంలో డయాబెటిస్, హైపర్ టెన్షన్, కార్డియాక్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని... అలాగే అక్కడ ఆల్కహాల్ వినియోగం అధికంగా ఉందని, స్టోన్ క్రషర్లు ఆ ప్రాంతంలో ఎక్కువగా ఉండటంతో వాతావరణ నాణ్యతను కూడా చెక్ చేస్తున్నామని వివరించారు. మొదట జ్వరం, దగ్గు, తర్వాత ఊపిరితిత్తులు దెబ్బతినడం వంటి లక్షణాలు ఎక్కువ మందిలో సాధారణంగా కనిపిస్తున్నాయని అధికారులు చెప్పారు. యాంటిబయాటిక్స్ ఆరు వారాలు నిరంతరాయంగా వాడటం వల్ల వ్యాధి నియంత్రణలోకి వస్తోందని చెప్పారు. దీనిపైన మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నామన్నారు. మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్ కూడా పరిశోధన చేస్తోందని తెలిపారు.

మెలియోయిడోసిస్ ప్రధానంగా భూమిలోనూ, నిల్వ నీరులో, తడి నేలలో ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో, వరదల సమయంలో వ్యాప్తి చెందుతుంది. డయాబెటిస్, కిడ్నీ, లివర్ సమస్యలు ఉన్నవారు... వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు... రైతులు, నీటిలో ఎక్కువగా పనిచేసేవారు ఈ వ్యాధికి గురయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు చెప్పారు. మట్టిలో, నీటిలో ఉన్న బ్యాక్టీరియా గాయాలు లేదా చర్మ పగుళ్ల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు. కాలుష్యమైన నీరు తాగినా, ఒక్కోసారి శ్వాస ద్వారా కూడా సంక్రమించవచ్చని చెప్పారు.

# ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్

### విచారణకు ఆదేశించిన కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు చెందిన బొగ్గవరపు నరసింహ కుమార్ మరో అయిదుగురు వ్యక్తులు కలసి విజేత ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసారు.ఎన్.టి.ఆర్ జిల్లా, వత్సవాయి మండలం, భీమవరం గ్రామంలో భూమి రిజిస్ట్రేషన్ లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ సంస్థ మేనేజింగ్ పార్టనర్ గా వ్యవహరిస్తున్న గోనుగుంట్ల లక్ష్మణకుమార్ మరణించారు. ఆయన ఆస్తులను ఆయన వారస్తులను విస్మరించి. అతని సోదరి పులిపాటి లక్ష్మీ సుకన్య పేరుతో ఆన్ రిజిస్టర్ వీలునామా బంధువుల సృష్టించారు.దాంతో మృతుని వారసులు,సహా కంపెనీ ప్రతినిధులు విజయవాడ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు.దాంతో వాస్తవాస్తవాలు విచారించిన కలెక్టర్ మార్గదర్శనంలో సబ్‌కలెక్టర్ లక్ష్మీ సుకన్య పేరిట జారీచేసిన పట్టాదారు పాస్ పుస్తకాన్ని రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసారు.సబ్ కలెక్టర్ ఆదేశాలను అమలు చేయకుండా... ఆస్తిని రిజిస్టర్ చేసిన సబ్ రిజిస్ట్రార్, పి.ఆర్.జి.యస్ లో వచ్చిన ఫిర్యాదుతో విచారణ చేయించిన కలెక్టర్ లక్ష్మీశ వాస్తవమని తేలడంతో రిజిస్టర్ చేసిన అప్పటి జగ్గయ్యపేట ఇన్ ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్, . ఇప్పటి సీనియర్ అసిస్టెంట్ వి.రామకృష్ణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

### - స్త్రీ, శిశు సంక్షేమ అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వన్ స్టాప్ సెంటర్ (విజయవాడ)లో అడ్మినిస్ట్రేటర్ ఒక పోస్ట్, సైకో సోషల్ కౌన్సెలర్ ఒక పోస్టు భర్తీచేసేందుకు గతేడాది అక్టోబర్ 16న నోటిఫికేషన్ ఇచ్చి ఇంటర్వ్యూలు నిర్వ హించడం జరిగిందని.. అయితే ఇంటర్వ్యూలో ఎవరూ అర్హత సాధించనందున తిరిగి నోటిఫికేషన్ జారిచేసినట్లుశనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాంట్రాక్టు లేదా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేసేందుకు స్థానిక అర్హులైన 18 నుండి 42 సంవత్సరాల వయసు కలిగిన మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ మహిళలకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు గరిష్ట వయసులో సడలింపు ఉంటుందన్నారు. సెప్టెంబర్ 9 వరకు ఆసక్తిగల స్థానిక మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తులు డౌన్లోడు చేసుకొని.. పూర్తిచేసి, ధ్రువీకరణ పత్రాల నకళ్లను గజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి.. ఆ దరఖాస్తులను జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి వారి కార్యాలయం, డోర్ నెంబర్ 31 429/తి, గద్దె పూర్ణచంద్రరావు విధి, మారుతీ నగర్ సెకండ్ లేన్, విజయవాడ కార్యాలయంలో అభ్యర్థులు స్వయంగా సమర్పించాలని తెలిపారు.



# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న ఏడుకొండలు!

**16న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం**

**23న అంకురార్పణ**

**24న ధ్వజారోహణం**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వేడుకగా జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఇప్పటికే ఏడుకొండలు, ఆలయం పరిసరాలు పూర్తిగా గ్యాలరీలు, ఇనుపకంచెల ఏర్పాటు పనులు మొదలయ్యాయి. సెప్టెంబర్ 24వతేదీ నుండి అక్టోబర్ 2వతేదీ వరకు జరిగే తిరుమలేశుని తొమ్మిదిరోజుల ఉత్సవాలకు తొలిఘట్టంగా 16వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 23వతేదీ అంకురార్పణ చేపడతారు. తిరుమలకొండపై ప్రతిరోజూ ఉత్సవాలు, సేవలే. ఏడాదికోసారి తొమ్మిదిరోజులు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు దేశవిదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. బ్రహ్మోత్సవాలకు కొండ సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది. ఇలవైకుంఠం నుంచి కలియుగవైకుంఠానికి సాక్షాత్తు శ్రీమహావిష్ణువు శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించడం, ఆనాటి నుంచి నేటికీ అంగరంగవైభవంగా దేవుని బ్రహ్మోత్సవాలను అకుంఠిత దీక్షతో, భక్తిశ్రద్ధలతో టిటిడి యంత్రాంగం జరిపిస్తుండటం పరిపాటిగా మారింది. 24వతేదీ బుధవారం సాయంత్రం జరిగే ధ్వజారోహణంతో ఉత్సవాల వేడుకలు మొదలుకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయదేవేరులతో కలసి శ్రీమలయప్పస్వామికి మంగళవారం ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్సవర్లతో బాటు అనంత,గరుడ,చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటం తదితరాలను తిరుచ్చిలో నాలుగుమాఢవీధుల్లో ప్రదక్షిణగా ఆలయానికి వేంచేపుచేస్తారు. సాయంత్రం మీనలగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం ఏడుకొండలవాని వాహనసేవలు ఆరంభమవుతాయి. తొలివాహనంగా బుధవారం రాత్రి 9గంటలకు మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు.

అక్టోబర్ 1వతేదీ రాత్రి అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం,రాత్రి వేళల్లో ఆగమోక్తంగా ఊరేగిస్తారు. 24వతేదీ రాష్ట్రప్రభుత్వం తరపున వేంకటేశ్వరస్వామికి సిఎం చంద్రబాబునాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

అనంతరం రంగనాయకుల మండపంలో 2026కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు ఆవిష్కరిస్తారు. ఉత్సవాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు తెల్లవారుజామున సుప్రభాతం, తోమాల,అర్చన ఏకాంతంగా జరిపిస్తారు.

# తిరుమల సమాచారం

## ఆగమోక్తంగా పుష్కరిణిలో చక్రస్నానం

**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** భాద్రపదమాసం శుక్లచతుదర్థశిన అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శనివారం ఎంతో పవిత్రమైన రోజు స్వామివారి పుష్కరిణిలో చక్రస్నానమహోత్సవం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఉదయం ఆలయంలో పూజలు చేసిన తరువాత సుదర్శన చక్రత్తాళ్వార్‌ను ఆలయం నుండి ఊరేగింపుగా మాఢవీధుల్లో తీసుకెళ్ళి వరాహస్వామి ఆలయం చెంత



ఉన్న స్వామిపుష్కరిణిలో పాలు,పెరుగు,తేనె,చందనం, కొబ్బరినీళ్ళు, పసుపుతో అభిషేకం చేశారు. అనంతరం చక్రస్నానం నిర్వహించారు. శ్రీమహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామికి ఉన్న ప్రాశస్త్యం అనంతపద్మనాభస్వామికి ఉంది. ఈ నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలో ప్రధానమైన అనంతపద్మనాభవ్రతాన్ని తిరుమలలో ఆఅర్చకులు అగమోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు .అదే సమయంలో భక్తులు కూడా పవిత్రస్నానాలాచరించారు. ప్రతినెలా పౌర్ణమి ఘడియల్లో తిరుమలలో జరిగే గరుడసేవ ఆదివారం రద్దయ్యింది. చంద్రగ్రహణం కారణంగా గరుడసేవ రద్దుచేసినట్లు టిటిడి తెలిపింది.

## శ్రీవారిసేవలో తెలంగాణ హైకోర్టు సిజె జస్టిస్ ఎకె సింగ్



**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్ శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా ఆలయంవద్దకు విచ్చేసిన జస్టిస్ ఎకె సింగ్ దంపతులకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కుకున్న ఆయన ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రం, చిత్రపటం బహుకరించారు. స్వామివారి దర్శనంతో ఆనందంగా వుందని తెలిపారు.

## స్వామివారి దర్శనంతో సకల శుభాలు

### - తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి : దాసరి అరుణ్‌కుమార్

**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో సకల శుభాలు కలుగుతాయని దాసరి అరుణ్‌కుమార్ తెలిపారు. తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. దాసరి అరుణ్ కుమార్ దంపతులు శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# పోలీసు రక్షణతో ఫలించిన పెద్దారెడ్డి నిరీక్షణ

### భారీ బందోబస్తు మధ్య తాడిపత్రికి చేరిన పెద్దారెడ్డి

### 15 నెలల తర్వాత స్వేచ్ఛగా సొంతింటికి చేరుకున్న కేతిరెడ్డి



తన స్వగృహంలోకి ప్రవేశిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

**తాడిపత్రి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ఘర్షణలు చోటు చేసుకున్నప్పటి నుంచి తాడిపత్రిలోని తన సొంతింటికి దూరంగా ఉంటున్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి 15 నెలల తర్వాత ఎట్టకేలకు శనివారం భగత్‌సింగ్ నగర్‌లోని సొంతింటికి చేరుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి తాడిపత్రికి రావడానికి పెద్దారెడ్డి చేయని ప్రయత్నం లేదు. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలతో భారీ బందోబస్తు మధ్య పోలీసు రక్షణ కల్పించడంతో పెద్దారెడ్డి నిరీక్షణ ఫలించింది. మొదట తన స్వగ్రామం తిమ్మంపల్లిలో ఆయన నిర్మించిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భార్య రమాదేవితో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 8.30 గంటలకు తాడిపత్రికి బయలు దేరారు. ఎస్పీ జగదీష్, ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిల ప్రత్యేక పర్యవేక్షణలో ప్రధాన కూడళ్లతో పాటు ప్రత్యర్థులిద్దరి ఇళ్ల వద్ద ప్రత్యేక పోలీసు బలగాలతో గస్తీ ఏర్పాటు చేశారు. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల అమలు తమ మెడకు చుట్టుకోకూడదనే పోలీసులు తగిన భద్రతతో పెద్దారెడ్డిని తాడిపత్రికి అనుమతించారు. అందుకు తగ్గట్లు ఇలియాజ్ బాషా అనే ఏఆర్ ఏఎస్పీ, నీలకంఠేశ్వరరెడ్డి, సూర్యనారాయణరెడ్డి అనే ఇద్దరు డీఎస్పీలతో పాటు 15 మంది సీఐలను, 19 మంది ఎస్సైలను, 16 మంది పీఎస్సైలను, 65 మంది ఏఎస్సై,హెడ్ కానిస్టేబుళ్లను, 175 మంది కానిస్టేబుళ్లను పోలీసు బందోబస్తుకు కేటాయించారు. వీరుగాక తాడిపత్రి సబ్‌డివిజన్‌లోని పోలీసులందరూ బందోబస్తు విధులకు హాజరయ్యారు. ప్రధాన రహదారి నుంచి పెద్దారెడ్డి ఇంటి వరకు పోలీసులతో మూడంచెల వ్యవస్థను ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు. పెద్దారెడ్డి ఇంటికి చేరుకోగానే అనుచరులు గుమ్మడికాయ కొట్టి ఆయనకు స్వాగతం పలికారు. మేడ మీద నుంచి ఇంటి పరిసరాలను పరిశీలించి ఏడాదిన్నర కిందటి పరిస్థితిని గుర్తుచేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు పూర్తిగా సహరిస్తామని, తమ పార్టీ కార్యకర్తలు, ప్రజాసమస్యలపై మాత్రం శాంతియుతంగా గళమెత్తుతామని తెలిపారు.

## ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణాలు నిదర్శనం : వై.ఎస్ షర్మిల



**విజయవాడ, సెప్టెంబరు6 ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణాలు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల తెలిపారు. గత 5 నెలలుగా మరణాలు సంభవిస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పటి వరకూ 35 మంది మరణిస్తే కారణాలు అన్వేషించి అరికట్టకపోవడం సిగ్గు చేటని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతుచిక్కని వ్యాధికి ఇంకా ఎంత మంది బలి కావాలని గ్రామస్తులు భయాందోళనలకు గురువుతున్నారని చెప్పారు. ప్రజలు ప్రాణ భయంతో విలవిల్లాడుతుంటే మహమ్మరిని అదుపు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీని వేయాలని, గ్రామంలోని ప్రతి ఒక్కరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకూ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో స్పందించని కారణంగా ఇప్పటి వరకూ జరిగిన మరణాలకు బాధ్యత వహించి బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం అందించాలని కోరారు.

## గ్లోబల్ మార్కెట్‌లో స్వయం సహాయక మహిళల ఉత్పత్తులు : కలెక్టర్ లక్ష్మీశ

### - ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి కుటుంబంలో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలోకి తీసుకొచ్చేందుకు ఏఐ ఫర్ ష్యూర్ కార్యక్రమానికి శ్రీకారంచుట్టామని ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను ఆధునిక సాంకేతికతతో గ్లోబల్ మార్కెట్లో అమ్మకాలు నిర్వహించుకొని.. ఆర్థిక ప్రగతి సాధించేందుకు అడుగులు ముందుకు వేయాలని జిల్లా కలెక్టర్‌పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని రైతు శిక్షణ కేంద్రంలో డీఆర్‌డీఏ, మెప్మా, యూసీడీ సంయుక్త ఆధ్వర్యంలో ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త ఏఐ ఫర్ ష్యూర్ కార్యక్రమాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లాలో ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని, ఇప్పటికే ఓ మంచి ఆలోచనను వ్యాపారంగా ఎలా మలచుకోవాలి, అవసరమైన ఆర్థిక వనరులను ఎలా సమకూర్చుకోవాలి? తదితర అంశాలపై మహిళా పారిశ్రామికవేత్తలతో బ్రాండింగ్, మార్కెటింగ్‌పై శిక్షణ ఇచ్చామని.. ఫలితంగా దాదాపు 700 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు కొత్త వ్యాపారాలు ప్రారంభించి, లఖ్‌పతి దీదీలుగా ముందడుగు వేయడం జరుగుతోందన్నారు. ఇప్పుడు స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్‌కు చేరువ చేసుకునేందుకు ఆధునిక సాంకేతికతను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఏఐ నిపుణులతో 160 మంది స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపారవేత్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. చాట్‌జీపీటీ వంటి వాటి సహాయంతో బ్రోచర్లు, ఫ్లయర్లు, బ్యానర్లు వంటి వాటిని తయారు చేసుకోవడం, రీల్స్, షార్ట్స్‌ను రూపొందించి వాటిని వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టా తదితర సోషల్ మీడియా



పేపర్‌తో... మార్కెటింగ్ చేయవచ్చునని వివరిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

...లపై శిక్షణ డిజిటల్ మార్కెటింగ్, ఈ కామర్స్ అవకాశాలను అందిపుచ్చుకునేలా చేయిపట్టి నడిపించడం జరుగుతోందన్నారు. పేపరుతో రూపొందించిన పర్యావరణహిత అందమైన బొమ్మలు, అలంకరణ ఉత్పత్తులు, వస్తువులు, హెర్బల్ ఉత్పత్తులు, మిల్లెట్స్ తాటిబెల్లంతో తయారుచేసిన ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు, స్పోర్ట్స్ వేర్, సంప్రదాయ, ఫ్యాషన్ వస్త్రాల డిజైన్లు, లెదర్ వస్తువులు వంటివి మన మహిళా శక్తి సృజనాత్మకతకు ప్రతిరూపాలన్నారు.

## దావోస్ గ్లోబల్ సమ్మిట్‌లో అంతర్జాతీయ భాగస్వామ్యాల అన్వేషణలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్




**విజయవాడ,సెప్టెంబర్ 6, ప్రభాత వార్తప్రతి నిధి:** తమ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రపంచ భాగస్వామ్యాలు తెచ్చే అవకాశాలను ఆంధ్రప్రదేశ్ సమర్థంగా వినియోగించుకుంటుందని, ఆర్థిక సాంకేతికం, ఔషధం, సాంకేతిక రంగాల్లో భాగస్వామ్యం ద్వారా భవిష్యత్ సిద్ధమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడం తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం అని మంత్రి శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, స్వయం ఉపాధి సమాఖ్యలు , ప్రవాసాంధ్ర సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దావోస్‌లో శనివారం జరిగిన గ్లోబల్ ఎస్.ఎం.ఈ. సమ్మిట్‌లో రాష్ట్ర తరపున అంతర్జాతీయ నాయకులతో భేటీ అయ్యారు. లిక్టెన్‌స్టీన్ కమ్యూనికేషన్ల కార్యాలయం న్యాయ, నియంత్రణాధికారి డాక్టర్ బియాంకా లిన్స్, ఆర్థిక విపణి ఆవిష్కరణ శాఖాధిపతి థామస్ డ్యూన్సర్‌తో సమావేశమై, ఆర్థిక సాంకేతికం, ఔషధ తయారీ, డిజిటల్ ఆవిష్కరణ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు.స్విస్ ఆర్థిక సాంకేతిక సంఘం సహాధ్యక్షుడు ఫిలిప్ వెయిట్స్, బ్లాక్‌చెయిన్, కృత్రిమ మేధస్సు న్యాయ నిపుణుడు థామస్ నేగ్లే,"అధికం కంటే డిజిటల్" అనే అంతర్జాతీయ ఆవిష్కరణ వేదిక వ్యవస్థాపకుడు బెంజమిన్ టాలిన్‌లతో కూడా మంత్రి అభిప్రాయాలు పంచుకున్నారు. డిజిటల్ యుగంలో చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు బలమైన పునాది ఏర్పరచే మార్గాలపై చర్చలు సాగాయి.

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్ పొడకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**విజయవాడ, సెప్టెంబర్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జీవశాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్ పొడ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది, రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేసే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం (కేటగిరీ-॥) ఆయనకు దక్కింది, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా డాక్టర్ పొడ స్వీకరించారు. ఈ సందర్భంగా నేతలు డా. పొడ ఉన్నత విద్యా రంగానికి, జీవశాస్త్ర పరిశోధనలకు చేసిన విశేష సేవలను కొనియాడారు. బోధన, మార్గదర్శకత్వం, ఆధునిక పరిశోధన రంగాల్లో డా. పొడ నిరంతర కృషి చూపుతూ గుర్తింపు తెచ్చుకు న్నారు. ఆహార భ్రష్టత, మైకోటాక్సిన్లు, యాంటీ బయాటిక్ అవశేషాలను గుర్తించడానికి బయో సెన్సర్లు, లేటరల్ ఫ్లో అస్సేలు, ఈలిసా ప్లాట్‌ఫార్మ్‌లు రూపకల్పనలో పరిశోధనలు చేశారు.

# రాష్ట్రంలో ఆస్తుల్ని పప్పుబెల్లాల్లా అమ్ముతున్నారు

### - మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** సంపద సృష్టిస్తానని ఎన్నికల ముందు కల్లబల్లి కబుర్లు చెప్పి అధికారంలో రాగానే ఆస్తులన్నీ పప్పుబెల్లాల్లా అమ్ముతున్నారని మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఈమేరకు సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో చేసిన పోస్టులో ప్రజల కోసం కాకుండా దోపిడీ కోసం నిర్ణయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. 1923 నుండి 2019 వరకూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల సంఖ్య 12 అని, వైసిపి అధికారంలోకి వచ్చాక 17 కళాశాలలు మొదలుపెడితే ఐదు పూర్తయి క్లాసులు కూడా ప్రారంభం అయ్యాయని వివరించారు. ఆ పనిచేయకుండా కాలేజీలు వచ్చిన తరువాత భూములు రేట్లు పెరగడంతో వాటిని కాజేసేందుకు కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో 2360 ఎంబిబిఎస్ సీట్లు ఉంటే వైసిపి హయాంలో వాటిని 4910 సీట్లకు పెంచే పనిచేశామని పేర్కొన్నారు. ప్రతి జిల్లాల్లో వైద్య ఆరోగ్య రంగంలో ప్రైవేటు ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ రంగం కూడా ఉండాలని, అప్పుడే నాణ్యమైన వైద్యం అందుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమం పట్టించుకోకుండా కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పేదవాళ్ల ఆరోగ్య భద్రతను ప్రమాదంలో పడేశారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ బాధ్యత నుండి తప్పుకుని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం ఘనకార్యంగా చెప్పుకోవడం సరికాదని తెలిపారు. ఆరోగ్యశ్రీకి రూ.3600 కోట్లు కట్టడానికే ఇబ్బంది పడుతున్నారు.

## రూ.791 కోట్లతో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు

### అమరావతిలో 12 జోన్లలో టెండర్లు

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నగర నిర్మాణంలో కీలకమైన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి కార్యాచరణ రూపొందించారు. మొత్తం 12 జోన్లలో సుమారు రూ.791 కోట్లతో నిర్మించబోయే ప్లాంట్లకు సంబంధించి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎడిసిఎల్) టెండర్లను ఆహ్వానించింది. 2019లో దీనికి సంబంధించిన పనులు నిలిచిపోయాయి. 2024లో టిడిపి ప్రభుత్వం రావడంతో మరలా ఇప్పుడు పనులు వేగవంతం చేశారు. మరోవైపు ట్రంక్ ఇన్‌ఫ్రా పనులు చేయాల్సి ఉండటంతో ముందుగానే ఎస్‌టిపిలు నిర్మించాలన్నారు.

# భాషకు కొత్త సొగసులు గ్రామీణ మాండలికాలు

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



తూమాటి సంజీవరావు విశిష్ట తెలుగు దిగ్దర్శనం, డా.మారం శ్రీనివాసులు రచించిన బిరుదోపనిషత్తు పుస్తకాలను ఆవిష్కరిస్తున్న వెంకయ్యనాయుడు

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ మాండలికాలు భాషకు కొత్త సొగసులు అద్దుతాయని, గ్రామీణులు మాట్లాడే భాషను వెలుగులోకి తేవాల్సిన అవసరం వుందని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ఆచార్య తూమాటి దొణప్ప శతజయంతి సంవత్సరం, 30వ వర్ధంతి సందర్భంగా సిద్ధార్థ కళాపీఠం- చెన్నపురి తెలుగు అకాడమీ సంయుక్త నిర్వహణలో సిద్ధార్థ కళాపీఠం ఆడిటోరియంలో శనివారం ఉదయం తూమాటి సంజీవరావు రచించిన విశిష్ట తెలుగు దిగ్దర్శనం పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు తూమాటి సంజీవరావు విశిష్ట తెలుగు దిగ్దర్శనం, డా.మారం శ్రీనివాసులు రచించిన బిరు దోప నిషత్తు పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఆచార్య దోణప్ప గారు ఓ నిబద్ధత గల గురువు. గతాన్ని తెలియజేసి, వర్తమానాన్ని ఆవిష్కరించి, యువత భవిష్యత్తును నిర్మించడంలో కీలకపాత్ర పోషించే గురువులు దేశ భవిష్యత్తును కూడా నిర్మిస్తారన్నారు. గురువులు ఎంత ఉన్నతంగా ఆలోచిస్తే భవిష్యత్తు సమాజం కూడా అంత ఉన్నతంగా ఆలోచిస్తుందన్నారు. గురువులతో పాటు విద్యార్థులు, యువత కూడా మాతృమూర్తి పట్ల, మాతృదేశం పట్ల, మాతృభాష పట్ల విశ్వాసం. నమ్మకం ప్రేమ కలిగి వుండాలన్నారు. నా విశ్రాంత జీవితమంతా భాష కోసమే గడుపుతున్నానన్నారు. దేశమంతా తిరిగి యువ తను కలిసి మంచిని బోధించాలని నిర్ణయిం చుకున్నానన్నారు.

తెలుగు కోసం పనిచేసిన తెలుగుజాతి యుగపురుషుడు ఎన్టీఆర్, ఆచార్య తూమాటి దొణప్పలాంటి మహనీయుల్ని ఈతరం గుర్తుంచుకోవాలన్నారు.

## కాణిపాకం ఆలయంలో ఘనంగా ఆచార్య ఉత్సవం

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో బుధవారం రాత్రి ఆచార్య ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గత నెల 27 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తొమ్మిది రోజుల పాటు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం జరిగిన ధ్వజావరోహణంతో ఘనంగా ముగిశాయి. ఈఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి కంకణదారుడైన ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, ధర్మేశ్వర్ గురుకుల్‌లు కంకణ విసర్జన చేసిన అనంతరం వారికి ఆలయంలో ఆచార్య ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# యూరియా రాజకీయాలతో అన్నదాత సతమతం

**మురళీధర్ శ్రీవాస్తవ**

అన్నదాతలకు యూరియా రాజకీయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆరుగాలం కష్టించి పంటను ఉత్పత్తి చేస్తే సరైన గిట్టుబాటు లేకుండా నష్టాలు చవిచూస్తున్న రైతులకు ప్రస్తుతం పంట ప్రారంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. ముఖ్యంగా యూరియా విషయంలో రాజకీయాలు కీలక పాత్రను పోషించడంతో పరిస్థితిని మరింత సంక్షోభంలోకి నెట్టినట్లు అయ్యింది. అధికారపార్టీ చెబుతున్న దానికి, ప్రతి పక్షాలు చేస్తున్న ప్రకటనలు పరస్పర విరుద్ధంగా ఉండటంతో ఈసీజన్‌లో తమకు యూరియా పూర్తిస్థాయిలో అందుతుందా లేదా తెలియని అయోమయ పరిస్థితులను రైతులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి యూరియా కష్టాలు అన్నదాతలను వెంటాడుతున్నాయి. రెండు రాష్ట్రాల్లో యూరియా కొరత వేధిస్తున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే తెలంగాణలో రైతులు యూరియా దొరక్క ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రంనుంచి కావలిసిన మేరకు యూరియా రాకపోవడం, ముందుగా రాష్ట్రప్రభుత్వం తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోకపోవడం యూరియా కష్టాలకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. దీనికితోడు సాగు విస్తీర్ణం పెరగడం, గతంతో పోలిస్తే ప్రస్తుతం యూరియా వినియోగాన్ని రైతులు పెంచుకోవడం మరిన్ని చిక్కులను తెచ్చిపెట్టింది. సాధారణంగా కొరత ఉంది అనగానే అవసరం లేకపోయినా కొనుగోలు చేయడం మానవనైజం. ప్రస్తుతం ఇది కూడా యూరియాకు మరింత కొరత సృష్టించడానికి కారణంగా నిలుస్తోంది. మరో మూడు నెలలవరకు క్రమపద్ధతిలో యూరియాను వినియోగించుకోవడాన్ని పక్కనపెట్టి మొత్తం యూరియాను కొనుగోలు చేయాలని రైతులు తాపత్రాయ పడటం యూరియా సంక్షోభాన్ని సృష్టిస్తోంది. సాధారణంగా వరికి మూడు నుంచి నాలుగు దఫాలుగా యూరియాను రైతులు ఉపయోగిస్తారు. వరి సాగు విషయంలో కలుపు తీసే సమయంలోను, తరువాత పక్షం రోజులకు, మళ్లీ నెలరోజులకు, 50 రోజులకు ఒకసారి యూరియాను వినియోగించడం అన్నది తెలంగాణలో సాంప్రదాయంగా వస్తోంది. మెజారిటీ రైతులు వీటిని అనుసరిస్తున్నారు. అయితే కొందరు రెండు విడతలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. వీరి సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. వరి నాట్లు జరిగినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు ఎకరాకు సుమారు వంద కిలోల యూరియాను ఉపయోగిస్తారు. మధ్యలో పొటాష్, ఫాస్పేట్ వంటి ఎరువులను కూడా వేస్తున్నారు. దీనితో యూరియా వినియోగం గణనీయంగా పెరుగుతూ వస్తోంది. ఇక తెలంగాణకు ఏమేరకు యూరియా అవసరం అన్న విషయం పరిశీలిస్తే వ్యవసాయ శాఖ అధికారులు




పేర్కొంటున్న లెక్కల ప్రకారం సుమారు 62 లక్షల ఎకరాల్లో వరి పంటను వేశారు. ఈ మేరకు ఈసారి సీజన్‌లో సుమారు 9.5లక్షల టన్నుల యూరియా అవసరం అవుతుందని అధికారిక సమాచారం. ప్రతి సీజన్‌కు ముందుగానే వ్యవసాయ ప్రణాళికను రూపకల్పన చేసి ఆమేరకు ఎరువులు నిల్వఉంచుకోవల్సిన బాధ్యత ఆయా రాష్ట్రాలు చేపట్టాలి. ఎరువులపరంగా ఏ రాష్ట్రానికి ఎంత కావాలనే విషయంపై ఆయా రాష్ట్రాల నుంచి ఇండెంట్ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి పంపుతుంది. దాని ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించి, ఎరువులను ఆయా రాష్ట్రాలకు సరఫరా చేస్తుంది. రాష్ట్రానికి వచ్చిన తర్వాత జిల్లాల అవసరాలను బట్టి పంపిణీ చేసే బాధ్యత వ్యవసాయ శాఖపై ఉంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా వ్యవసాయ శాఖ వార్షిక ప్రణాళికను సిద్ధం చేయడం లేదు. దీనివల్ల కూడా కష్టాలు మొదలు అయ్యాయి. ప్రస్తుతం సాగు అవుతున్న వరి పంటకు పూర్తిస్థాయిలో అన్నదాతలకు యూరియాను అందించాలంటే సుమారు 9.5లక్షల టన్నుల యూరియా అవసరం అవుతుంది. గత సీజన్‌లో అంటే యాసంగిలో గత సంవత్సరం అక్టోబర్ నుంచి ఈ మార్చి నెలవరకు వచ్చిన యూరియాలో సుమారు రెండు లక్షల టన్నుల యూరియా మిగిలి ఉంది. ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు కేంద్రం 5లక్షల టన్నుల యూరియాను పంపించింది. దీనితో బఫర్ స్టాక్‌తో ప్రస్తుతం వచ్చిన యూరియాను కలుపుకుంటే సుమారు 7 లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉంది. ఇంకా సుమారు 2.75 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉంది. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల అధికారికంగా ప్రకటించారు. వాస్తవానికి ఈ స్టాక్‌ను జిల్లాల వారిగా అవసరం ఉన్న ప్రాంతాలకు సర్దుబాటు చేస్తే చాలా వరకు కొరత లేకుండా నివారించవచ్చు. అయితే ప్రభుత్వంపై పట్టున్న రాజకీయ ప్రతినిధులు తమ ప్రాంతాలకు అవసరానికి మించి నిల్వలను తరలించుకున్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా కేవలం వ్యవసాయానికి ఉపయోగించాల్సిన యూరియాను ఇతర అవసరాలకు తరలిస్తున్నారు. ఈ విషయంలో కొందరు మంత్రులపై కూడా ఆరోపణలు ఉన్నాయి. మొత్తం మీద యూరియా పంపిణీ సక్రమంగా జరగడం లేదన్న విషయం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. మరోపక్క తెలంగాణలోని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పనితీరు మరో సమస్యను తెచ్చిపెడుతోంది. ఈ సంవత్సరంలో సుమారు80 రోజులు ఫ్యాక్టరీ మూతపడింది. అమ్మోనియా లీకేజీ, సాంకేతిక కారణాలతో ఫ్యాక్టరీ సక్రమంగా నడవడం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలో ఏటా సుమారు 12 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. అందులో నిబంధనల ప్రకారం 11శాతం ఉత్పత్తిని స్థానికంగా ఉపయోగించుకునే అవకాశం ఉంది. సరిగ్గా యూరియా అవసరం వచ్చే సమయంలో ఈ కార్మాగారం మొరాయించడంతో తెలంగాణలో అన్నదాతలకు వెన్నువిరిచినట్లు అయ్యింది. కారణాలు ఏమైనప్పటికీ సుమారు మూడు లక్షల టన్నుల యూరియా కొరత పట్టి పీడిస్తోంది. కేంద్రం అన్ని రాష్ట్రాలకు వారు పంపిన ఇండెంట్‌లను ఆధారం చేసుకుని ప్రతి 15 రోజులకు ఒకసారి స్టాక్‌ను విడుదల చేస్తుంది. అయితే ప్రస్తుతం కొరత ఉందని ప్రచారం జరగడంతో ఒక్కసారిగా రైతులు యూరియా కొనుగోలు కోసం ఎగబడటంతో పరిస్థితి మరింతగా దిగజారింది. సరిగ్గా ఇదే సమయంలో రాజకీయ పార్టీలు యూరియా కొరతను ఉపయోగించుకోవడానికి వ్యూహాలను సిద్ధం చేసుకున్నాయి. ప్రతిపక్షాలు కొరతను భూతద్దంలో చూపిస్తూ ఇక యూరియా రాదన్నవిధంగా ప్రచారం చేయడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. వాస్తవానికి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలో మాత్రమే ముందుగా యూరియా కొరత ఏర్పడింది. అయితే ప్రస్తుతం ఇది రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు పాకింది. ఎక్కడ చూసినా రైతులు యూరియా కోసం ఎగబడటం, ఉద్రిక్తతలు చోటు చేసుకోవడం వంటి ఘటనలు కొనసాగుతున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో యూరియా అంశం కూడా కీలకంగా మారింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఏకంగా అసెంబ్లీ నుంచి పాదయాత్రగా బయలుదేరి అబిడ్స్‌లోని వ్యవసాయ శాఖ కమిషనరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. కేంద్రం తాము కోరిన మేరకు యూరియాను పంపించడం లేదని, పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బీజేపీలు కలిసి నాటకం ఆడుతున్నాయని, ఈ పరిస్థితికి కారణం రెండు పార్టీలేనని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు ఆరోపిస్తున్నారు. యూరియా సరఫరా విషయంలో ముఖ్యమంత్రి కేంద్రంపైఎందుకు వత్తిడి తీసుకురావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. అయితే బిజేపీ వాదన అందుకు భిన్నంగాఉంది. గత సీజన్‌లో సుమారు రెండున్నర లక్షల టన్నుల యూరియా మిగిలి ఉందని, వాటిని ప్రస్తుతం లెక్కల్లో రాష్ట్ర ప్రభుత్వం చూపించకుండా కొరతను సృష్టిస్తోందని చెబుతున్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ యూరియా కొరత లేదని, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలతో చెలగాటమాడుతోందని అన్నారు. మొత్తం మీద యూరియా అంశాన్ని రాజకీయ పార్టీలు తమ అజెండాగా తీసుకోవడంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ●

వ్యవసాయ శాస్త్రజ్ఞులు నానో యూరియాను తయారుచేశారు. సాధారణ యూరియా కంటే ద్రవరూపంలో ఉన్న యూరియా ధరలో సుమారు రూ.70 వరకు తక్కువ ఉంటోంది. పైగా ఈ నానోబాటిల్ చిన్నసైజులో ఉండంతో రవాణా ఖర్చులు కూడా 75 శాతం తగ్గుతున్నాయి. ముఖ్యంగా నానో యూరియాను రైతులు నమ్మడం లేదు. దీనికి తోడు ఈ నానో యూరియాలో నత్రజని శాతం తక్కువగాఉండటంతో ఆశించిన మేరకు ఇవి పనిచేయడం లేదని తెలుస్తోంది. ఈ విషయాన్ని కొందరు వ్యవసాయ శాఖఅధికారులు కూడా అంగీకరిస్తున్నారు. నానో యూరియా కొన్ని ప్రాంతాల్లో మాత్రమే సమర్థవంతంగా పనిచేస్తుందని చెబుతున్నారు. దీనితో ఇదిఇంకా పరిశోధనల దశలోనే ఉండటంతోరైతులువీటి కొనుగోలుకు ఆసక్తి చూపించడంలేదు. సాధారణ యూరియాను వేయడంఅలవాటు పడిన వారు ద్రవరూపంలో ఉన్న యూరియాను ఉపయోగించడానికి సిద్ధంగా లేరు. వ్యవసాయ నిపుణులు చెబుతున్న ప్రకారం ద్రవ యూరియాను ఉపయోగించడం వల్ల నేరుగా వరి వేరుకు బలం చేకూరుతుందని స్పష్టం చేస్తున్నారు. సాధారణ యూరియాను వెదజల్లుతూ వెళ్లడంవల్ల సుమారు 40శాతం వృధా అవుతుందని, ఈ నష్టాన్ని నానో యూరియా ద్వారా భర్తీచేయవచ్చుని చెబుతున్నారు. సాంప్రదాయంగా వస్తున్న యూరియాను వేయడానికే రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. ఇకనైనా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తే ముందునుంచే కేంద్రంనుంచి యూరియాను సాధించే అవకాశం కలుగుతుంది. ప్రస్తుతం సుమారు మూడు లక్షల టన్నుల యూరియా కొరతఉన్నదృష్ట్యా కేంద్రం నుంచి సాధించ డానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేయాలి. అదే సమయంలో రైతులకు వాస్తవ పరిస్థితులు వివరించి త్వరలోనే ఆశించినమేరకు యూరియాను అందిస్తామన్న భరోసా ఇచ్చివారిలో ఆందోళననునివారించడానికి వ్యవసాయశాఖ ద్వారా రైతులను చైతన్యపరచాల్సిన అవసరం ఉంది.

# తప్పులో కాలు!

**ఎ.వి.వి ప్రసాద్**

బీహార్

ఓటరు అధికార యాత్ర పేరుతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లోని పలు జిల్లాల్లో జరిపిన 'ప్రచారం'ఎన్నికలలో కాంగ్రెస్‌కు గాని, వారి కూటమికి గాని ఎంతవరకు ప్రయోజనం కలిగిస్తుంది? అనే ప్రశ్నకు భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఆగస్టు 17 నుంచి గత సోమవారం ( 1,సెప్టెంబరు) దాకా రెండువారాల పాటు రాష్ట్రంలోని 25 జిల్లాల్లో 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగిన యాత్రలో రాహుల్ యధాశక్తి పార్టీ పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రయత్నించినా, 'మహాఘట్ బంధన్' లోని మిగిలిన పార్టీలు అంతగా సహకరించలేదనే అభిప్రాయమే ఎక్కువగా వినిపిస్తోంది. విపక్ష కూటమిలో లాలూ నాయకత్వంలోని ఆర్జేడీ ప్రధాన పక్షంగా ఉంది. గత ఎన్నికల్లో ఆ పార్టీకి లభించిన సీట్లు కూడా ఎక్కువే. మొత్తం కూటమికి 110 సీట్లు రాగా, దానిలో అధిక భాగం అంటే 75సీట్లు ఆర్జేడీకి లభించాయి. 19 సీట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో మాత్రమే ఉంది. వామపక్షాలు, ఇతరులకు కలిపి ఓ 20 సీట్ల దాకా ఉన్నాయి. సింహభాగం సీట్లు ఉన్న ఆర్జేడీలో లాలూ కుమారుడు, మాజీ డిప్యూటీ సిఎం అయిన తేజస్వి యాదవ్ ఈసారి సిఎం పదవి కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. యుపి తరహాలోనే గతంలో బీహార్‌లో కూడా ఓ వెలుగు వెలిగిన కాంగ్రెస్ రాహుల్ యాత్రతో మళ్లీ అధికారంలోకి రావాలనుకొంటోంది. కానీ ఏ విధంగా చూసినా అది సాధ్యమయ్యేది కాదనే విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారంలోకి వచ్చే అవకాశమే ఉంటే అదితమకే దక్కాలనే వ్యూహంతో 'యాదవులు' కదులుతూండడంతో, రాహుల్ యాత్రల నుంచి అనుకూల ప్రభావం ఉంటే అది ఆర్జేడీకి ఉపయోగపడుతుంది కానీ కాంగ్రెస్‌కు పెద్దగా లబ్ధి చేకూరకపోచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత ఐదేళ్లలో జరిగిన ఐదారు ఉపఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఎటువంటి అనుకూల ఫలితాలు సాధించలేకపోవడంతో ప్రస్తుత 'సీట్ల సర్దుబాటు' లో కూడా ఎదురుదెబ్బ తగిలే సూచనలే కనిపిస్తున్నాయి. ఒకవంక ఎన్నికలు సమీపిస్తున్నా సీట్లపై ఇంతవరకు ఒక స్పష్టత రాకపోవడంతో అదికూడా కాంగ్రెస్ ఫలితాలపై అనేక అనుమానాలను కలిగిస్తోంది. ఆర్జేడీ బలమైన పార్టీ అనే ఉద్దేశంతో అధిక శాతం సీట్లు తమకే కావాలని లాలూ అనుకొంటున్నారు. ఓటరు అధికారయాత్రలో అప్పుడప్పుడు తేజస్వికూడా పాల్గొన్నాఆయన అంటీముట్టనట్లుగానే వ్యవహరించినట్లు సమాచారం. గతంలో భారత్ జోడోయాత్ర వల్ల కాంగ్రెస్‌కుగాని, కూటమికి గాని ఏమేరకు ప్రయోజనం లేకపోయింది. ఈ యాత్రలో కాంగ్రెస్ ప్రధానంగా చేసిన ఆరోపణ బిజెపి ఓట్లచౌర్యం గురించి. అయితే అధికారంలో ఉన్నప్పుడు, అవకాశం ఉన్నప్పుడు ఏపార్టీ ఓట్ల చౌర్యం చేయలేదనే ప్రశ్నకూడా ఉత్పన్నమవుతోంది. గతంలో కాంగ్రెస్, ఆర్జేడీలే ఓట్ల చౌర్యానికి పాల్పడ్డా యని బిజెపి ఆరోపిస్తోంది.


రాహుల్ గాంధీ

ఈమధ్యలో మరోవివాదం కూడా మొదలై విమర్శల కుంభవృష్టి కురిపిస్తోంది. రాహుల్ యాత్ర ముగింపునకు వస్తున్న దశలో ప్రధాని మోడీ తల్లిపై కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు కొందరు తీవ్రమైన విమర్శలు చేయడం ఇప్పుడు బీహార్ రాజకీయాల్లో చాలాగందరగోళం సృష్టిస్తోంది. విదేశ పర్యటనలో ఉన్న ప్రధాని రాగానే ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ 'అన్నెం పున్నెం ఎరుగని స్వర్గస్థురాలైన మా అమ్మను అంత మాటలంటారా? ఇది దేశంలోని మాతృ మూర్తులందరికి, మొత్తం మహిళా జాతికే తీరని అవమానం. కాంగ్రెస్, ఆర్జేడీలు మాతృశక్తినే అగౌరవించడం మహిళలకు చేసిన మహాద్రోహం' అని విమర్శించడం ఇప్పుడు ఎక్కువచర్చనీయాంశంగా మారుతోంది. ఓటరు అధికార యాత్రలో రాహుల్ బిజెపిపై చేసిన ఆరోపణలకంటె, తన మాతృ మూర్తిని కాంగ్రెస్, ఆర్జేడీలు అవమానించాయంటూ ప్రధాని మోడీ చేస్తున్న ప్రచారానికి ఎక్కువ స్పందన లభిస్తోంది. ఏదిఏమైనా, ఎన్ని విమర్శ లైనా చేయొచ్చు గానీ రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేని, అతి నిరాడంబరమైన జీవితాన్ని చివరిదాకా గడిపిన, ప్రధాని తల్లిగా ఎలాంటి భేషజంలేని మాతృమూర్తిని అనవసరంగా విమర్శల బరిలోకి లాగడం కాంగ్రెస్ నేతలు చేసిన పెద్దతప్పు అని ఆర్జేడీనేతలు సైతం విమర్శించడం ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది. ఆవిమర్శ తాము చేయలేదనీ, కాంగ్రెస్ నేతలే చేశారనీ ఆర్జేడీ అంటోంది. ప్రధాని వేదన ప్రకటన తర్వా త ఎన్డీయేపార్టీలు బీహార్‌లోకాంగ్రెస్, ఆర్జేడీలకు వ్యతిరేకంగా ఆందోళనలు ప్రారంభించాయి. దానితో ఓట్లచౌర్యం వివాదం కంటెప్రధాని తల్లిపై విమర్శల వివాదం ఎక్కువ 'ట్రెండింగ్' లోకి వచ్చింది. సోషల్ మీడియాలో దానికే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. దీనితో ఎన్నికలపై ప్రతి కూల ప్రభావం పడుతుందని ఆర్జేడీ భావిస్తోంది. విపక్ష కూటమికి సీట్లు తగ్గితే మళ్లీ బిజెపికే ఆధిక్యత లభిస్తుంది గనుక, అందుకు బాధ్యతకాంగ్రెస్ దే అవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనితో రాహుల్ కొత్త తలనొప్పి ఎదుర్కొనవలసి వస్తోంది. ఓటరు అధికార్‌యాత్ర ద్వారా ఏదోఅద్భుతం సృష్టించాలని అనుకొంటే, అది తమకే ఎదురు తిరుగుతోందని గమనించేసరికి కాంగ్రెస్ నేతలు అయోమయంలో పడుతున్నారు. విమర్శలు ఓట్ల చోరీపై మాత్రమే చేసి ఉంటే బాగుండేదనీ, అనవసరంగా లేనిపోని వివాదాల్లోకి జారిపోయామనీ కాంగ్రెస్ నేతలే చింతిస్తున్నట్లుగా కనిపిస్తోంది. దొరికిన అవకాశాన్ని బాగా ఉప యోగించుకోగల బిజెపి ఇప్పుడు దానిపైనే కేంద్రీ కరిస్తూ ఎన్నికల ప్రచారంలో కూడా' మహిళలకు కాంగ్రెస్ చేసిన అవమానం' ప్రధానంగా తీసుకొంటున్నట్లు కనిపిస్తోంది. ఈ వివాదం వల్ల ఆర్జేడీ కంటె కాంగ్రెస్ కే ఎక్కువ నష్టం కలుగవచ్చు. దీనిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్‌కు ఆర్జేడీ తక్కువ సీట్లు కేటాయించవచ్చు. ఎలా చూసినా, రాహుల్ జరిపిన యాత్ర ప్రభావం అనుకూల ఫలితాలు తగినంతగా ఇవ్వకపోవచ్చనే అభిప్రాయాలే వినిపిస్తోంది. ఎన్నికలు ఏం చెప్తాయో చూడాలి. ●

# ప్రధానికి 'సంకీర్ణ' సవాళ్లు!

**గన్ని మోహన్**

థాయిలాండ్

ఆగ్నేయాసియాలోని చిన్న దేశంలో రాజకీయ సంక్షోభం తెరదించేందుకు అక్కడి రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి రావాల్సిన తప్పనిసరి పరిస్థితులు అలుముకున్నాయి. రెండేళ్లలోనే ముగ్గురు ప్రధానులు మారిన ఇండోచైనా ప్రాంతంలోని ఈ చిన్నదేశంలో రాజకీయ పరిణతికూడా ఎక్కువే. పొరుగుననే ఉన్న కంబోడియా అధ్యక్షుడు హన్‌సేన్‌తో మాట్లాడిన ఫోన్ సంభాషణలు లీక్ అవడంతో సుదీర్ఘకాలం పాలించిన థక్సిన్ షినవత్ర వారసురాలు పోటోంగ్టార్న్ షినవత్ర పదవీచ్యుతి పొందారు. రాజ్యాంగ ధర్మాసనం ఆమెను పదవి నుంచి తొలగించడంతో థాయిపాలన మళ్లీసంక్షోభంలోకి చిక్కుకుంది. అప్పటినుంచి సార్వత్రిక ఎన్నికలు వాయిదా పడుతూనే వచ్చిన థాయిలాండ్‌లో కొత్తప్రధానిగా భూమ్‌జైథాయ్ పార్టీ నేత అయిన అనుతిన్ చార్న్ విరకుల్ అనూహ్యంగా ప్రధాని పదవికి ఎంపికయ్యారు. అనుతిన్ ఎన్నికకోసం నిర్వహించిన ఓటింగ్‌లోభూమ్‌జైథాయ్ పార్టీనేతగా మొత్తం 492 మందిసభ్యుల్లో ఆయనకు 311 ఓట్లు లభించాయి. కేవలం 247 ఓట్లు మాత్రమే అవసరం అయినప్పటికీ మెజార్టీ మార్కును అధిగమించి మద్దతుపొందారు. అయితే ఆరునెలల్లోపు థాయ్ ఎన్నికలు నిర్వహిస్తానన్న హామీతోనే ఆయనకు పట్టం కట్టారు. థాయ్‌రాజు మహా వజిరాలాంగ్కోర్న్ నుంచి అధికారిక ఆమోదపత్రం లభించిన తర్వాత ఆయన మళ్లీ తన సొంత కేబినెట్ కూర్పుతో ప్రధాని పదవిని చేపట్టనున్నారు. గత ప్రధాని పేటోంగ్టార్న్‌షినవత్ర పొరుగుననే ఉన్న కంబోడియా సెనేట్ అధ్యక్షుడు హన్‌సేన్‌తో జరిపిన సంభాషణలో థాయి మిలిటరీ చీఫ్‌కువ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు దేశంలోని రాజకీయ పార్టీల్లో తీవ్ర నిరసనను తీసుకువచ్చాయి. సుమారు పదిరోజులపాటు దేశంలో నెలకొన్న రాజకీయ ఉద్యమాలు చివరకు రాజ్యాంగ ధర్మాసనం ఆమె ప్రధాని పదవికి అనర్హురాలని తేల్చి పదవినుంచి తొలగిస్తూ తీర్పు వెలువరించింది. ఈనేపథ్యంలో దేశంలో నెలకొన్న రాజ్యాంగ సంక్షోభం నివారించేందుకు థాయిలాండ్‌పార్టీలు నడుంబిగించాయి. వీటిలోప్రధాన పక్షంగా ఉన్న భూమ్‌జైథాయ్ పార్టీ ఈసారి ప్రధానిపదవిపై దృష్టిసారించింది. ఇందుకోసం ఇతర పార్టీల మద్దతును కూడగట్టిన అనుతిన్ చివరకు తన లక్ష్యంసాధించుకో గలిగారు. అయితే మత్తు ఉత్పత్తుల సాగును చట్టబద్ధం చేసేందుకు ఆయనచేపట్టిన కార్యాచరణ గతంలోమంచి ఫలితాలువచ్చినా ఇపుడు ప్రధాని పదవిని అధిరోహిస్తున్నందున ఎంతమేర విజయం సాధించగలరన్నది ప్రశ్నార్థకమే. థాయిలాండ్‌లో మారిజువానా విక్రయాలు జోరుగా సాగుతుంటాయి. రాజకీయ సంక్షోభం కారణంగా సైనికపాలనకు మారే ముప్పును ప్రస్తుత థాయ్ ప్రధాని సులువుగా అధిగమించారనే చెప్పాలి. బిలియనీర్ వ్యాపారి అయిన అనుతిన్ థాయ్ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించారు.



అనుతిన్‌చార్న్ విరకుల్

మారిజువానాను చట్టబద్ధంచేయాలనే ఆయన పార్టీవైఖరి దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈవిధానం యువతతో పాటు వ్యవసాయ దారులనుంచి కూడా భారీ ఎత్తున మద్దతును తెచ్చిపెట్టింది. మరో వారం రోజుల్లో ప్రధాని పదవిని చేపట్టనున్న అనుతిన్ ఈవివాదాస్పద విధానం అమలులో ఎంతమేరకు సఫలీకృతులవుతారన్నది స్పష్టంగాచెప్పలేం. మత్తు పదార్థాల వాడకం, ఎగుమతులు థాయిలాండ్‌లో భారీ ఎత్తునే సాగుతుంటాయి. ఔషధాల్లో వినియోగించే ఉత్పత్తులను సాగుచేయడం ఇక్కడ పరిపాటి. అయితే చట్టబద్ధతలేని ఈ సాగుపై థాయ్‌ప్రధానిగా వచ్చిన అనుతిన్ చట్టబద్ధతను తీసుకురాగలరా అన్నది ఆయన స్పష్టత ఇవ్వాల్సి ఉంది. గతప్రధాని షినవత్ర ప్రభుత్వంలో కూడా పనిచేసారు. కానీ ఫోన్‌కాల్ లీక్ వ్యవహారంతో ఆయన తన మంత్రిపదవికి రాజీనామా చేసి ఆమె సంకీర్ణ ప్రభుత్వానికి తన మద్దతును కూడాఉపసంహరించారు. ప్రస్తుతం ఆపద్ధర్మ ప్రభుత్వానికి ప్యూథాయ్ నేతృత్వం వహిస్తున్నారు. ఆయనైతే పార్లమెంటును రద్దుచేసి ఎన్నికల నిర్వహణకు ప్రయత్నించారు. అయితే ముందు దేశంలో నెలకొన్న సంక్షోభం అధిగమించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలంటూ థాయ్‌రాజు తిరస్కరించడంతో ఆయనప్రధాని పదవికి పోటీలో తన అభ్యర్థిని కూడానిలిపారు. ఆయనకు 152ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో మెజార్టీ సాధించిన అనుతిన్ ఎన్నికైనట్లు స్పీకర్ ప్రకటించారు. 58 ఏళ్ల అనుతిన్ 2023నుంచే అధికారంలో ఉన్నారు. మారిజువానా వినియోగం, సాగును చట్టబద్ధంచేసేందుకు ఆయన చేసిన లాబీయింగ్‌పై ఆయనకు ఎక్కువ పేరుతెచ్చిపెట్టడంతో అప్పటినుంచి అనుతిన్ పేరు వార్తల్లో పతాక శీర్షికల్లోకి వచ్చింది. మరో సంకీర్ణ మిత్ర పక్షం పీపుల్స్ పార్టీ నాలుగునెలల్లో పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలు నిర్వహిస్తేనే మద్దతిస్తామన్న షరతుతో మద్దతునును సాధించిన అనుతిన్ ఇపుడు పాలనతో ఆయన చేపట్టే సంస్కరణలే కీలకం అవుతున్నాయి. అయితే థాయ్‌లో కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాన్న ఇతర పక్షాల డిమాండ్‌ను కూడా ఆయన నెరవేర్చాల్సి ఉంది. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మార్చేందుకు అనుతిన్ చేపట్టే కార్యాచరణ ఒక్కటే ముఖ్యం. మూవ్ ఫార్వర్డ్ పార్టీ అని పేరు పెట్టిన పీపుల్స్ పార్టీకి గత ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచింది. కానీ హౌస్, సెనేట్ సంయుక్తంగా ఓటువేసి ప్రధాని అభ్యర్థిని గెలుచుకోలేకపోయింది. దీనితో అధికారం నుంచి తొలగిపోయి ప్రభుత్వాలనుసంక్షోభంలోకి నెట్టడంలో ఈపార్టీ సింహభాగంలో నిలిచింది. స్రెత్తాథావిసిన్‌ను కూడా ప్రధానిగావచ్చినప్పటికీ రాజ్యాంగ న్యాయస్థానం అవినీతి, నైతిక ఉల్లంఘనలతో ఆయన్ను కూడా పదవినుంచి తొలగించింది. మొత్తంగా ఈచిన్న ఆగ్నేయాసియా దేశం బయటి నుంచి వచ్చే ముప్పునుఅధిగమించడంతోపాటు సరిహద్దుల పరిరక్షణ, దేశంలో సంకీర్ణ భాగస్వాముల నుంచి వచ్చే సవాళ్లను అధిగమించి అనుతిన్ సుపరిపాలనలో ఎలా అధిగమించగలరన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నే. ●

# ఓటర్ల జాబితా రూపకల్పనలో మరో ముందడుగు

**డాక్టర్ టి. సేవకుమార్**

ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలో ఇటీవల ఎన్నికల సంఘం విడుదల చేసిన 'ముసాయిదా ఓటర్ల జాబితా ప్రతిపక్ష పార్టీల తీవ్రవిమర్శలను ఎదుర్కొంటుంది. ఒకరి లబ్ధికోసమే మా సానుభూతిపరుల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారనేది వారి ప్రధాన అభియోగం. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)ఆదేశాల మేర రాష్ట్ర ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో హఠాత్తుగా, అతి తక్కువ సమయంలో,పాత ఓటర్ల జాబితాను రద్దుచేసి ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్) పేరుతో ప్రభుత్వ సిబ్బందిని ఇంటింటికి పంపించి, మళ్లీ కొత్తగా ఓటర్ల జాబితాను తయారు చేయించింది. ఆ ఓటర్ల జాబితా ముసాయిదా ప్రతిని ఇటీవల విడుదల చేసింది. ఈజాబితాలో గతంలో ఉన్న ఓటర్లలో 65లక్షల మందిని తొలగించడం జరిగింది. ఈ 65 లక్షల మందిలో 22 లక్షల మంది గత రెండు దశాబ్దాల కాలంలో మరణించిన వారని,7 లక్షల మంది ఒకటికి మించి ఎక్కువ (డూప్లికేట్ ) ఓటర్ కార్డులు కలిగిన వారని, 36 లక్షల మంది అసలు ఏమయ్యారో జాడే తెలియడం లేదని ఈసీ పేర్కొంది. ఈ ముసాయిదా ఓటర్ల జాబితాను చూసిన ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ ఒక్కసారి భగ్గుమన్నాయి. ఆ తదనంతర పరిణామాలన్నీ అందరికీ తెలిసినవే. అసలు ఇంత హఠాత్తుగా ఎస్.ఐ.ఆర్.అవసరం ఎందుకొచ్చింది?ఓటర్ నమోదుకు అర్హత పత్రంగా ఆధార్,ఓటర్,రేషన్ కార్డులను ఎందుకు అంగీకరించలేదు? ఓటరు బర్త్ సర్టిఫికేట్, వారి తల్లిదండ్రుల బర్త్ సర్టిఫికెట్లు, ఎస్.ఎస్.ఎల్.సి సర్టిఫికెట్,ప్రభుత్వ ఉద్యోగుల ఐడెంటిటీ కార్డ్, పాస్ పోర్ట్‌లను మాత్రమే అంగీకరించడంలో అంతరార్థం ఏమిటి ?ఆధార కార్డును అంగీకరించమని సుప్రీంకోర్టు ఆదేశించినా ఎందుకు అంగీకరించలేదు?18 సంవత్సరాల నిండిన యువతను ఓటర్లుగా చేర్చడంలో ఈసీ ఎందుకు ఉత్సాహం చూపలేదు?తదితర ప్రశ్నలను ప్రతిపక్ష పార్టీలు సంధించాయి. ఓటుహక్కు గల వారిలో ఎవరు మన మనదేశీయులు,ఎవరు విదేశీయులో నిగ్గుతేల్చాలి అన్నది ఈసీ నిర్ణయం అనుకోవచ్చునా?కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఐతే అదే అని చెప్పవచ్చు.అయితే ఆ పని 'ఈసీ'ది కాదు కదా! కేంద్ర హోంశాఖచూసుకుంటుంది అన్నది ప్రతిపక్షాల వాదన. ఈసీ మాత్రం మన దేశ పౌరసత్వం కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత తమదేనని, అది రాజ్యాంగం మాకు ఇచ్చిన బాధ్యతని చెబుతోంది. ప్రతిపక్ష పార్టీలు మాత్రం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 'ఒక పార్టీ గెలుపు కోసమే ఈ మతలబులన్నీ చేస్తున్నారని ఆరోపిస్తున్నాయి. కోర్టులలో వ్యాజ్యాలు, ఆదేశాలు,ప్రతిపక్ష పార్టీల ఆందోళన నేపథ్యంలో గత నెల కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి తామేమి తప్పులు చేయలేదని, జాబితా సరిదిద్దుకోవడానికి ఇంకా సమయం ఉందని, మీ ఆరోపణలు నిజంగానే 'నిజమని' మీరు భావిస్తే అఫిడవిట్ దాఖలు చేయమని లేకపోతే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పమని తేల్చి చెప్పింది. ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితా రూపకల్పనలోపారదర్శకత కోసం ఈసీ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్స్ (బిఎల్ ఏ)కు భాగస్వామ్యం కల్పించింది. వీరిని బిఎల్‌ఓలతో అధికారికంగా అనుసంధానం చేసింది. వీరిని నియమించుకునే స్వేచ్ఛ, అధికారం పూర్తిగా రాజకీయ పార్టీలకే ఇచ్చింది. అయితే వారికి నేరపూరిత చరిత్ర ఉండకూడదు. తప్పనిసరిగా బిఎల్‌ఓలు రాజకీయ పార్టీల బిఎల్ఏ లను సమన్వయ పరచుకుంటూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితా రూపకల్పన చేయాల్సి ఉంటుంది. ఇదే ఓటర్ జాబితా రూపకల్పనకు గ్రాస్ రూట్ లెవెల్. అయితే సరిగ్గా ఇక్కడే అనేక ఇబ్బందులు,సమస్యలుఎదురవుతున్నాయి. గ్రామీణ ,అర్బన్ ప్రాంతాలలో కొద్దిపాటి తేడాలు ఉండవచ్చు కానీ ,ఇప్పుడు ఏ కుటుంబాన్ని, ఇల్లుని ఉదాహరణగా తీసుకున్న ఎక్కువ మంది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు వృత్తి రీత్యానో,వారి వారి పనుల రీత్యానో ఇంటిలో ఉండడం లేదు. పిల్లలు కూడా స్కూల్స్,కాలేజీలకు వెళ్లడం జరుగుతుంది. నేటి జీవన పరిస్థితులలో ముసలి వారు



కూడా చాలా కుటుంబాలలో ఉండటం లేదు .అందువల్ల ఇంటింటికి వెళ్లడానికి ఆ సమయం అంత అనుకూలమైనది కాదు. ఉదయాన్నే వెళితే చాలామంది హడావిడిగా ఉంటారు. సాయంత్రమో ఆదివారమో రమ్మంటారు. సాయంత్రం అయితే ఇప్పుడే ఇంటికి వచ్చాం రేపు రా అంటారు .సరే ఆదివారం వెళ్తే చాలామంది ఏదో ఒక ప్రోగ్రాం పెట్టుకుని ఉంటారు. ఇలా కొంతమంది పౌరులు ఇబ్బంది పెడుతుంటే మరోవైపు బిఎల్‌ఓలకు వివిధ రాజకీయ పార్టీల బిఎల్ఏలకు సమన్వయపర్చుకోవడంలోను చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాష్ట్ర పార్టీలు (టిడిపి, వైకాపా,జనసేన )ఆరు జాతీయ పార్టీలు ఉన్న వీటిలో రెండు మూడు పార్టీలు కూడా అన్ని బూత్‌లకు శ్రద్ధగా పనిచేసే ఏజెంట్లను నియమించలేకపోతున్నాయి. రాజకీయ పార్టీలు, తాము నియమించామని లిస్టులు, ధ్రువీకరణ పత్రాలుఇచ్చిన వారితో బిఎల్‌ఓలకు సమయ, సమన్వయ సమస్యలు తలెత్తుతున్నాయి. చాలామంది అయితే బిఎల్‌ఓలతో కలిసి పనిచేయడం లేదు. నిజానికి అన్ని పార్టీలకు నేడు ఏజెంట్ల సమీకరణ పెద్ద సమస్యగా ఉంది. నిజానికి ఏ ఒక్కరూ రోజుల తరబడి పార్టీ మీద అభిమానంతో స్వచ్ఛందంగా పని చేసేవారు దొరకడంలేదనే చెప్పాలి. ఈ రోజుల్లో ఎవరి బతుకు తెరువు వారిది. ఎలక్షన్ ఒక్కరోజు కూడా అనేక సౌకర్యాలు కల్పించి, ఎంతోకొంత ఆర్థిక లాభం చేకూర్చితే గాని ఎవరు పార్టీ పోలింగ్ బూత్‌లకు ఏజెంట్లుగా ఉండడం లేదన్నది వాస్తవం. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎన్నికల రోజునే ఇదొక పెద్ద సమస్యగానే ఉంది. ఇక రోజుల తరబడి జరిగే ఓట్ల జాబితా రూపకల్పనలో ఏజెంట్లను పంపడం ,వారిచేత పని చేయించుకోవడం పార్టీలకు తలకుమించిన భారంగానే ఉంటుంది. అటుప్రజలు, ఇటు రాజకీయ పార్టీల ఏజెంట్ల మధ్య బిఎల్‌ఓల పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితులలో బిఎల్‌ఓలు నిర్దిష్ట గడువులో ప్రక్రియ పూర్తిచేయాలి కనుక చాలామంది వాళ్ల పని వాళ్లు చేసుకోవడం జరుగుతుంది. ఈసీ నిర్వహిస్తున్న ఓటర్‌జాబితా రూపకల్పన శిక్షణాతరగతులలోఉత్తేజం పొంది ఉత్సాహంతో తమకు కేటాయించిన బూత్‌స్థాయిలో తప్పులులేకుండా ఖచ్చితమైన ఓటర్ లిస్టు తయారు చేయాలనుకునే వారికి నిరుత్సాహమే మిగులుతుంది. నమోదు చేసుకునే యాప్‌లు కూడా మధ్య మధ్యలో సరిగా పనిచేయక చికాకులు కలిగిస్తాయి. యాప్‌లలో ఆంగ్లభాషలో ఫీడ్ చేస్తే,ఆంగ్లంతో పాటు స్థానిక భాషల్లో కూడా వస్తుంది. అయితే ఆ స్థానిక భాషలపేర్లలో ,అడ్రస్సులలో ఆటోమేటిక్ ట్రాన్సలేషన్‌లో తప్పులు ఎక్కువగా ఉంటున్నాయి. వయస్సు, ఇంటి నెంబర్ వంటి అంకెలు కరెక్ట్‌గా ఫీడ్ చేసిన సాఫ్ట్వేర్, నెట్‌వర్క్ వంటి కారణాలవల్ల తప్పుగా నమోదవుతున్నాయి. మొత్తం డేటా ఫీడ్ చేసిన తర్వాత ఏ కారణం చేతనైనా అప్లోడ్ కాకపోతే మళ్లీమొదటి నుంచి ఫీడ్ చేయాల్సి ఉంటుంది. పౌరుల నుండి సంపూర్ణ సహకారం లేకపోవడం బిఎల్‌ఏలతో సమన్వయ లోపం, మధ్యలో యాప్ కష్టాలు బిఎల్‌ఓలను సరిగ్గా పని చేయనీయడం లేదు. చివరకు నిరుత్సాహపడిన చాలామంది బిఎల్‌ఓలు పాత ఓటర్ లిస్టునే ఖాయం చేసుకొని ఆఫీసులలోనే కూర్చుని ఓటర్ లిస్టులు రూపొందించిన సందర్భాలు లేకపోలేదు. దేశవ్యాప్తంగా ఆధార్‌తో ఓటర్ కార్డును అనుసంధానం చేస్తే ఈ సమస్యకు పూర్తి పరిష్కారం దొరికేది. గత సంవత్సరం ప్రారంభంలో ఓట్ల జాబితా రివిజన్ ప్రక్రియ తొలి నాళ్ళలో ఈ అనుసంధాన ప్రక్రియ వేగంగా జరిగింది. ఆ తర్వాత కొన్ని రాజకీయ పార్టీలు ఆధార్ అనుసంధాన విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించగా, సుప్రీంకోర్టు ఆధార్ కార్డును ఓటర్ కార్డుతో అనుసంధానం "తప్పనిసరి ఏమీ కాదని "ఆధార్ కార్డు పేరుతో పౌరులఓటు హక్కుకు భంగం కలిగించవద్దని పేర్కొంది .అయినప్పటికీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారి ఆధార్ కార్డులను ఓటర్ కార్డుతో అనుసంధానం చేయడం జరిగింది. దాదాపు చాలా రాష్ట్రాల్లో 6070 ఓటరు కార్డులు ఆధార్ కార్డుతో అనుసంధానమయ్యే ఉన్నా యని అనధికారికంగా తెలుస్తోంది .మిగిలిన వారికి కూడా ఆధార్ అనుసంధానం చేస్తే తప్ప డూప్లికేట్ ఓట్లనుపూర్తిగా తొలగించటం సాధ్యం కాదు. బూత్‌స్థాయి నుండి నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు నిజాయితీతో పనిచేస్తేనే ఓటు హక్కుకు అర్హులైన అందరి పారదర్శక ఓటర్ జాబితా సిద్ధమవుతుంది. ●

# కిమ్‌పై గూఢచర్యంలో నేవీసీల్స్ వైఫల్యం!



**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్‌పై గూఢచర్యం చేసేందుకు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఓ రహస్య ప్రయత్నం దారుణంగా విఫలమైంది. 2019లో జరిగిన ఈ సీక్రెట్ ఆపరేషన్‌లో అమెరికా నేవీ సీల్స్ బృందం కొందరు ఉత్తర కొరియా పౌరులను హతమార్చి, లక్ష్యాన్ని పూర్తి చేయకుండానే వెనుదిరగాల్సి వచ్చింది. ఈ సంచలన విషయాలను అమెరికా ఆంగ్లపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించింది. 2019లో కిమ్‌తో అణు చర్చలు జరగడానికి ముందు ఆయన కమ్యూనికేషన్లను రహస్యంగా తెలుసుకునేందుకు ట్రంప్ యంత్రాంగం ప్లాన్ వేసింది. ఇందులో భాగంగా కిమ్ ఫోన్ సంభాషణలను సైతం వినగలిగే ఒక ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఉత్తర కొరియా భూభాగంలో అమర్చాలని భావించింది. ఈ బాధ్యతను అత్యంత నైపుణ్యం కలిగిన నేవీ సీల్ టీమ్ 6 కు అప్పగించారు. నెలల తరబడి శిక్షణ పొంది, పక్కా ప్రణాళికతో ఈ ఆపరేషన్ ప్రారంభించారు. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలించలేదు. జలాంతర్గామి నుంచి మినీ సబ్‌మెరైన్ల ద్వారా తీరానికి చేరుకున్న సీల్స్ బృందానికి ఊహించని అవాంతరాలు ఎదురయ్యాయి. మొదట వారి మినీ సబ్‌మెరైన్ల సమన్వయం దెబ్బతింది. ఆ తర్వాత, వారికి రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ లేకపోవడం పెద్ద లోపంగా మారింది. తాము ఉన్న ప్రాంతంలో ఎవరూ లేరని భావించిన వారికి ఓ చిన్న చేపల పడవ కంటపడింది. ఆ పడవలోని మత్స్యకారులు తమను గమనిస్తున్నారని, మిషన్ రహస్యం బయటపడిపోతుందని సీల్స్ బృందం ఆందోళన చెందింది. తమ ఆచూకీ బయటపడకముందే అప్రమత్తమైన సీల్స్.. ఆ మత్స్యకారులపై కాల్పులు జరిపి వారిని హతమార్చింది.



# న్యాయవ్యవస్థలోకి 'రోబోజడ్జి'లు!

## నరేంద్రమోడీ ప్రభుత్వం వినూత్న నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** దేశంలోని న్యాయ వ్యవస్థలో పేరుకుపోయిన కోట్ల కొద్దీ కేసులకు పరిష్కారం చూపే దిశగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. చిన్నపాటి నేరాలు, భూ వివాదాలు వంటి సాధారణ కేసుల్లో తీర్పులను వేగవంతం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ప్రవేశపెట్టనుంది. రోబో జడ్జిలుగా పిలుస్తున్న ఈ కొత్త విధానం, భారత న్యాయ వ్యవస్థ రూపురేఖలనే మార్చే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. రోబో జడ్జి అంటే న్యాయమూర్తి స్థానంలో ఒక రోబో కూర్చుని తీర్పులు చెప్పడం కాదు. కేసులకు సంబంధించిన సమాచారం, పాత రికార్డులు, గతంలో వెలువడిన తీర్పులు వంటి వాటిని ఏఐ టెక్నాలజీ వేగంగా విశ్లేషిస్తుంది. ఈ సమాచారం ఆధారంగా న్యాయమూర్తులు త్వరితగతిన ఒక నిర్ణయానికి రావడానికి ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా ట్రాఫిక్ ఉల్లంఘనలు, చిన్నపాటి దొంగతనాలు, భూ తగాదాలు వంటి కేసుల విచారణలో ఈ విధానాన్ని ఉపయోగించనున్నారు. దీని ప్రధాన ఉద్దేశం మానవ న్యాయమూర్తులను తొలగించడం కాదు, వారికి సహాయకారిగా ఉంటూ న్యాయ ప్రక్రియను వేగవంతం చేయడమే. విదేశాల్లో జడ్జిలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారుకూడా. ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించింది. జిల్లా, సెషన్స్ కోర్టుల న్యాయమూర్తులకు ఏఐ వాడకంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రెండు బృందాలుగా సుమారు 70 నుంచి 80 మంది ఐసీటీ (సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీ) అధికారులు, న్యాయమూర్తులు సింగపూర్‌లో శిక్షణ పూర్తి చేసుకున్నారు.

ఎస్టోనియా, చైనా వంటి దేశాల్లో విజయవంతమైన ఏఐ నమూనాలను అధ్యయనం చేసి, మన దేశ న్యాయ వ్యవస్థకు అనుగుణంగా ఒక స్వదేశీ వ్యవస్థను నిర్మించడం ఈ శిక్షణ లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపీఏ) పర్యవేక్షిస్తోంది. ప్రస్తుతం దేశంలోని దిగువ కోర్టుల్లో సుమారు 3.6 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ భారాన్ని తగ్గించేందుకు ఏఐ టెక్నాలజీ ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. పైలట్ ప్రాజెక్టులు చేపట్టిన ఢిల్లీ, బెంగళూరు, ముంబై వంటి నగరాల్లో కేసుల విచారణ సమయం 30 శాతం వరకు మెరుగుపడినట్లు న్యాయశాఖ అధ్యయనంలో తేలింది. అదేవిధంగా, ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థలు వాడిన కోర్టుల్లో రెండేళ్లలో పెండింగ్ కేసులు 15నుంచి 20 శాతం తగ్గినట్లు నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జేడీజీ) నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచం టెక్నాలజీ వైపు పరుగులు పెడుతున్నప్పుడు మనం వెనుకబడి ఉండలేమని, న్యాయ వ్యవస్థలో ఏఐ ప్రవేశం అనివార్యమని ఓ సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో రోబో జడ్జి అనేది కేవలం ఒక ఆలోచనగా కాకుండా, భారత న్యాయస్థానాల్లో వాస్తవరూపం దాల్చనుంది.

# హనీమూన్ హత్యకేసులో పురోగతి

## 790 పేజీల చార్జిషీటు దాఖలుచేసిన మేఘాలయ పోలీసులు



**భోపాల్, సెప్టెంబర్ 6:** భర్తను మధ్యప్రదేశ్ నుంచి హనీమూన్‌పేరుతో మేఘాలయకు తీసుకెళ్లి హత్య చేయించిన కేసు దర్యాప్తు కోసం మేఘాలయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. మొత్తం 790 పేజీల చార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించింది. ఈ చార్జిషీట్‌లో హతుడి భార్య సోనమ్, ఆమె ప్రియుడు రాజ్ కుశ్వాహ్ సహా ఐదుగురు నిందితులపై పోలీసులు అభియోగాలు మోపారు. ప్రస్తుతం ఆ ఐదుగురు నిందితులు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో మరిన్ని ఫోరెన్సిక్ రిపోర్టులు అందిన తర్వాత మరో ముగ్గురు సహ నిందితులపై అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు సిట్ వెల్లడించింది. సోనమ్‌ను ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉంది. హత్య అనంతరం 17 రోజులపాటు సోనమ్ దాగివున్న భవన యజమానిని కూడా ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. ఈ ఛార్జిషీట్‌ను పరిశీలించిన తర్వాత కోర్టు ఈ కేసులో తదుపరి విచారణ జరపనుంది. కాగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ కుటుంబం ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. ఈ ఏడాది మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరిగింది. ప్రియుడి కోసం భర్త హత్యకు ప్లాన్ చేసిన సోనమ్ రఘువంశీ మే 20న హనీమూన్ పేరుతో భర్తను మేఘాలయకు తీసుకెళ్లింది. అక్కడ మే 22న రాజా రఘువంశీని ప్రియుడి స్నేహితులతో హత్య చేయించింది. తర్వాత నిందితులు ఇండోర్ వచ్చి ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లారు. సోనమ్‌ను ఆమె ప్రియుడు కుశ్వాహ్ ఓ అద్దె ఇంట్లో ఉంచాడు. హనీమూన్‌కు వెళ్లిన కొడుకు, కోడలు తిరిగి రాకపోవడంతో రఘువంశీ కుటుంబ సభ్యులు మిస్సింగ్ కేసు పెట్టారు. ఈ క్రమంలోనే అదృశ్యమైన 11 రోజుల తర్వాత అంటే జూన్ 1న సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలోగల లోతైన లోయలో పోలీసులు రాజారఘువంశీ మృతదేహాన్ని గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా ఉన్నట్టుండి జూన్ 7న ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో ప్రత్యక్షమైంది. ఎవరో తన కిడ్నాప్ చేసి ఘాజీపూర్‌లో వదిలివెళ్లినట్లు నాటకం ఆడింది. కానీ పోలీసులు అప్పటికే తమకు లభించిన ఆధారాల ఆధారంగా తమదైన శైలిలో ప్రశ్నించడంతో నేరం ఒప్పుకుంది. ప్రియుడితో కలిసి తానే తన భర్తను హత్య చేయించినట్లు చెప్పింది.

# డిస్కౌంట్ ఆఫర్‌లో సిఎం సిద్దరామయ్య

## ట్రాఫిక్ జరిమానాలు చెల్లింపు

**బెంగళూరు, సెప్టెంబరు 6:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తాను ప్రయాణించే వాహనంపై ఉన్న పెండింగ్ చలానాలను రాయితీతో చెల్లించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులకు ఊరటనిస్తూ కర్ణాటక ప్రభుత్వం ఇటీవల 50 శాతం రాయితీ పథకాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఈ పథకాన్ని ఉపయోగించుకుని జరిమానా చెల్లించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయాణించే వాహనంపై మొత్తం ఏడు ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదయ్యాయి. వాటిలో సీటు బెల్టు ధరించనందుకు ఆరుసార్లు, అతివేగం కారణంగా ఒకసారి చలానా విధించారు. అయితే, ముఖ్యమంత్రి వాహనానికి జరిమానా ఉన్నప్పటికీ చెల్లించలేదంటూ సామాజిక మాధ్యమాల్లో చర్చ జరిగింది. దీనితో ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది స్పందించి, రాయితీ పథకం ద్వారా చలానా చెల్లించారు. రాయితీ మినహాయించి రూ. 8,750 చెల్లించారు. ట్రాఫిక్ చలానాల రాయితీ పథకాన్ని ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 19 వరకు ప్రభుత్వం ప్రకటించింది. జరిమానాకు గురైన వాహనదారులు 50 శాతం చెల్లిస్తే మిగిలిన మొత్తాన్ని మాఫీ చేస్తామని తెలిపింది.

# భారత్‌లో పెరుగుతున్న వృద్ధతరం

- పడిపోతున్న పునరుత్పత్తిరేటు - తక్షణ కార్యాచరణ చేపట్టాలని నిపుణుల హెచ్చరికలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఆసియాలోనే అగ్రరాజ్యం అయిన చైనాలో వృద్ధజనాభా పెరుగుతుండటంపై ఆదేశం ఆందోళన వ్యక్తంచేస్తున్నట్లుగానే మన దేశ జనాభాలోకూడా వృద్ధుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఇందుకోసమే ఇపుడు ప్రతి కుటుంబంలోను నవ దంపతులు కనీసం ముగ్గురుపిల్లల్ని కనాలని రాష్ట్రాల ముఖ్యమంత్రులుసైతం ఇపుడు బహిరంగంగానే ప్రోత్సహిస్తున్నారు. కొన్ని ప్రభుత్వాలయితే ఇక్రిమెంట్లు, పారితోషికాలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాయి. అర్థగణాంకశాఖ వివరాలను పరికిస్తే ప్రతి పది మందిలో ఒకరు 60 ఏళ్ల పైబడిన వారు ఉన్నారు. నమూనా నమోదు సిస్టం 2023 నివేదిక ఇటీవల ఆ గణాంకాలను వెల్లడించింది. పడిపోతున్న జననాల రేటు, పెరుగుతున్న ఆయుర్దాయంతో వయోవృద్ధ భారతంగా దేశం మారుతోందని నిపుణులు చెబుతున్నారు. వయోధికుల ఆరోగ్య సంరక్షణ, పింఛన్లు, సామాజిక భద్రత విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివేదిక ప్రకారం దేశ జనాభాలో ప్రస్తుతం 60 ఏళ్లు పైబడ్డ వృద్ధులు 9.7 శాతంగా ఉన్నారు. 2011లో అది 8.6గా మాత్రమే ఉంది. 65 ఏళ్లు పైబడ్డ వారిలో పెరుగుదల 6.4 శాతంగా నమోదైంది. 60 ఏళ్లు పైబడిన వయోధికుల జనాభాలో కేరళ 15 శాతంతో అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉంది. ఆ తర్వాత స్థానాల్లో తమిళనాడు, హిమాచల్, పంజాబ్, మహారాష్ట్ర వృద్ధుల జనాభా జాతీయ సగటు 9.7% కంటే ఎక్కువ ఉంది. ఇక బీహార్, మధ్యప్రదేశ్, యూపీ, జార్ఖండ్ రాష్ట్రాల్లో వయోధికుల జనాభా 8 లోపే ఉంది. అంటే ఈ రాష్ట్రాల్లో జనాభా వృద్ధి బాగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. దక్షిణ, పశ్చిమ భారత రాష్ట్రాల్లో జనాభా తగ్గుముఖం పట్టింది. వృద్ధుల జనాభా పెరుగుదలకు రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి, మొత్తం పునరుత్పత్తి రేటు జనాభా భర్తీ స్థాయి 2.1 కంటే తగ్గి పోవడం, ఆయుష్షు పురుషులకు 68.5 ఏళ్లకు, మహిళలకు 72.5 ఏళ్లకు పెరగడం. పునరుత్పత్తిరేటు తగ్గడం వల్ల జనాభాలో పిల్లల సంఖ్య తగ్గిపోతోంది. ఆయుర్దాయం పెరగడం వల్ల వృద్ధుల జనాభా పెరుగుతూపోతోంది. దేశంలో తక్కువ మంది ప్రజలు మాత్రమే శ్రామిక శక్తిగా ఉంటారు. యువత ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు ఆర్థిక ప్రగతి సాధిస్తాయి. వృద్ధ జనాభా ఎక్కువ ఉన్న రాష్ట్రాల్లో శ్రామిక శక్తి తక్కువగా ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. సంప్రదాయ ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. వృద్ధులు ఒంటరిగా మిగిలిపోయి ప్రభుత్వం పైనో, సేవా సంస్థలపైనో ఆధారపడాల్సి వస్తోంది. ఇప్పటికీ దేశంలో యువ జనాభా ఎక్కువగానే ఉన్నా వృద్ధ జనాభాలో పెరుగుదల, పిల్లల జనాభా తగ్గుదల ఓ హెచ్చరికగా నిపుణులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వృద్ధుల జనాభా అధికంగా ఉన్న చైనా, జపాన్, యూరప్ దేశాల సరసన భారత్ కూడా చేరడానికి ఎంతో సమయం పట్టదు. వృద్ధులకు సదుపాయాలు కల్పిస్తూనే, యువ జనాభా పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆరోగ్య రంగ నిపుణులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

# స్నేహితుడిపై పగతీర్చుకోడానికే బాంబు బెదరింపులు చేసా!

## ముంబయి ఆర్డీఎక్స్, మానవబాంబుల బెదరింపుల వ్యక్తి అరెస్ట్

**ముంబయి, సెప్టెంబరు 6:** దేశ ఆర్థిక రాజధాని ముంబైకి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపిన విషయం తెలిసిందే. ముంబై నగరమంతా మానవ బాంబులను మోహరించామని, వారు 400 కిలోల ఆర్డీఎక్స్‌తో కోటి మందిని చంపేస్తారంటూ వచ్చిన ఒక బెదిరింపు హెచ్చరిక ముంబై పోలీస్ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది. వినాయక నిమజ్జనం వేళ ఈ బెదిరింపు మెయిల్ రావడంతో ముంబై పోలీసులు హై అలర్ట్ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ బెదిరింపులపై దర్యాప్తు చేపట్టిన అధికారులు తాజాగా ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడు బీహార్‌లోని పాటలీపుత్రకు చెందిన అశ్విని కుమార్‌గా గుర్తించారు. అతడిని నోయిడాలో అదుపులోకి తీసుకున్నారు. తన స్నేహితుడిపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఈ బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఫిరోజ్ అనే వ్యక్తి తనపై 2023లో కేసు పెట్టాడని, దీంతో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించినట్లు నిందితుడు తెలిపాడు. దీంతో కోపంతో రగిలిపోయిన అతడు దీనికి ప్రతీకారంగానే ఈ నకిలీ బెదిరింపులకు పాల్పడినట్లు చెప్పాడు. ఈ మేరకు నిందితుడి నుంచి ఏడు మొబైల్ ఫోన్స్, మూడు సిమ్ కార్డ్స్, ఆరు మెమరీ కార్డ్స్ తదితర వస్తువులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ అధికార వాట్సాప్ నంబర్‌కు ఈ బాంబు బెదిరింపు మెసేజ్ వచ్చింది. తాము పాకిస్థాన్‌కు చెందిన లష్కరే జీహాదీ గ్రూప్‌నకు చెందిన వారమని, 14 మంది ఉగ్రవాదులు నగరంలోకి ప్రవేశించారని, అనంత చతుర్దశి సందర్భంగా నగరంలోని 34 చోట్ల 34 మానవ బాంబులను మోహరించామని అందులో తెలిపారు. మానవ బాంబులతో కూడిన పలు వాహనాలను ముంబై నగరమంతా మోహరించామని, వారి వద్ద ఉన్న 400 కేజీల ఆర్డీఎక్స్ వల్ల కోటి మంది మరణిస్తారని మెసేజ్‌లో బెదిరించారు.

# అన్నాడిఎంకె సీనియర్‌నేత సెంగొట్టియన్‌పై క్రమశిక్షణ వేటు!



**మదురై, సెప్టెంబరు 6:** అన్నాడీఎంకేలో విభేదాలు ముదిరాయి. పార్టీ సీనియర్ నేత, శాసనసభ్యుడు కేఏ సెంగొట్టియన్‌ను పార్టీ పదవుల నుంచి అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి శనివారంనాడు తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వచ్చాయి. సెంగొట్టియన్ ప్రస్తుతం ఈరోడ్ సబర్బన్ వెస్ట్ డిస్ట్రిక్‌కు జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ, జిల్లా సెక్రటరీగా ఉన్నారు. పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులతో దిండిగల్‌లోని ఓ హోటల్‌లో పళనిస్వామి శనివారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సెంగొట్టియన్‌ను పార్టీ పదవుల నుంచి తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. పళనిస్వామిని కలిసిన వారిలో మాజీ మంత్రులు దిండిగల్ శ్రీనివాసన్, నాథం విశ్వనాథన్, కేపీ మునుసామి, ఎస్‌పీ వేలుమణి, కామరాజ్, ఓసీ మణియన్, విజయభాస్కర్ తదితరులు ఉన్నారు. అన్నాడీఎంకే అధిష్ఠానవర్గం పార్టీ పదవుల నుంచి తనను తప్పించడంపై సెంగొట్టియన్ సంతోషం వ్యక్తం చేసారు. ఐ యామ్ హ్యాపీ అని చెప్పారు. వీకే శశికళ, ఓ పన్నీర్ సెల్వం, టీటీవీ దినకరన్‌తో సహా బహిష్కృత నేతలందరినీ తిరిగి పార్టీలోకి తీసుకోవాలని సెంగొట్టియన్ డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం సాధించాలంటే ఈ చర్య తప్పనిసరని ముందురోజుమీడియాతో మాట్లాడుతూ ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత కూడా పార్టీ సీనియర్ నేతలు ఈపీఎస్‌ను కలిసి పార్టీని వీడిన వారిని వెనక్కి తీసుకురావాలని కోరామని, అయినప్పటికీ తమ సలహాను ఈపీఎస్ ఖాతరు చేయలేదని అన్నారు. ఐక్య అన్నాడీఎంకే కోసం తాను కృషి చేస్తున్నానని, 2016 నుంచి ఏ ఎన్నికలు తమకు అనుకూలంగా రాలేదని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకుని ఉంటే తమకు 30 సీట్లు వచ్చేవని అన్నారు. బహిష్కృత నేతలను తిరిగి పార్టీలోకి తీసుకుంటేనే అన్నాడీఎంకే ఈసారి ఎన్నికల్లో గెలుస్తుందని కుండబద్ధలు కొట్టారు.

# సంక్షిప్తంగా..

## అక్టోబర్ 5 వరకు ముంబయిలో డ్రోన్లపై నిషేధం



**ముంబయి, సెప్టెంబర్ 6:** వినాయక నిమజ్జనాలు కొనసాగుతున్న వేళ ముంబయి పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేశారు. భద్రతా పరమైన ఆందోళన కారణంగా ముంబయి వీధుల్లో డ్రోన్లు, పారా గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్‌తో నడిచే మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, హాట్ ఎయిర్‌బెలూన్లు ఎగురవేయడంపై నిషేధం విధించారు. సెప్టెంబర్6 నుంచి అక్టోబర్ 5 వరకు మొత్తం 30 రోజులు ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయని అధికారులు వెల్లడించారు. వినాయక నిమజ్జనాలు కొనసాగుతుండడం, త్వరలో దసరా నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 6న నిమజ్జనం సందర్భంగా నగరంలో భారీ జనసమూహం ఉంటుందని అంచనావేశారు. దీంతో నగరంలో శాంతి భద్రతలను రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేసినట్లు తెలిపారు. డ్రోన్లు, పారాగ్లైడర్లు వంటి ఎగిరే వస్తువుల ద్వారా ఎలాంటి విధ్వంసం జరగకుండా ఈ ఆంక్షలు విధించామన్నారు.

## ట్రంప్, మోడీల మధ్య బలమైన మైత్రీబంధం: జైశంకర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** భారత్‌అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధాలు బలంగా ఉన్నాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ, ఇరువురు అగ్రనేతల స్నేహబంధంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అమెరికాతో మన భాగస్వామ్యానికి ప్రధాని మోడీ ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధానికి ఎప్పుడూ మంచి వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అమెరికాతో చర్చలు నిరంతరం కొనసాగుతాయని, ప్రస్తుతానికి ఇంతకంటే ఎక్కువ చెప్పలేనని జైశంకర్ పేర్కొన్నారు. ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోడీని తన మిత్రుడు , గొప్ప ప్రధాని అని ప్రశంసించారు.
దీనికి ప్రధాని మోదీ కూడా సానుకూలంగా స్పందించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు.

## ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌లో న్యూడ్‌గ్యాంగ్..




లక్నో, సెప్టెంబర్ 6: ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌లో న్యూడ్‌గ్యాంగ్ హల్‌చల్ చేస్తుండడంతో అక్కడి ప్రజలు హడలెత్తిపోతున్నారు. కొద్దిరోజులుగా మేరఠ్‌లోని పలు గ్రామాల్లోకి కొందరు పురుషులు నగ్నంగా వచ్చి మహిళలను నిర్జన ప్రాంతాలకు ఈడ్చుకెళుతున్నట్లు అక్కడి వారు తెలిపారు. ఇప్పటికీ నాలుగుసార్లు ఆ ముఠా మహిళలపై దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల మేరఠ్‌లోని భారాలా గ్రామంలో ఓ మహిళ ఒంటరిగా ఆఫీస్‌కు వెళుతున్న సమయంలో నిర్జన ప్రదేశంలో న్యూడ్‌గ్యాంగ్ ఆమెను పొలంలోకి లాగడానికి యత్నించినట్లు గ్రామస్తులు తెలిపారు. బాధిత మహిళ కేకలు వేయడంతో వారు అక్కడి నుంచి పారిపోయారన్నారు. స్థానికంగా వారి కోసం గాలించినా ఎవరూ కనిపించలేదని అన్నారు. అయితే తనను లాక్కెళ్లడానికి యత్నించిన వ్యక్తులు ఎటు వంటి దుస్తులు ధరించ లేదని బాధత మహిళ పేర్కొంది.

## ఇమ్రాన్ సోదరిపై కోడిగుడ్డు విసిరిన సొంతపార్టీనేత



**రావల్పిండి, సెప్టెంబరు 6:** పాకిస్థాన్ రాజకీయాల్లో ఓ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సోదరి అలీమా ఖానుమ్‌పై సొంత పార్టీకి చెందిన ఓ మహిళ కోడిగుడ్డుతో దాడి చేయడం సంచలనంగా మారింది. రావల్పిండిలోని ఆడియాలా జైలు వెలుపల ఈ సంఘటన జరిగింది. తో షాఖానా కేసుకు సంబంధించి ఆడియాలా జైలు లో జరుగుతున్న విచారణకు అలీమా ఖానుమ్ హాజరయ్యారు. విచారణ ముగిసిన అనంతరం ఆమె జైలు బయట మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్నారు. అదేసమయంలో, జనంలోంచి వచ్చిన ఓ మహిళ ఆమెపైకి కోడిగుడ్డు విసిరింది. ఈ పరిణామంతో అక్కడున్న వారంతా షాక్‌కు గురయ్యారు. దాడి జరిగిన వెంటనే అలీమా పక్కనే ఉన్న ఓ మహిళ ఎవరు ఈ పని చేసిందంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, అలీమా ఖానుమ్ మాత్రం ఎంతో సంయమనంతో స్పందించారు.

# బ్రిటన్ హోంమంత్రిగా షబానా మహమూద్



**లండన్, సెప్టెంబరు 6:** బ్రిటన్ రాజకీయాల్లో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ హోం మంత్రి (హోం సెక్రటరీ) పదవిని తొలిసారిగా ఒక ముస్లిం మహిళ చేపట్టారు. పాకిస్థాన్ మూలాలున్న షబానా మహమూద్‌కు ప్రధాని కీర్ స్టార్మర్ హోంశాఖ బాధ్యతలు అప్పగించారు. ప్రధాని తన మంత్రివర్గంలో చేపట్టిన పునర్వ్యవస్థీకరణలో భాగంగా షబానాను ఈ పదవిలో నియమించారు. ఏంజెలా రేనర్ రాజీనామా అనంతరం య్వెట్ కూపర్ స్థానంలో ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియామకంతో దేశ అంతర్గత భద్రత, వలస విధానాలు, పోలీసింగ్ వంటి అత్యంత కీలకమైన విభాగాలు షబానా పర్యవేక్షణలోకి వస్తాయి. ప్రస్తుతం దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో ఆమె నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎవరీ షబానా మహమూద్ తల్లిదండ్రులు పాకిస్థాన్ నుంచి బ్రిటన్‌కు వలస వచ్చారు.

# ఆపరేషన్ సిందూర్ 3 రోజులే కాదు..

## ఆర్మీ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సంచలన ప్రకటన



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 6:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం మే 7న చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కేవలం మూడు రోజుల్లో ముగిసిపోలేదని, చాలా కాలం పాటు కొనసాగిందని ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సంచలన ప్రకటనచేసారు. ఆయన స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మే 10 నాటికి ఆపరేషన్ ముగిసిందని మీరు అనుకోవచ్చు. కానీ అది నిజం కాదు. ఆ తర్వాత కూడా ఇది చాలా కాలం పాటు కొనసాగింది. ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చింది. దీనికి మించి మరిన్ని వివరాలు ఇక్కడ పంచుకోవడం కష్టమని జనరల్ ద్వివేది వివరించారు. నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం ఇంకా అంతం కాలేదని, చొరబాట్ల ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయని ఆయన తెలిపారు. ఆపరేషన్ సిందూర్ ప్రభావంపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుంది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం ఆగిపోయిందా నాకైతే అలా అనిపించడం లేదు. ఎంతమంది ఉగ్రవాదులు హతమయ్యారో, ఎంతమంది తప్పించుకున్నారో మనందరికీ తెలుసని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ యుద్ధ వ్యూహాల్లో భాగంగా సైన్యంలో థియేటరైజేషన్ (త్రివిధ దళాల ఏకీకరణ) కచ్చితంగా జరిగి తీరుతుందని జనరల్ ద్వివేది స్పష్టం చేశారు. థియేటరైజేషన్ ఈరోజో, రేపో జరగడం ఖాయం. ఎంత సమయం పడుతుందన్నదే ప్రశ్న. ఆధునిక యుద్ధాల్లో సైన్యంతో పాటు సివిల్, సైబర్ వంటి ఎన్నో విభాగాలు పనిచేయాల్సి ఉంటుంది. వీటన్నింటినీ సమన్వయం చేయాలంటే ఏకీకృత కమాండ్ తప్పనిసరని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ప్రభుత్వం డ్రోన్లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడాన్ని ఆయన స్వాగతించారు. ఈ నిర్ణయం సైనిక ఆధునికీకరణకు ఎంతో దోహదపడుతుందని, దీనివల్ల పెద్ద ఎత్తున డ్రోన్లను కొనుగోలు చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.

ఈ సంస్కరణలతో డిఫెన్స్ కారిడార్లు బలపడతాయని, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్‌ఎంఈ), స్టార్టప్‌లకు ప్రోత్సాహం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ సింగ్ అమర్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌లో త్రివిధ దళాలు, ఇతర ఏజెన్సీల మధ్య అద్భుతమైన సమన్వయం కనిపించిందని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన యువ అధికారులకు పిలుపునిచ్చారు.

# దుర్గమ్మ ఆలయంలో కమిషనర్ ఆకస్మిక పర్యటన


హైకోర్టు న్యాయమూర్తి కి దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయంలో రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్ర మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ఆయన నూతన అన్నదాన భవనం, కనకదుర్గానగర్లోని రోడ్డు నిర్మాణం పరిశీలించి పనుల స్థితిగతులు తెలుసుకున్నారు. దసరా ఉత్సవాలకోసం త్వరితంగా ఈ పనులు పూర్తి చేయాలన్నారు. దుర్గమ్మవారి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ కార్యక్రమం పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం 5.55లకు శ్రీ కామథేను మాత ఆలయం వద్ద ప్రారంభిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారి ఆయం ఆదివారం చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 3.30 గంటలకు మూసివేసి, సోమవారం ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ పూర్తయిన తరువాత ఉదయం 8.30 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే దసరా ఉత్సవాలకోసం నూతనంగా నిర్మాణంలో వున్న పోటు భవనంలో దసరా ఉత్సవాల్లో అన్నప్రసాదాల తయారీ, లడ్డూ తయారీ చేయడానికి కావాల్సిన వంట ప్రారంభించేందుకు శనివారం పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ రెండు ప్రాంతాల్లో పూజలు నిర్వహించిన అనంతరం ఇఓ మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భక్తులకు నిరంతరం ప్రసాదాలు అందించడానికి ఈ రెండు ప్రాంగణాలు ఉపయోగపడతాయని, భక్తులకు సౌలభ్యం కోసం ఉచితంగా అల్పాహారం అన్నప్రసాదం, ఉచిత ప్రసాదాలు, మూలా నక్షత్రం, విజయదశమి రోజుల్లో చిన్న లడ్డూ పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. కార్యక్రమంలో స్థానాచార్య వి శివప్రసాద్ శర్మ, అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్ రంగారావు, ఆఈ కోటేశ్వరరావు, రాంబాబు, ఏఇఓలు శ్రీనివాస్, వెంకటరెడ్డి, రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలోని యాగశాలను, శివాలయం ప్రాంతంలో ఇఓ కెవి శీనా నాయక్ శనివారం పరిశీలించారు. అక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆలయ స్థానాచార్యులు వి శివప్రసాద్ శర్మ, దాత ఎస్ నరసింహారావు, ఇఇ కోటేశ్వరరావులతో పరిశీలించి వారి అభిప్రాయాలు తెలుసుకుని ఆ మేరకు ఆలయ మాస్టర్ ప్లాన్‌లో మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టటానికి చర్యలు నిర్ణయించారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులు రాబోయే దసరా ఉత్సవాల్లో ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా దర్శించుకోడానికి వీలుగా ఇఓ ఆదేశాల మేరకు శనివారం క్యూలైన్లలో మ్యాట్లు ఏర్పాటు చేశారు. దుర్గమ్మవారిని ఏపి హైకోర్టు న్యాయమూర్తి వై లక్ష్మణరావు దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోను ఇవో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# రైతులు వర్షపు నీటిని సంరక్షించుకోవాలి

## ఐఐటి ఇంజనీర్ చైతన్య

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** మానవ మనుగడకు నీటి సంరక్షణ ఎంతో అవసరమని తిరుపతి ఐఐటి ఇఇ చైతన్య అన్నారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ నేడు తమ బిడ్డలకు ఆస్తులకంటే నీటి నిల్వలు అవసరం గురించి వివరించాలని తెలిపారు.ఈ నేపథ్యంలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఐఐటి పరిధిలో కొలనులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. రాబోవు రో జుల్లో నీటి కై తిప్పలు పడే ప్రమాదం పొంచి ఉందని దానిని గుర్తించాలని ఆయన అభిప్రాయపడ్డారు. నేటి జీవన విధానంలో అన్నింటికంటే ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నది మంచినీరు అని వివరించారు.రానున్న రోజుల్లో మంచినీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందన్నారు.ఈ నేపథ్యంలో ప్రతిష్టాత్మకమైన ఐఐటి ఆవరణలో నీటి సంరక్షణకు స్థిరమైన అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను చైతన్య వివరించారు.నేడు వేగంగా నీటి అవరసరాలు పెరుగుతున్నాయన్నారు. నీటి కొరత సవాలుగా మారనుందన్నారు. సహజ భూభాగంలో నీటి పరిరక్షణకు ప్రత్యేక అవకాశాలను కల్పిస్తుందన్నారు. 70మీటర్ల ఎత్తులో 548 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాంపస్ పడమర వైపు కొండల నుంచి వచ్చే వర్షపు నీరు నిల్వకు ప్రత్యేకప్రణాళికలు రూపొందించినట్లు చైతన్య వివరించారు. ఇక్కడ నీటిని వృధా కాకుండా ప్రత్యేక స్పాన్స్ ద్వారా తూర్పు వైపున ఉన్న చెరువులకు మళ్ళించుటకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి ఐఐటి పరిసరాల్లో ప్రతి ఏడాది భారీ వర్షాలు కురుస్తున్నాయి. కానీ ఈ నీరు దిగువకు వెళుతున్నాయి.సముద్రం పాలౌతున్నట్లు గుర్తించి ఒరెండు కొత్త చెరువులను నిర్మించుటకు చర్యలు తీసుకుంటున్నామని చైతన్య వివరించారు. రూ.8.37 కోట్లు లీటర్ల నీటి అంచనాలతో చెరువులను నిర్మించి నీటిని నిల్వ చేయటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.దీని ముఖ్య ఉద్దేశ్యం పది ఎకరాల విస్తీర్ణంలో చెరువులను నిర్మించనున్నట్లు తెలిపారు.ఈనీటి నిల్వ చేయటానికి ప్రత్యేక బోట్లు ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడుకొనుటకు చర్యలు తీసుకుంటున్నామని చైతన్య తెలిపారు. ఇక్కడ పాండ్స్ ఏర్పాటుతో స్టోన్ మరియు ప్రాదేశిక వనరులను కాపాడితే భూగర్భ నిల్వలు పెరుగుతాయని చైతన్య వివరించారు. ఇక్కడున్న క్యాంపస్‌కు నీటిని అందించుటకు నిల్వ చేసుకొనుటకు స్కద విధానాన్ని ప్రవేశ పెట్టబోతున్నట్లు వివరించారు.దీనివల్ల ప్రతి చోట వినియోగమౌతున్న నీటి పరిమాణాన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చునన్నారు.లీకేజీలు తగ్గి నీటి వినియోగం మరింత సమర్థవంతంగా మారుతుందన్నారు.


తిరుపతి ఐఐటిలో నీటి నిల్వ పాండ్స్



## మెడికల్ కాలేజీలు ప్రైవేటు నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలి

### బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం

**పుంగనూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలని కూటమి తీసుకున్న నిర్ణయంపై బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ భగ్గుమన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, కానీ నిధులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. రాష్ట్రంలో తామే వైద్య విద్యను ప్రోత్సహిస్తున్నామని వైసిపి సొంత డబ్బా కొట్టుకుందే తప్ప నిధులను మంజూరు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కు చిత్తశుద్ధి ఉండి ఉంటే అధికారంలో ఉన్నప్పుడే నిధులను మంజూరు చేసి మెడికల్ కాలేజీల నిర్మాణాలను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. జగన్ అధికారంలోకి రాకముందు 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండగా ఆయన అధికారంలోకి వచ్చాక 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి పూనుకున్నారని, వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే అవి పూర్తి కాలేదన్నారు. చివరకు జగన్ హయాంలో ఆరోగ్య శ్రీ బిల్లులు కూడా పెండింగ్ లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటు పరం చేయడంతో పాటు ప్రజారోగ్యాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. జగన్ హయాంలో నిర్మించతలపెట్టిన 17 మెడికల్ కాలేజీల్లో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. వైద్య విద్యను ప్రైవేటు పరం చేస్తే ఫీజులు గణనీయంగా పెరుగుతుయాన్నారు. ప్రైవేటు సంస్థలు లాభాపేక్షతో పనిచేస్తాయన్నారు. దీని వల్ల నిరుపేద విద్యార్థులకు అవకాశాలు తగ్గుతాయని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రం నుంచి చాలా మండి నిరుపేద విద్యార్థులు నీట్ లో సీట్లు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకప్పుడు 2,360 సీట్లు ఉంటే ఈ కొత్త కాలేజీల వల్ల ఆ సంఖ్య 4910 కి పెరుగుతుందని దానివల్ల మరో 2500 విద్యార్థులకు మేలు జరుగుతుందున్నారు. అయితే మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు ఇవ్వడం వల్ల చాలా మంది విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు.

# రైల్వే స్టేషన్లలో పోలీసుల తనిఖీలు

## - 17.6 కిలోల గంజాయి పట్టివేత



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు రైల్వే సబ్ డివిజన్ పరిధిలోని చీరాల, ఒంగోలు, నెల్లూరు రైల్వే స్టేషన్లలో రైల్వే పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రైళ్లలో ప్రయాణిస్తూ గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 17.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలకు సంబంధించిన వివరాలను నెల్లూరు రైల్వే డిఎస్పి మురళీకృష్ణ శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి తదితర మత్తు పదార్థాలను రైళ్లలో రవాణా చేసే వారిపై రైల్వే పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లాకు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్లో అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండడంతో నెల్లూరు రైల్వే సీఐ సుధాకర్ రావు తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఆరు కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఒంగోలు రైల్వే స్టేషన్ లో పూరి తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న చెన్నై సాలిగ్రామ్ ప్రాంతానికి చెందిన ప్రేమ్ చంద్, అదే ప్రాంతానికి చెందిన మనీ దూబేలను అదుపులోనికి తీసుకుని విచారించగా, వారి వద్ద 7.6 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా చీరాల రైల్వే స్టేషన్లో చేపట్టిన తనిఖీల్లో కేరళ రాష్ట్రం అలపుజ ప్రాంతానికి చెందిన పి ఇబ్రహీం అనే వ్యక్తిని లోకి తీసుకొని అతని వద్ద నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వెరసి మొత్తం నలుగురు నిందితుల నుండి 17.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలు తరచూ కొనసాగుతూనే ఉంటాయని, గంజేయిని అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి పేర్కొన్నారు.

# 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం..

**అనంతపురం ,సెప్టెంబర్ 6:(ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 10వ తేదీన అనంతపురం పర్యటనలో భాగంగా విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక జిఎంఆర్ ఇంద్రప్రస్థ శ్రీనగర్ కాలనీ వైపు ఉన్న ప్రాంతంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం రాష్ట్రస్థాయి సభ కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పనులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, వెనుకబడిన వర్గాల సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్ సవిత, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా. పి నారాయణ , ఎక్సైజ్ మరియు గనుల శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు సంయుక్తంగా సభా వేదిక ఏర్పాటు, ఇతర పనులను పరిశీలించారు. అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ,హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ , అహుడా చైర్మెన్ వరుణ్, రాష్ట్ర నాయకులు కే. రవీంద్ర(నాని), కిలారి రాజేష్, చిలక మధుసూదన్ రెడ్డి జనసేన జిల్లా అధ్యక్షులు సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకండ్ల రాజేష్, రాష్ట్ర మీడియా ప్రతినిధి బి. వి . వెంకట రాముడు తో పాటు పలువురు కూటమి ముఖ్య నాయకులతో కలిసి సమీక్షించి మాట్లాడుతూ సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయంతోకార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు.

# వాసవీ వృద్ధాప్య పింఛన్ పంపిణీ

**విజయవాడ,సెప్టెంబరు6ప్రభాతవార్తప్రతినిధి:**ఆర్య వైశ్య సంఘం(నందిగామ) వారి ఆధ్వర్యంలో, కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో వాసవీ వృథ్యాప్య పెన్షన్స్" పంపిణీ కార్యక్రమం ఈరోజు జరిగింది. స్దానికంగా. జిల్లా,రాష్ట్రీయంగా పేదలను గుర్తించి వారి కొన్నేళ్ళు వాసవి పెన్షన్లను ప్రతి నెల ఆర్యవైశ్యసంఘం అందిస్తోంది.ఆర్థికంగా చితికిపోయిన ఆర్యవైశ్యపెద్దలకు ఈ కార్యక్రమ కొంత వరకు సహకరిస్తోంది. సెప్టెంబరు నెలకుగాను ఒక్కో కుటుంబానికి 500:00 చొప్పున 10 నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు రూ 500000 పంపిణీ ఆర్యవైశ్యసంఘం అందజేసింది.కార్యక్రమానికి స్దానికులు, విశ్రాంత ఉద్యోగస్తులు, ఆథ్యాత్మిక సేవకులు కొత్తా భాను ప్రసాద్ ధర్మపత్ని గిరిజ,వారి అల్లుడు కుమార్తెలు కాకరపర్తి మధుకర్, రేవతి మనుమరాలు మనవడులసౌజన్యంతో.పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ మారం అమరయ్య పాల్గొన్నారు.

# టిటిడి ఉద్యోగుల ఇళ్లస్థలాల కాలనీలనుఅభివృద్ధి చేయండి

## - టిటిడి చైర్మన్ నాయుడుకు ఉద్యోగుల జెఎసి వినతి



**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు తిరుపతి జిల్లా వడమాలపేటమండలం పాదిరేడు సమీపంలో కేటాయించిన ఇంటిస్థలాల కాలనీల్లో కనీస వసతులు కల్పించాలని, అభివృద్ధి పనులు చేపట్టాలని ఉద్యోగుల జెఎసి నాయకులు కోరారు. ఇంటిస్థలాలకు సంబంధించి 3లక్షల రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. అయితే అక్కడ అందుకు సంబంధించి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వాటర్,ఎలక్ట్రిసిటీ,తుడ అనుమతులు తెప్పించి అభివృద్ధి పనులు చేయాలని జెఏసి విన్నవించింది. టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడును తిరుమలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో టిటిడి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు గోల్కొండ వెంకటేశం,జి.వెంకటరమణారెడ్డి, జె.భాస్కర్, ఎం.ప్రసాదరావు, ఎ.వాసు, కె.ఇందిర,మహేశ్, కృష్ణమూర్తి,నీమియానాయక్, సురేశ్ తదితరులు కలిశారు. టిటిడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. టిటిడి ఆధ్వర్యంలోని దేశంలోని పలు ప్రాంతాల్లో నిర్మితమవుతున్న ఆలయాల నిర్వహణకోసం ప్రత్యేక అధికారులను నియామకం కోసం నోటిఫికేషన్ జారీచేయడాన్ని ఉద్యోగులు చైర్మన్‌తో చర్చించారు. టిటిడిలో శాశ్వత ఉద్యోగాల నియామకాల కోసం ప్రభుత్వంనుండి అనుమతితీసుకుని భర్తీచేయాలని కోరారు. పల్లంలో ఇచ్చిన 350 ఎకరాల స్థలం విశ్రాంత ఉద్యోగులకు, ఉద్యోగులకు కేటాయింపులు ప్రొసీడింగ్స్ ఇచ్చారని, ఉద్యోగులకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరారు. మిగిలిన ఉద్యోగులకు ఇంటిస్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పిలిగ్రిమ్ కాంపన్జేషన్ అలవెన్స్ పెంచాలని వినతిపత్రం అందించారు.

# 9న డా. ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం


డా. ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్, రాధికారెడ్డి తదితరులు

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 27వ మరియు 28 వ స్నాతకోత్సవం సెప్టెంబర్ 9 వ తేదీన నిర్వహించడం జరుగుతుందని విశ్వవిద్యాలయ విసి డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలియజేశారు. శనివారం డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కోవిడ్ వల్ల 2021 వ బ్యాచ్ కి చెందిన 27 వ, 2022 వ బ్యాచ్ కి చెందిన 28 వ స్నాతకోత్సవం నిర్వహించలేదన్నారు. సెప్టెంబర్ 9 వ తేదీ న తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో ఉదయం 11.30 నిమిషాలకు 27 వ మరియు 28 వ స్నాతకోత్సవాలు రాష్ట్ర గవర్నర్ విశ్వ విద్యాలయ కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. యూనివర్శిటీ ప్రధానం చేసే గౌరవ డాక్టరేట్ ) కోసం ముగ్గురు పేర్లతో గవర్నర్ కు పంపించగా డిల్లీలోని నేషనల్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చీఫ్ కార్డియాక్ సర్జన్ డా. ఓపీ యాదవ కు గౌరవ డాక్టరేట్ డిగ్రీ కి ఎంపిక చేశారన్నారు. 27 వ స్నాతకోత్సవానికి 53 మంది విద్యార్థులకు, 28 వ స్నాతకోత్సవానికి 67 మంది విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందించను న్నార న్నారు. వచ్చే ఏడాది నుంచి రెగ్యులర్ గా స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనివర్శిటీలో రీసెర్చ్ యాక్టివిటీస్ కొరకు 75 లక్షల గ్రాంట్ ఇవ్వటం జరిగిందన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ 2021, 2022 సంవత్సరాలకు సంబంధించిన 27 వ, 28 వ స్నాతకోత్సవాలను ఒకేసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. 21 వ స్నాతకోత్సవానికి సంబంధించి 53 మంది విద్యార్థులకు 72 మెడల్స్ ( 55 గోల్డ్, 17 సిల్వర్), 18 క్యాష్ ప్రైజ్ లు, 28 వ స్నాతకోత్సవానికి సంబంధించి 67 మంది విద్యార్థులకు 84 మెడల్స్ ( 60 గోల్డ్, 24 సిల్వర్), 20 క్యాష్ ప్రైజ్ లు అందించనున్నారన్నారు. పీహెచ్ డీ పూర్తి చేసిన 5 మందికి పీహెచ్ డీ పట్టాలు, సూపర్ స్పెషాలిటీ లో 1 కి డిగ్రీ అందించనున్నారు. మెడల్స్ వచ్చిన వారు స్నాతకోత్సవానికి వచ్చి తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్. సూర్యప్రభ, జాయింట్ రిజిస్ట్రార్ (అకడమిక్) కే. నీలిమ, డిప్యూటీ రిజిస్ట్రార్ కే. సుసన్న రామర్స్ , ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ ఎమ్.వీ. అక్కి రాజు లు పాల్గొన్నారు.

# కాణిపాకంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి అలయంలో శనివారం కూడా భక్తుల రద్దీ కొనసాగింది. రోజురోజుకూ భక్తుల రద్దీ పెరుగుతుండడంతో కాణిపాకం ఆలయ భక్తజన సంద్రంగా తయారైంది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు,వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది.ఈమేరకు శనివారం వారంతపు రోజు కావడంతో పాటు దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుండడంతో కాణిపాకం ఆలయ దర్శనార్థం భక్తులు వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరువణ్ణామలై పౌర్ణమి సందర్భంగా వెళ్ళే భక్తులతో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. రద్దీ కారణంగా ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల

# విద్యావేత్తయర్రంరెడ్డి విష్ణు వర్ధనరావుకు గౌరవ డాక్టరేట్




**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** సహకార,గ్రామీణ రంగంలో విశిష్ట సేవలు అందించిన ఎన్టీఆర్ జిల్లా వెల్లంకి గ్రామనివాశితుడు విద్యావేత్తకు యర్రంరెడ్డి విష్ణు వర్ధనరావుకు గౌరవ డాక్టరేట్ లభించింది.ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. బ్యాంకింగ్ అండ్ సర్వీసెస్ మీద ఆయన సమర్పించిన సిద్ధాంత గ్రంధానికిగాను సిడార్ బ్రూక్ విశ్వవిద్యాలయం(యుఎస్ఏ) పీహెచ్‌డిని ప్రధానం చేసింది. సహకార రంగంలోయర్రంరెడ్డి విష్ణు వర్ధనరావుకు పలు పురస్కారాలు లభించాయి.విష్ణువర్ధన్‌రావుకు డాక్టరేట్ రావడం పట్ల మాజీ మంత్రి దేవినేని ఉమా,ఎంఎల్ తంగిరాల సౌమ్య అభినందనలు తెలిపారు.

# ఆర్టీసి ఉద్యోగులు సమైక్యంగా పోరాడాలి

## - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ ను రాష్ట్రానికి తీసుకొచ్చి మన సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పిస్తానని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ తెలిపారు. శనివారం స్వాతంత్ర్య సమరయోధుల భవన్ లో ఏర్పాటు చేసిన ఏపీపీటీడీ మరియు ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులను బాగు చేసే ఉద్యోగులుగా ఎస్సీ, ఎస్టీ లు ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాని వాస్తవ జీవితంలో వచ్చేటప్పటికి వారిని తోటి ఉద్యోగులతోపాటు ఉన్నతాధికారులు ఎన్నో ఇబ్బందులు పెట్టడం సోచనీయమన్నారు. స్వాతంత్రం వచ్చి 79 ఏళ్ల అవుతున్నా ఇంకా ఎస్సీ, ఎస్టీ లను అంటరానివారిగానే చూస్తున్నారన్నారు. ఈ పరిస్థితులు మారాలంటే మనం పోరాటాలు చేయకతప్పదన్నారు. డాక్టర్ అంబేద్కర్ వారసులుగా మనం ఆయన చూపిన బాటలో పయనించక తప్పదన్నారు. అప్పట్లో ఆయన ఒక్కడే మన జాతి కోసం పోరాడారని, ఇప్పుడు ఎంతోమంది చదువుకున్న వాళ్లు ఉన్నా పోరాడే తత్వం కొరవడిందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ ఏవీ రాజు మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యతతో ముందుకు వెళ్లాలన్నారు. ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు. ఎవ్వరికి ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఉద్యోగులకు అందుబాటులో ఎల్లవేళలా ఉంటామన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ఆర్టీసీ లో కల్పించిన గ్రీవెన్స్ జాయింట్ మీటింగ్ సర్క్యులర్ నెం. టీడీ 24/2006 ను తక్షణం అమలు చేయాలన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తురుకపాలెం మరణాలు

## - మాజీ మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ, సెప్టెంబరు6, ప్రభాతవార్తప్రతి నిధి:**ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తురకపాలెంలో మరణాలు జరిగాయని, కనీసం రక్షిత మంచినీటిని కూడా అందించలేదని అసమర్థతతో కూటమి ప్రభుత్వం ఉందని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అంబటి మాట్లాడుతూ, తురకపాలెంలో పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని కోరారు. ఇంటింటికీ ఉచితంగా మినరల్ వాటర్ సరఫరా చేయాలని, జిజిహెచ్‌లో స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రత్యేకవార్డు ఏర్పాటు చేయాలని కోరారు. మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలన్నారు. సుదీర్ఘ పాలనా అనుభవం ఉన్న చంద్రబాబునాయుడికి ప్రజల ప్రాణాలు లెక్కలేకుండా పోయాయా అని ప్రశ్నించారు. వర్షాలతో నిండిన సంజీవయ్య గుంటలో నీటిని ట్యాంకు ద్వారా సరఫరా చేశారని, అలా ఎందుకు చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. గ్రామంలో నీరు దొరకడం లేదని, ఐదు మద్యం బెల్టు షాపులు ఉన్నాయని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు. చనిపోయిన వారందరూ జ్వరంబారినపడి అకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యంపాలై ఆయాసం, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో చనిపోతున్నారని వివరించారు. తనపై కావాలనే ప్రభుత్వం కేసులు బనాయిస్తోందని, వాటికి భయపడే ప్రసక్తే లేద ని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అన్నిటికీ సిద్ధపడే రాజకీయాల్లోకి వచ్చామని, దేన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని అన్నారు.

# గణేశ్ దీక్ష ఇరుముడులు సమర్పణ

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** గణేష్‌దీక్ష మాలధారణ చేపట్టిన భక్తులు శనివారం కాణిపాకంలో ఇరుముడులను సమర్పించారు. కాణిపాకం దేవస్థానంలో గత కొన్నేళ్ళుగా గణేష్‌దీక్షా మాలధారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం విధితమే.

ఈమేరకు ఆలయ పరిసర గ్రామాలకు చెందిన భక్తులే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా గణేష్‌దీక్ష మాలధారణ చేపట్టిన భక్తులు ఇరుముడులను సమర్పిస్తుంటారు,

ఈమేరకు కాకినాడ జిల్లా తుని నుండి 30 మంది గణేష్‌దీక్ష చేపట్టిన భక్తులు దీక్ష పూర్తి చేసుకుని కాణిపాకం చేరుకుని ఆలయంలో స్వామివారికి ఇరుముడులను సమర్పించారు. వీరు ఆలయానికి చేరుకుని స్వామివారి దర్శనానంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన గణేష్‌దీక్షా మందిరంలో ఇరుముడులను సమర్పించారు.

వీరికి ఆలయం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.



# మహేశ్‌కుమార్‌ను అభినందించిన రేవంత్‌రెడ్డి

## సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన పిసిసి ప్రెసిడెంట్

**హైదరాబాద్, సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీని సంస్థాగతం అభివృద్ధిచేయడంతో పాటు ప్రభుత్వానికి పార్టీకి అనుసంధానకర్తగా టిపిసిసి ప్రసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్ పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. శనివారం మహేష్ కుమార్ గౌడ్ టిపిసిసి అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటికి వెళ్ళి మర్యాద పూర్వకంగా కలిశారు.పిసిసి చీఫ్‌ను సిఎం శాలువా కప్పి అభినం దించారు. స్థానిక సంస్థల ఎన్నికలు,బిసి రిజర్వేషన్‌తోపాటు,రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది.

కామారెడ్డి జిల్లాలో ఈనెల 15న తలపెట్టిన భారీ బహిరంగ సభ పైకూడా సమాలోచనలు చేశారని కాంగ్రెస్‌వర్గాలు వివరించాయి. రానున్న పదిరోజుల్లో గ్రామ,మండల జిల్లా కమిటీలు ప్రకటించబోతుండటంతో అన్ని కమిటీల కూర్పు విధివిధానాలపై కూడా వారిరువు చర్చించారు.

టిపిసిసి సంస్థాగత నిర్మాణం కానప్పటికి పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌తో చేసిన పాదయాత్ర అంశాలను,జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉత్సాహం చూపే ఔత్సాహికుల సంఖ్య పెరుగుతుండటంతో వాటిపై కూడా వారిరువురు? చర్చించినట్లు తెలిసింది.

### నామినేటెడ్ పదవులు ఇవ్వండి: మాజీ ఎంపి విహెచ్

తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా ఏడాది పూర్తి చేసుకున్న బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌కు సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి వి.హనుమంతరావు అభినం దించారు. రానున్న రోజులో మహేశ్‌గౌడ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం కావాలని, అందుకోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుంది అని వి.హెచ్. హామి ఇచ్చారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటం చేసిన కార్యకర్తలకు రానున్న రోజుల్లో వివిధ పార్టీ మరియు నామినేటెడ్ పదవిలో తగ్గిన గుర్తింపును ఇవ్వాలని సూచించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయాలనే లక్ష్యంతో పూనుకోవాలని అన్నారు.

### ప్రతికార్యకర్తకు భరోసా ఇచ్చిన మహేశ్ కుమార్‌గౌడ్: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

"పిసిసి అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్‌గౌడ్ పార్టీ సంస్థాగత బలోపేతానికి చేపట్టిన చర్యలు ప్రతి కార్యకర్తకు భరోసాను పెంపొందించేలా చేశాయని పాదయాత్ర నుంచి మొదలుకొని ప్రజాసమస్యల దాక ప్రతి ఉద్య మంలో మీరు పోరాట పటిమ కనబరిచిన తీరు కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా ఉందని ఆయన మహేశ్‌కుమార్‌ను అభినందించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నాయకత్వంలో మీ మార్గదర్శకంలో కాంగ్రెస్‌పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఎక్స్ వేదికపై ట్వీట్ చేస్తూ అభినందించారు.

# జాతీయ చిహ్నాన్ని దుర్వినియోగపరచిన బిజెపి

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** జాతీయ చిహ్నాన్ని భారతీయ జనతా పార్టీ(బిజెపి) దుర్వినియోగం చేస్తోందని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. హజ్రత్‌బాల్ మం దిరంలో బిజెపి.. జాతీయ చిహ్నాన్ని దుర్వినియోగం చేయడాన్ని సిపిఐ ఖండిస్తుందన్నారు. బిజెపి తనరాజకీయ లాభం కోసం జాతీయ చిహ్నాలను దుర్వినియోగం చేయడానికి బిజెపి చేసిన ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జమ్మూ అండ్‌కాశ్మీర్ వక్ఫ్ బోర్డు ఛైర్‌పర్సన్, బిజెపి నాయకురాలు డాక్టర్ దరక్షన్ అంద్రాబి ఇటీవల హజ్రత్‌బాల్ మందిరంలో ఒక ఫలకాన్ని ప్రారంభించారని.. ఆ ఫలకంపై భారత జాతీయ చిహ్నంతో పాటు ఆమె పేరు కూడా ఉందని నారాయణ అన్నారు. జాతీయ చిహ్నాల ముసుగులో బిజెపి పక్షపాత ప్రచారాన్ని ప్రదర్శించడానికి పవిత్ర మత స్థలాన్ని ఉద్దేశపూర్వకంగా రాజకీయంగా ఉపయోగించే చర్యగా అభివర్ణించారు. జాతీయ చిహ్నం గణతంత్రం యొక్క సామూహిక గౌరవాన్ని సూచిస్తుందని.. దానిని వ్యక్తిగత కీర్తింపు రాజకీయ తారుమారు సాధనంగా ఎప్పటికీ తగ్గించకూడదన్నారు. ఇటువంటి చర్యను వ్యతి రేకించిన వారిని బిజెపి నాయకత్వం 'ఉగ్రవాదులు'గా ముద్ర వేస్తుందని, ప్రజాస్వామ్య అసమ్మతిని నేరంగా పరిగణించి, ప్రజల నిరసన హక్కును నిశ్శబ్దం చేసే ప్రయత్నాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# తొలగించిన జెఎంఇటిల పునర్నియామకం

## సింగరేణి ఉత్తర్వులు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్‌లో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) పనిచేస్తున్న పలువురిని తొలగించిన యాజమాన్యం తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టింది. వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది జేఎంఈటీ ఉద్యోగులను పునర్ని యామకం చేస్తూ సింగరేణి యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో వీరంతా విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వంటి కారణాలతో విధుల నుంచి తొలగించడం జరిగింది. అయితే వీరిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై ఇటీవల డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘంకు మధ్య త్రైపా క్షిక ఒప్పందం జరిగింది.ఈ నేపథ్యంలో వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా యాజమాన్యం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ వివరాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు తదితర వాటిని సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరవ్వాలి. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు. ఇక తిరిగి ఉద్యోగంలో చేరిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలు తమ తొలి ఏడాది తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాల్సి ఉంటుంది.

# కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో అధికారులకు లోకాయుక్త నోటీసు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు (కేటీపీపీ) భూసేకరణలో అవకతవకలు జరిగాయని నిర్వాసితులు చేసిన ఫిర్యాదుపై లోకాయుక్త విచారణ చేపట్టింది. ఈ విషయంపై బాధితులు గత నెల 4న లోకాయక్తను ఆశ్రయించగా కేసు నమోదు చేసిన సంస్థ వివరణ ఇవ్వాలని తాజాగా అధికారులకు నోటీసు జారీ చేసింది. ఇందులో తెలంగాణ జెన్కో మాజీ సీఎండీ, ప్రస్తుత కలెక్టర్, జెన్‌కో సివిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మాజీ, ప్రస్తుత చీఫ్ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు. భూపాలపల్లి సమీపంలోని చెల్పూర్ రెవెన్యూలో కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు రెండో దశ నిర్మాణం కోసం 2019లో సర్కారు నోటిఫికేషన్ జారీ చేసింది.

2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇస్తామని చెప్పిన అధికారులు ఆ తర్వాత తమకు చెప్పకుండానే 2017 తెలంగాణ భూసేకరణ చట్టాన్ని అనుసరించి స్థలాల సేకరణకు అంగీకరిస్తున్నట్టు తమ నుంచి సంతకాలు తీసుకున్నారని దుబ్బపల్లి గ్రామస్థులు చెబుతున్నారు. ప్రాథమిక ప్రకటనలో ఇచ్చిన బాధితుల పేర్లను డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో ప్రకటించినప్పటికీ అవార్డుల జారీలో చాలామంది పేర్లను తొలగించారని విమర్శలు ఉన్నాయి. 2017 చట్టం ప్రకారం ప్రకటించిన అవార్డులో పునరావాసానికి సంబంధించి ఎలాంటి ప్రస్తావన లేకపోవడంతో బాధితులు అధికారుల తీరుపై భగ్గుమంటున్నారు. పరిహారం విషయంలోనూ సంప్రదింపుల సందర్భంగా నిర్ణయించిన మొత్తాన్ని కాకుండా అవార్డు తగ్గించి ప్రకటించడం పట్ల మండిపడుతున్నారు. ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ జాబితాలో మైనర్లను చేర్చాల్సి ఉన్నా.. వారి ప్రస్తావనే లేదని బాధితులు ఆరోపిస్తూ లోకాయుక్తను ఆశ్రయించారు.

# నెరవేరిన పేదల సొంతింటి కల



సమావేశంలో మాట్లాడుతున్న గృహనిర్మాణ, ప్రచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మంత్రులు పొంగులేటి, జూపల్లి, వాకిటి శ్రీహరి

**నందిగామ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ప్రజలు ఇచ్చిన శక్తి సామర్థ్యాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు.. విధ్వంసం నుండి వికా సం వైపు నడిపిస్తున్నామని గృహ నిర్మాణ రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలు స్పష్టం చేశారు. నందిగామ మం డలం అప్పారెడ్డి గూడలో శనివారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్య క్రమాలను ప్రారం భించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు దుస్తులు పెట్టి వారితో ముఖాముఖి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకు పోయిన పేదవారికి సన్న బియ్యం ఇచ్చామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మూడు విడతలుగా ఇస్తామన్నారు. పట్టుదల, కార్యదర్శతకు కష్టపడి పని చేసే మంచి నాయకుడు వీర్లపల్లి శంకర్ దొరకడం అదృష్టంగా భావించాలన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ కుటుంబ పాలనలో రాష్ట్రం ఆగం, ఆగం చేశారనీ, కాళేశ్వరం పేరుతో కమిషన్లు కాజేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఆగం చేశారని, ప్రజాస్వామ్యాన్ని పాతర వేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి శ్రీరామరక్ష అని అన్నారు. రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిట శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదల కోసం సన్న బియ్యం పంపిణీ విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్ర రెడ్డి, ఎమ్మార్వో సైదులు, ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ నాయక్, మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్‌గౌడ్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా బిజినెస్ అవార్డ్స్-2025లో డాక్టర్ సింధూర నారాయణకు అరుదైన గౌరవం!

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** విద్యారంగంలో అసాధారణ కృషి, సమర్థ నాయకత్వానికిగాను నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి. సింధూర నారాయణ దుబాయ్‌లో అంగరంగ వైభవంగా జరిగిన ప్రతిష్టాత్మక సౌత్ ఇండియా బిజినెస్ అవార్డు(ఎస్ఐబిఏ)-2025ను అందుకున్నారు.



సంస్థ ప్రతినిధులు డాక్టర్ పి. సింధూర నారా యణను అవార్డుతో సత్కరించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి వేర్వేరు రంగాల్లో రాణిస్తున్న ప్రభావశీల వ్యక్తులను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. డాక్టర్ పి. సింధూర నారాయణ నాయకత్వంలో నారా యణ విద్యాసంస్థ భారత దేశంలోనే కాకుండా, ఆసియాలోనే అతిపెద్ద విద్యాసంస్థల్లో ఒకటిగా ఎదిగిందని నిర్వాహకులు ప్రశంసించారు. విద్యా ర్థుల, తల్లిదండ్రుల ప్రయోజనాలను కాపాడటంలో ముందుంటూ విద్యారంగంలో విశ్వసనీయతకు చిరునామాగా నిలవటంలో ఆమె కృషిని కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ కార్మికశాఖ మంత్రి వివేక్, సినీ తారలు శ్రియాశరణ్, మంచు లక్ష్మి ్మ పాల్గొన్నారు. పదేళ్లకు పైగా దక్షి ణ భారత సినీ రంగంలోని ప్రముఖులను, అగ్రగాములను గౌరవిస్తున్న సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (ఎస్ఐఐఎంఏ) వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఎస్ఐబిఏ వ్యాపార రంగానికి విస్తరించింది. దక్షి ణ భారత వ్యాపార రంగంలో ఉన్నత విలువలు, నూతన ఆవిష్కరణలను గుర్తించి ప్రోత్సహించేందుకు సౌత్ ఇండియా బిజినెస్ ఆవార్డ్స్ (ఎస్ఐబిఏ)ను నెలకొల్పగా, ఈ ఆవార్డులు ఆర్థికాభివృద్ధి, పురోగతికి విశిష్టమైన కృషి చేసిన పారిశ్రామికవేత్తలు, సంస్థలు, వ్యాపార దక్షత గల నాయకులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు నడుంకట్టింది. అవార్డును స్వీకరిస్తూ డాక్టర్ పి. సింధూర నారాయణ మాట్లాడుతూ "ఒక వ్యాపారవేత్తగా, ముందు ఉత్పత్తి తయారు చేసి దానికి మార్కెట్ వెతకడం కంటే, ఉన్న సమస్యలకు పరిష్కారాలను వెతకటం ముఖ్యం అని నేను నమ్ముతాను. నిజమైన పురోగతి అనేది అర్థవంతమైన, ప్రయోజనకరమైన పరిష్కారాల ద్వారా వస్తుంది. నారాయణ విద్యాసంస్థల్లో, ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధి సాధించే విధంగా, విద్యార్థులు, తల్లిదండ్రుల అవసరాలకు తగినట్లుగా నేరుగా స్పందించే విధంగా ఫ్రేమ్ వర్క్, పాఠ్యప్రణాళికలను రూపొందించామన్నారు. దీంతో విద్య ఎల్లప్పుడూ ప్రామాణికంగా, ప్రభావ వంతంగా, భవిష్యత్తుకు అనుగుణంగా ఉంటుంది. '46 ఏళ్ల వారసత్వంతో, నారాయణ విద్యాసంస్థలు ఆసియాలో అతి పెద్ద విద్యాసంస్థలలో ఒకటిగా ఎదిగింది. 900కి పైగా పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లలో 6 లక్షలకు పైగా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతోంది. 'మీ కలలే, మా కలలు' అనే నినాదాన్ని నిజం చేస్తూ, నారాయణ నాణ్యమైన విద్యను అంది స్తూ, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను

# కృషి విజ్ఞాన కేంద్రానికి నాలుగు అవార్డులు

## రైతులకు అందుబాటులో సాంకేతికత
## కేంద్రం ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)కు నాలు గు అవార్డులు లభించాయి. తమిళనాడులోని వెల్లూరులో మూడు రోజుల పాటు జరిగిన అటారి జోన్-10 పరిధిలోని 72 కృషి విజ్ఞాన కేంద్రాల వార్షిక జోనల్ వర్క్‌షాప్ ముగిసింది. ఈ సంద ర్భంగా ప్రతి యేడాది జరిగే ఈ సమావేశంలో కృషి విజ్ఞాన కేంద్రాల పనితీరు సమీక్ష నిర్వహించి అవార్డులు ప్రశంస పత్రాలను అందచేశారు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు చెందిన డీడీఎస్ కృషి విజ్ఞాన కేంద్రం నాలుగు విభాగాల్లో అవార్డులు సాధించింది.

స్థాని క డీడీఎస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్ర వేత్త డాక్టర్ సి. వరప్రసాద్ వెల్లూరులో ఈ అవార్డులు, ప్రశంస పత్రాలను అందుకున్నారు. మట్టి ఆరోగ్య కార్డులు, మట్టిశాస్త్రంపై ఆధారపడి సమగ్ర పోషక పదా ర్థాల నిర్వ హణను ప్రోత్స హించడంలో విశిష్ట ప్రతిభ కనబర్చినందుకు ప్రత్యేక అభినందన పత్రాన్ని ఈ కృషి విజ్ఞాన కేంద్రం అందుకుంది.

ఉత్తమ విజయగాథల విభాగంలో రెండో స్థానం, ఉత్తమ బాక్స్ ఐటెమ్స్ కంటెంట్ విభాగంలో రెండో స్థానం, అత్యధిక భూమి ఆరోగ్య కార్డులు జారీ చేసిన విభాగంలో మూడో స్థానం లభించింది. 2024 సంవత్సరంలో ఇక్కడి కృషి విజ్ఞాన కేంద్రంలో అధికారులు సుమారు 2 వేల మట్టిసాంపిళ్లను విశ్లేషించి, రైతులకు ఉచితంగా మట్టి ఆరోగ్య కార్డులు అందజేశారు. ఈ నేపథ్యంలో శాస్త్రవేత్తల సహాయ సహకారాలతో సాధించిన విజయాలతో ఈ కృషి విజ్ఞాన కేంద్రం జాతీయ వేదికపై మరోసారి తన ప్రతిభను చాటుకుంది.

ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడం తో బాధ్యత మరింత పెరిగిందన్నారు. రైతులకు శాస్త్రీయ, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, దిగుబడులు సాధించేందుకు అవలంబించే విధానాల నిమిత్తం తమ కేంద్రం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.



మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సతీమణికి 'పివి మెమోరియల్ పురస్కారం' ప్రదానం చేస్తున్న ప్రముఖులు

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు పివి స్మారక పురస్కారం

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఆర్థిక శాస్త్రంలో భారతదేశానికి విశిష్ట సేవలు అందించిన పద్మవిభూషణ్ డా.మన్మోహన్ సింగ్‌కు 2025 సంవ త్సరానికి 'పివి మెమోరియల్ పురస్కారాన్ని' పివి మెమోరియల్ ఫౌండేషన్ ప్రక టించింది. ఈ మేరకు శనివారం ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో ఈ పురస్కారాన్ని మన్మోహన్‌సింగ్ సతీమణి గురు శరణ్‌కౌర్‌కు ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు, ప్రముఖ పాత్రి కేయులు కె.రామ చంద్రమూర్తి, గౌరవ సలహాదారులు డా.జయప్రకాశ్‌నారాయణ, పోలా విజయ్‌బాబు, ప్రధాన కార్యదర్శి మాధంశెట్టి అనిల్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా పివి మెమోరియల్ ఫౌండేషన్‌కు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఛైర్ పర్సన్ సోనియాగాంధీ అభినందనలు తెలియజేశారు. గాంధీ సిద్ధాంతాలను అమలుచేస్తున్న సబర్మతి హరిజన ఆశ్రమ్ మేనేజింగ్ ట్రస్టీ ఈశ్వరీబాయి పటేల్, దాతృత్వ సేవలకు గాను పద్మవిభూషణ్ రతన్‌నావల్ టాటాకు, విశ్వశాంతి స్థాపనకు చేసిన సేవలకు గాను దలైలామాకు, పద్మవిభూషణ్ ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఇప్పటి వరకు పివి మెమోరియల్ పురస్కారాలను పివి ఫౌండేషన్ అందజేసింది.

## ఐదు నెలల్లో రైల్వేశాఖకు రూ.8,593 కోట్ల ఆదాయం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** దక్షి ణ మధ్య రైల్వే ఆదాయం ఐదు నెలల కాలంలో రికార్డు సృష్టించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో అత్యధిక స్థూల మూల ఆదాయం రూ.8,593 కోట్లను నమోదు చేసి రికార్డు సృష్టించింది. గత సంవత్సరం ఇదే కాలంలో సాధించిన రూ.8,457 కోట్ల కంటే ఇది ఎక్కువ. ఈ వృద్ధికి ప్రధానంగా సరుకు రవాణా కారణంగా మారినట్లు తెలుస్తోంది. ఈ జోన్ 60.4 మిలియన్ టన్నుల సరుకును రవాణా చేసింది. రూ.5,634 కోట్ల సరుకు రవాణా ఆదాయాన్ని ఆర్జించింది. ఇది అత్యుత్తమ పనితీరును సూచిస్తుంది. గత సంవత్సరం లోడింగ్ 56.6 మిలియన్ టన్నులతో పోలిస్తే ఇది 6.7 శాతం పెరుగుదలను చూపిస్తుంది. ప్రయాణికుల రద్దీ కూడా రికార్డు వృద్ధిని సాధించింది. ఏప్రిల్, ఆగస్టు 2025 మధ్య దక్షి ణ మధ్య రైల్వే ప్రయాణికుల ఆదాయంలో రూ.2,500 కోట్లు ఆర్జించింది. ఇది గత సంవత్సరం రూ. 2,445 కోట్లతో పోలిస్తే 2.2 శాతం పెరుగుదల. ఈ కాలంలో 119 మిలి యన్ల ప్రయాణికులను తీసుకెళ్లింది. బొగ్గు (28.5 మెట్రిక్ టన్నులు), సిమెం ట్ (15.7 మెట్రిక్ టన్నులు), ఇనుప ఖనిజం (3.6 మెట్రిక్ టన్నులు), ఎరు వులు (3.0 మెట్రిక్ టన్నులు), ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు (2.5 మెట్రిక్ టన్నులు), ఆహారధాన్యాలు (2.5 మెట్రిక్ టన్నులు), ఇతర వస్తువు లు (4.6 మెట్రిక్ టన్నులు) సరుకు

# బిసి రిజర్వేషన్ల సాధన కోసం పోరాట కార్యాచరణ

## కవితకు బాసటగా బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్
## తెలంగాణ జాగృతిలో చేరిన బిసి నాయకులతో కవిత

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రిజర్వేషన్ల సాధన కోసం బిసి నాయ కులు, వివిధ కులాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కార్యా చరణ ప్రకటిస్తామన్నారు. హైదరాబాదులో తెలం గాణ జాగృతి కేంద్ర కార్యాలయంలో శనివారం జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్,ఇతర నాయకులు వారిని కలిసి మద్దతు ప్రకటించారు.ఈ సంద ర్భంగా కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. బిసి ఉద్యమ బలోపేతం మరియు నలభై రెండు శాతం రిజర్వేషన్ పైన మరింత తీవ్రస్థాయిలో ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచాలని బిసి రిజర్వేషన్ అమలు కోసం జాగృతి,యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా భవిష్యత్తు లో అనేక కార్యక్రమల రూపకల్పన జరుగుతుందని వారు అన్నారు. రానున్న రోజులలో తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ చేసే ప్రతి ఉద్యమాన్ని గ్రామ స్థాయి వరకు తీసుకు పోవాలని 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం బిసిలను, బిసి సంఘం నాయకులను మేధావులను, ఇతర ప్రజా సంఘాలను, కలుపుక విస్తృతమైన ప్రజా జాగరణ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటూ ఉద్యమాన్ని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని కవిత పిలుపునిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయకుండానే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ఉందనీ అదే జరిగితే ఈ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ జాగృతి, బిసి సమాజం ఒత్తిడికి తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్ లో బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ బిల్లులు పాస్ చేసిందే తప్ప వాటికి రాష్ట్రపతి ఆమోదం కోసం చిన్న ప్రయత్నం కూడా చేయలేద న్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షం తీసుకెళ్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. కేంద్రం వద్ద బిల్లులు పెండింగ్ లో ఉండగానే రాష్ట్ర కేబినెట్ రిజర్వేషన్ల పెంపునకు చట్ట సవరణ చేస్తున్నట్టుగా ప్రకటించి ఆ ప్రతిపాదనలు గవర్నర్ కు పంపిందన్నారు.

అటు కేంద్రం, ఇటు గవర్నర్ ను కలిసి రిజర్వేషన్లు సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ప్రయత్నాలు చేయలేదన్నారు. రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను, కేంద్రం, కేబినెట్ తీర్మానాన్ని గవర్నర్ తొక్కిపెట్టినా న్యాయపోరాటం చేసి ఒత్తిడి తెచ్చే ప్రయత్నమేది చేయలేదన్నారు. బిసిలను మభ్యపెట్టేందుకు ఇటీవల అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి చట్ట సవరణ పేరుతో మళ్లీ మోసపూరిత రాజకీయాలకు తెర తీసిందన్నారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.తెలంగాణ జాగృతి లో బిసి నాయకులు చేరిక షురూ అయింది.

శనివారం బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. 2001 నుంచి కెసిఆర్ వెంట తెలంగాణ ఉద్యమంలో కలిసి నడిచిన జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ గోపు సదానందం, సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్, అరె కటిక సంఘం సురేందర్ తమ అనుచరులతో కలిసి జాగృతిలో చేరారు. బిసి రిజర్వేషన్ల పెంపు కోసం కల్వకుంట్ల కవిత చేస్తున్న కృషిని గుర్తించే తాము జాగృతిలో చేరుతున్నామని వారు ప్రకటించారు. బిసి42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని వారు పేర్కొన్నారు.

# వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల బదలీపై స్టేటస్‌కో

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) ఉద్యోగుల బదిలీలు, సంబంధిత విధానం అమలుపై హైకోర్టు యథాతథ స్థితిని విధించింది. బదిలీలపై ఉద్యోగుల అభ్యంతరాలు స్వీకరించాలనే హైకోర్టు గత ఉత్తర్వులను పట్టించుకోకుండా రాష్ట్ర స్థాయి కన్వీనర్ ఆగస్టు 22న పీఏసీఎస్ ఉద్యోగుల యూనిఫాం హెచ్ఆర్ పాలసీ ట్రాన్స్‌ఫర్ పాలసీ ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారని, వాటిని కొట్టేయాలని పేర్కొంటూ రాష్ట్ర వ్యవసాయ సహకార సొసైటీ ఉద్యోగుల సంఘం సహా పలువురు ఉద్యోగులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదిస్తూ గతంలో ఇదే హైకోర్టు బదిలీల పాలసీని కొట్టేసిందని, ఉద్యోగుల అభ్యంతరాలు స్వీకరించాలని ఆదేశించిందని పేర్కొన్నారు. ఆ ఆదేశాలను పట్టించుకోకుండా బదిలీలు చేపట్టాలని ఆదేశిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీచేశారన్నారు. వాదనలు విన్న ధర్మాసనం వివరణ ఇవ్వాలని స్టేట్ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్, చీఫ్ జనరల్ మేనేజర్, ఎండీ, పీఏసీఎస్ సెల్ కన్వీనర్, సీఈవో తదితరులకు నోటీసులు జారీచేసింది. బదిలీలపై యథాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని పేర్కొంటూ విచారణను అక్టోబరు 7కు వాయిదా వేసింది.

# ఇష్టారాజ్యంగా ఇసుక మాఫియా!

## దళారులు చెప్పిన రేటుకే కొనాలి
## ప్రజాప్రతినిధుల అండదండలతో కొనసాగింపు
## వర్షం కురిస్తే చాలు కాసుల పంటే
## భారీగా ఇసుక నిల్వలు...బ్లాక్ చేస్తున్న వైనం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక మాఫియాకు అడ్డూఅదుపులేకుండా పోతుంది. తక్కువ ధరలకు ఇసుకను అందుబాటులోకి తీసుకు రావాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకంటే దళారుల చేసే దోపిడి ఎక్కువైంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ఇసుక రీచ్‌లలో ప్రజాప్రతినిధుల అండదండంలో ఇష్టారాజ్యంగా ధరలను నిర్ణయిస్తూ అమ్మకాలు కొనసాగి స్తున్నారు. రీచ్‌ల వద్ద ఇసుకను వారు నిర్ణయించిన ధరలకే అమ్మాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి తోడు ప్రభుత్వంలో కీలకంగా ఉన్న వారు తోడవ్వడంతో ఇష్టారాజ్యంగా మారింది. ఇసుక మాఫియా దెబ్బతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాండ్ బజార్ లక్ష్యం రోజురోజు నీరుగారుతుంది. నాసిరకం ఇసుక సరఫరా చేస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేసి .. ఆ ఇసుకను కొనకుండా చేస్తున్నారు. దీంతో సాండ్ బజార్‌లలో ఇసుకను కొనుగోలు చేసేవారు కనిపించడం లేదు. ఇసుక మాఫియా ముందు సాండ్ బజారు బేజారవుతోంది. ఇసుక మాఫియా మూలంగా సాండ్ బజార్లకు అనుకున్న స్థాయిలో ఆదరణ లభించకుండా చేస్తున్నారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఇసుక ఇబ్బందులు తప్పడం లేదు. మాఫియా నేతల తప్పుడు ప్రచారంతో బడా బిల్డర్లు సాండ్ బజార్ వైపు కన్నెత్తి చూడడం లేదు. ప్రజలకు అందుబాటులో ఉండేలా నగరానికి నాలుగు వైపులా ప్రభుత్వం ఇసుక బజార్లను ఏర్పాటు చేసింది. ఉప్పల్, ఎల్‌బినగర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో ప్రభుత్వం సాండ్ బజార్లను ఏర్పాటు చేసింది. దొడ్డు ఇసుకకు టన్నుకు రూ. 1600, సన్న ఇసుకకు టనున్న రూ.1800 ధరలను ప్రభుత్వం నిర్ణయించింది. ధర తక్కువగా నిర్ణయించడంతో అనూహ్య స్పందన వస్తుందని, పెద్ద సంఖ్యలో నిర్మాణదారులు వచ్చి ఇసుక కొనుగోలు చేస్తారని ప్రభుత్వం భావించింది. అయితే రోజుకు వేల సంఖ్యల్లో లారీల ఇసుకను వినియోగించే బడా బిల్డర్లు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. ఎప్పటి మాదిరిగానే మధ్య దళారుల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే టన్నుకు అదనంగా రూ.400 నుంచి రూ.600 చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో నాలుగైదు నెలలుగా ఆశించిన స్థాయిలో అమ్మకాలు జరగడం లేదు. తక్కువ ధరకే ఇసుక అందుబాటులో ఉంచినా ఎందుకు కొనుగోలు చేయడం లేదని ఉన్నతాధికారులు ఆరాతీస్తున్నారు. ప్రచార లోపమా, మాఫియాకు అంతర్గతంగా సహకరిస్తున్నారా? అన్న వాటిపై ఆరా తీస్తే నాసి రకం ఇసుక అంటూ తప్పుడు ప్రచారం చేయడంతోటే ఇలా జరుగుతుందని తెలిసింది.

**రీచ్‌లు బ్లాక్..**

పలువురు ప్రజాప్రతినిధుల అండదడలతో మాఫియా దళారులు ఇసుక రీచ్‌లను బ్లాక్ చేస్తున్నారు. రెండు, మూడు రోజులు ఇసుకను బ్లాక్ చేసి, ఆ తరువాత సరఫరా చేస్తున్నారు. మద్యమద్యలో ఇసుకను బ్లాక్ చేస్తూ ధరలను అమాంతంగా పెంచేస్తున్నారు. కనీసం టన్ను ధర రూ.400 నుంచి రూ.700 వరకు పెంచుతున్నారు. ఇటీవల వర్షాలు కురిసిన సమయంలో ఇసుకకు భారీగా డిమాండ్ చేశారు. టన్నుకు రూ.1000ల మేర వసూలు చేశారంటే పరిస్థితులు అర్థం చేసుకోవచ్చు.

**దాడులే..**

ఇసుక రీచ్‌ల వద్ద దళారులు చెప్పింది వినాల్సిందే. ఏ మాత్రం తేడా వచ్చిన దాడులు తప్పవు. ఇటీవల ఒక ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక లారీ డ్రైవర్‌కు, ఒక దళారికి మధ్య గొడవ జరిగడంతో లారీ డ్రైవర్‌పై చేయిచేసుకున్నట్లు తెలిసింది. ఇసుక రీచ్‌ల వద్ద దళారులు నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేయాల్సిందే, లేదంటే తమను ఇబ్బందులు పెడుతున్నారంటూ లారీడ్రైవర్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇసుక సరఫరాకు సంబంధించిన విషయంలో క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులు ఎందుకు పర్యటనలు చేయడం లేదన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగామారింది. సమీక్షలు నిర్వహించడం తప్ప, క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలిస్తే ధరలు తగ్గడంతోపాటు దళారుల పాత్ర తగ్గి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాండ్ బజార్‌కు మంచి స్పందన వచ్చే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



**బెల్లంకొండ సాయి శ్రీనివాస్** మిస్టీరియస్ కల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సాహు గారపాటి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**కిష్కిందపురి కథ ఎప్పుడు విన్నారు?** డైరెక్టర్ కౌశిక్ ఈ కథని గత ఏడాది ఫిబ్రవరిలో చెప్పారు. చాలానచ్చింది. జూలై నుంచి షూటింగు మొదలుపెట్టాము. చాలా ఇంట్రెస్టింగ్ హారర్ బ్యాక్ డ్రాప్ ఉన్న కథ ఇది. ఇప్పటివరకు చాలా హారర్ కథలు వచ్చాయి. అయితే ఈ కథ మాత్రం చాలా యూనిక్‌గా ఉంటుంది. ఒక రేడియో నుంచి వచ్చే వాయిస్ దాని చుట్టూ ఉండే హారర్ ఎలిమెంట్స్‌ని చాలా అద్భుతంగా ప్రజెంట్ చేయడం జరిగింది. ఇప్పటివరకు ఇలాంటి హారర్ థ్రిల్లర్ రాలేదు. **ఒక నిర్మాతగా మీ కథల ఎంపిక ఎలా ఉంటుంది?** ఒక కథ విన్నప్పుడు ఇంట్రెస్ట్ క్రియేట్ చేసి, ఇలాంటి పాయింట్ ఇప్పటివరకు రాలేదనిపిస్తే అలంటి పాయింట్‌తో సినిమా చేయాలనే ఆసక్తి కలుగుతుంది. కమర్షియల్, ఫ్యామిలీ కథలకు కాంబినేషన్ చూస్తాం గానీ కిష్కిందపురి లాంటి కథకు మాత్రం అందులో ఉన్న యూనిక్ పాయింట్ ఎమిటనేది చూస్తాము. **ఈ కథ విన్నప్పుడు ఉన్న ఎక్సైట్మెంట్ సినిమా చూసిన తర్వాత**

# 'కిష్కింధపురి' లాంటి హారర్ థ్రిల్లర్ ఇప్పటి వరకూ రాలేదు: నిర్మాత సాహు గారపాటి

**కలిగిందా?** ఖచ్చితంగా. కథ విన్నప్పుడు ఎంత ఎక్సైట్మెంట్ కలిగిందో సినిమా చూసిన తర్వాత ఎక్సైట్మెంట్ ఇంకా పెరిగింది. ఈ సినిమాకి అందరూ టాప్ టెక్నీషియన్స్ పనిచేశారు. తప్పకుండా ఆడియన్స్ ఎంగేజ్ అవుతారు. **బెల్లంకొండ సాయి శ్రీనివాస్ గారు ఫస్ట్ టైం హారర్ సినిమా చేస్తున్నారు కదా.. ఎలా అనిపించింది?** సాయి గారు ఎప్పటి వరకు కమర్షియల్ మాస్ సినిమాలు చేశారు. ఈ సినిమాలో ఆయన ప్రజెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఇందులో రెండు యాక్షన్ సీక్వెన్స్‌లు కూడా వున్నాయి. ఫస్ట్ హాఫ్ కొంత ఎంటర్టైన్మెంట్ ఉంటుంది. సెకండ్ హాఫ్ నుంచి సీరియస్ హారర్ ఫిల్మ్‌గా టర్న్ అవుతుంది. **ఈ సినిమా కోసం భారీ సెట్ వేసినట్టుగా ఉన్నారు?** దాదాపు రెండు కోట్లతో సెట్ వేయడం జరిగింది. సెట్ వెయ్యడానికే నెల రోజులు సమయం పట్టింది. **ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ గా ముందు అజినిష్ లోకనాథ్ అని అనుకున్నారని విన్నాం?** మా డైరెక్టర్ గారు ముందు అజినిష్‌తో ట్రావెల్ అయ్యారు. అయితే ఆయన షెడ్యూల్ కుదరకపోవంతో సాంగ్స్‌ని చైతన్ భరత్‌తో చేయించాం. రీరికార్డింగ్ కోసం ఒకటి రెండు రీల్స్ ఇచ్చాం. తను చేసింది అద్భుతంగా ఉంది. తననే కంటిన్యూ చేసాం. **ఈ సినిమా బిజినెస్ ఎలా జరిగింది?** బిజినెస్ విషయంలో మేము చాలా కంఫర్టబుల్‌గా ఉన్నాము. **డైరెక్టర్ కౌశిక్ గురించి?** కౌశిక్ చాలా మంచి నేరేటర్. కథని చాలా అద్భుతంగా చెబుతాడు. చాలా మంచి మేకర్. మోడరన్ ఫిల్మ్ మేకింగ్ స్టయిల్ తో సినిమాని తీశారు. **కిష్కిందపురి టైటిల్ గురించి?** కిష్కిందపురి అనే ఒక ఊర్లో జరిగే కతిహ ఇది. అలా ఈ సినిమాకి టైటిల్ పెట్టడం జరిగింది. **అనుపమ గురించి?** తనకి ఎప్పటినుంచో ఇలాంటి హారర్ కంటెంట్ చేయాలని ఉండేది. ఈ సినిమాకి ఫస్ట్ ఛాయిస్ తనే. కథ వినగానే ఓకే చెప్పారు. తనకి ఈ సినిమాలో మంచి పెర్ఫామెన్స్ ఓరియంటెడ్ క్యారెక్టర్ దొరికింది. తన క్యారెక్టర్ అద్భుతంగా వుంటుంది. **కిష్కిందపురి ఆడియన్స్‌కి ఎలాంటి ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది?** ఈ సినిమా చూసిన ఆడియన్స్ తప్పకుండా మంచి థ్రిల్ ఫీల్ అవుతారు. విజువల్, మ్యూజికల్ గా చాలా ఎక్సైట్మెంట్ ఉంటుంది. చాలా షాక్ ఫ్యాక్టర్స్, ఆడియన్స్ భయపడే మూమెంట్స్ చాలా వున్నాయి. సినిమా అద్భుతంగా వచ్చింది.

# 'జాతస్య మరణం ధ్రువం' యూనిక్ థ్రిల్లర్

## టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో జెడి చక్రవర్తి



**జెడి చక్రవర్తి,** నరేష్ అగస్త్య, సీరత్ కపూర్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ యాక్షన్‌థ్రిల్లర్ 'జాతస్య మరణం ధ్రువం'. శ్రవణ్ జొన్నాడ రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని త్రిష ప్రెజెంటర్‌గా సురక్ష్ బ్యానర్‌పై మల్కాపురం శివ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో ప్రీతీ జంఘియానీ రీఎంట్రీ ఇస్తోంది. ఇప్పటికే విడుదలైన టైటిల్‌గ్లింప్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ టీజర్ లాంచ్ చేశారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో జె.డి చక్రవర్ మాట్లాడుతూ.. 'నిర్మాత శివ గారు చాలా పాషన్ వున్న ప్రొడ్యూసర్. 'జాతస్య మరణం ధ్రువం' పోస్ట్ ప్రొడక్షన్ ముంబైలో ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా చేస్తున్నారు. మా అందరికంటే సినిమాని ఆయనే ఎక్కువగా బిలీవ్ చేశారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన శివ గారికి థాంక్యూ. సీరత్ మంచి డాన్సర్, కొరియోగ్రాఫర్, సింగర్. తనకి సినిమా అంటే పిచ్చి. ఈ సినిమాలో తన పెర్ఫార్మెన్స్ అందరికీ నచ్చుతుంది. డైరెక్టర్ శ్రవణ్ సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. 'జాతస్య మరణం ధ్రువం' టైటిల్ సజెస్ట్ చేసింది నేనే. టైటిల్ క్రెడిట్ నాకే వస్తుంది(నవ్వుతూ) మలయాళం నుంచి వచ్చే సినిమాలు బావుంటా యంటాం. 'జాతస్య మరణం ధ్రువం' ఆ కోవకి చెందిన సినిమా. తప్పకుండా అందరికీ నచ్చుతుంది అన్నారు. హీరో నరేష్ అగస్త్య మాట్లాడుతూ..'ఈ సినిమా కథ వినగానే చాలా నచ్చింది. మంచి కంటెంట్ ఓరియెంటెడ్ స్క్రిప్ట్. జె.డి చక్రవర్తి గారు, శరత్ కపూర్ తో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందంగా అనిపించింది. నిర్మాత శివ గారు చాలా ప్యాషన్‌తో ఈసినిమా చేశారు. తప్పకుండా సినిమా మీ అందరిని అలరిస్తుంది' అన్నారు. డైరెక్టర్ శ్రవణ్ మాట్లాడుతూ..'చాలా ఇంటెన్స్‌గా రాసిన స్క్రిప్ట్ ఇది. ఇన్వెస్టిగేషన్ పార్ట్ అద్భుతంగా ఉంటుంది. మంచి కన్విక్షన్‌తో చేశాం. జెడి చక్రవర్తి గారు స్క్రిప్ట్ దగ్గర నుంచి పోస్ట్ ప్రొడక్షన్ దాకా ప్రతి అడుగులో సపోర్ట్ చేశారు. నరేష్ అగస్త్య, సీరత్ కపూర్, నిర్మాత శివకుమార్ గారు చాలా సపోర్ట్ చేశారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని కోరుకుంటున్నాను' అన్నారు. సీరత్ కపూర్ మాట్లాడుతూ.. 'నాకు ఈ సినిమా చాలా స్పెషల్. ఈ సినిమాల అవకాశమిచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. నరేష్ చాలా టాలెంటెడ్ యాక్టర్. తనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇది చాలా యూనిక్ సినిమా. సినిమా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అన్నారు. నిర్మాత మల్కాపురం శివ కుమార్ మాట్లాడుతూ.. 'కొత్త డైరెక్టర్ శ్రవణ్ చెప్పిన కాన్సెప్ట్ అద్భుతంగా అనిపించింది. కాన్సెప్ట్ ని బిలీవ్ చేసి చేసిన సినిమా ఇది. జెడి చక్రవర్తి నాకు మంచి స్నేహితులు. నరేష్ చాలా టాలెంటెడ్. డైరెక్టర్ గారు సినిమాని చాలా అద్భుతంగాతీశాడు. ఈసినిమా ఖచ్చితంగా విజయం సాధించి తనకి భవిష్యత్తులో మరెన్నో మంచి అవకాశాలు వస్తాయి. తమ్ముడు హీరోయిన్ ప్రీతీ జంఘియానీ ఈ సినిమాతో రీఎంట్రీ ఇస్తున్నారు. తన పాత్ర కూడా చాలా అద్భుతంగా ఉంటుంది. ఇది పాన్ ఇండియా మూవీ. పాన్ ఇండియాలో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాము. ఈ కంటెంట్ మీద మాకు అంత నమ్మకం ఉంది అన్నారు.

# 'ది ప్యారడైజ్' నుంచి నాని స్టిల్ రిలీజ్



**నేచురల్ స్టార్ నాని** అద్భుతమైన సినీప్రయాణం 17 ఏళ్ల పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంగా తన మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' నుంచి పవర్ ఫుల్ స్టిల్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ స్టిల్‌లో నాని కంప్లీట్ బీస్ట్ మోడ్‌లో కనిపిస్తూ, ఇప్పటివరకు ఎన్నడూ చూడని ఫెరోషియస్ అవాతర్‌లో ఆకట్టుకున్నారు. ఈ స్టిల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్యారడైజ్ లో నాని నెవర్ బిఫోర్ జడల్ క్యారెక్టర్‌లో కనిపిస్తున్నారు. ఈ క్యారెక్టర్ కోసం జిమ్‌లో ఇంటెన్స్‌గా వర్క్ అవుట్ చేస్తున్నారని ఈ స్టిల్ చూస్తే అర్థమవుతుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, రా స్టేట్మెంట్, గ్లింప్స్ వీడియోలకు నేషనల్ వైడ్‌గా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా టాకీ పార్ట్ షూటింగు హైదరాబాదులో వేసిన మ్యాసీవ్ సెట్స్‌లో జరుగుతోంది. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ది ప్యారడైస్' 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ మొత్తం ఎనిమిది భాషల్లో రిలీజ్ అవుతుంది.

# 'లిటిల్ హార్ట్' సక్సెస్ మీట్

**మోళి తనూజ్,** శివానీ నాగరం జంటగా నటించిన 'లిటిల్ హార్ట్' సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్‌పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. ఆదిత్య హాసన్ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను అద్భుతంగా ప్రమోట్ చేసి నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ బన్నీ వాస్ తన బీవీ వర్క్స్, వంశీ నందిపాటి తన వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై వరల్డ్ వైడ్ గ్రాండ్ గా థియేట్రికల్‌గా రిలీజ్ చేశారు. 'లిటిల్ హార్ట్' సినిమా అన్నివర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతూ, సూపర్ హిట్ కావడంతో మూవీ టీమ్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈటీవీ విన్ హెడ్ సాయికృష్ణ మాట్లాడుతూ 'లిటిల్ హార్ట్' సినిమాకు మంచి టాక్ వస్తోంది. ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. టికెట్ బుకింగ్స్ భారీగా జరుగుతున్నాయి. సినిమా జెన్యూన్‌గా సక్సెస్ అయితేనే మేము ఈటీవీ విన్ నుంచి సక్సెస్ మీట్స్ పెడతాం. 'లిటిల్ హార్ట్స్' సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రాన్ని ఇంత బాగా ఆడియెన్స్ లోకి తీసుకెళ్లింది మా బన్నీ వాస్ గారు, వంశీ నందిపాటి గారు. ఈ సినిమా విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్' అన్నారు. డిస్ట్రిబ్యూటర్, ప్రొడ్యూసర్ బన్నీవాస్ మాట్లాడుతూ 'ఒక చిన్న చిత్రానికి ప్రేక్షకులు అసాధారణ విజయాన్ని అందించడం గొప్ప విషయం. మేము ఈ సినిమా మీద పెట్టుకున్న నమ్మకాన్ని ప్రేక్షకులు నిజం చేశారు. ఈ రోజు ప్రేక్షకులు కేవలం సూపర్ హిట్ చిత్రాలకే వెళ్తున్నారు.అనూహ్యమైన వసూళ్ల ఈ సినిమాకు వస్తాయి. 'లిటిల్ హార్ట్స్'లాంటి చిత్రాల ద్వారానే మాకు గౌరవం పెరుగుతుంది. ఈ చిత్రాన్ని కాలేజ్ స్టూడెంట్స్ మీ ఫ్రెండ్స్‌తో, ఫ్యామిలీతో వెళ్లి చూడండి బాగా ఎంజాయ్ చేస్తారు' అన్నారు. డిస్ట్రిబ్యూటర్, ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ 'లిటిల్ హార్ట్స్' సినిమాకు ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణ ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. మంచి కంటెంట్ తో వస్తే ఊహించనంత కలెక్షన్స్ ఇస్తామని ప్రేక్షకులు మరోసారి ప్రూవ్ చేశారు. ఈ చిత్రాన్ని మాకు ఇచ్చిన ఆదిత్య హాసన్‌కు థ్యాంక్స్. ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత అంతగా "లిటిల్ హార్ట్స్' చూసి నవ్వుకున్నాం, ఆ సినిమా స్థాయి విజయం వస్తుందంటూ సోషల్ మీడియాలో అప్రిషియేషన్స్ వస్తున్నాయి. మాకు ఇలాంటి గొప్ప సక్సెస్ ఇచ్చిన ఆడియెన్స్‌కు థ్యాంక్స్. అన్నారు. హీరో మోళి తనుజ్ మాట్లాడుతూ 'లిటిల్ హార్ట్స్' సినిమాకు ప్రీమియర్స్ నుంచే బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ రావడం హ్యాపీగా ఉంది. మా సినిమాను సూపర్ హిట్ చేసిన ఆడియెన్స్‌కు థ్యాంక్స్. బన్నీ వాస్ గారు డిస్ట్రిబ్యూషన్‌లో ది బెస్ట్ అని ప్రూవ్ చేసుకున్నారు. ఇంకా మూవీ చూడని ప్రేక్షకులు "లిటిల్ హార్ట్స్" చూడండి. బాగా ఎంజాయ్ చేస్తారు' అన్నారు. హీరోయిన్ శివానీ నాగరం మాట్లాడుతూ 'లిటిల్ హార్ట్స్' మా మూవీని హిట్ చేసిన ఆడియెన్స్‌కు థ్యాంక్స్ చెబుతున్నాం. కాలేజ్ స్టూడెంట్ 'లిటిల్ హార్ట్స్' చిత్రాన్ని చూడాలి. మీరు బాగా ఎంజాయ్ చేసే సినిమా ఇది అన్నారు. డైరెక్టర్ సాయి మార్తాండ్ మాట్లాడుతూ 'లిటిల్ హార్ట్స్' కథ రాశాక, కొన్ని ప్రొడక్షన్ కంపెనీస్‌కు స్క్రిప్ట్ పంపాను. ఆ ప్రొడ్యూసర్స్ ఈ మధ్య రోమ్ కామ్స్ ఎవరు చూడటం లేదు అని రిప్లై ఇచ్చారు. ఆ తర్వాత ఈ కథ మోళికి చెబితే బాగుందని, సాయి కృష్ణ అన్నకు చెప్పించారు. ఆయనకూ నచ్చింది. ఆదిత్య హాసన్ ప్రొడక్షన్‌లోకి వచ్చారు. బన్నీవాస్ గారు, వంశీ గారు డిస్ట్రిబ్యూట్ చేశారు. ఇలా 'లిటిల్ హార్ట్స్' ఒక సక్సెస్ ఫుల్ సినిమాగా ప్రేక్షకుల ఆదరణ పొందింది. ఒక చిన్న బడ్జెట్‌లో మంచి లవ్ స్టోరీ చూపిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు అని నమ్మాను. అది ఈరోజు నిజం కావడం సంతోషంగా ఉంది'. అన్నారు. ఈటీవీ విన్ కంటెంట్ హెడ్ నితిన్ మాట్లాడుతూ చిన్న చిత్రాల్లో 'లిటిల్ హార్ట్స్' హ్యూజ్ సక్సెస్ అందుకున్నట్లే. బన్నీ వాస్ గారు, వంశీ నందిపాటి గారు ఒక పెద్ద సినిమాను ఎలా డిస్ట్రిబ్యూట్ చేస్తారో 'లిటిల్ హార్ట్స్' కూడా అలాగే డిస్ట్రిబ్యూట్ చేశారు. అన్నారు.






# 'విద్రోహి' నుంచి సాంగ్ రిలీజ్

**రవి ప్రకాష్,** శివకుమార్, చరిష్మా శ్రీఖర్, సాయికి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'విద్రోహి'. విఎస్‌వి దర్శకత్వంలో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని విజ్జన వెంకట సుబ్రహ్మణ్యం నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ని హీరో శ్రీకాంత్ విడుదల చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్ర ప్రమోషన్స్‌పై మేకర్స్ దృష్టి పెట్టారు. అందులో భాగంగా ఈ చిత్ర సాంగ్‌ని మాస్, యాక్షన్ చిత్రాల దర్శకుడు వివి వినాయక్ గారి చేతుల మీదుగా విడుదల చేసి, మ్యూజిక్ ప్రమోషన్స్‌ని స్టార్ట్ చేశారు. సాంగ్ విడుదల అనంతరం వివి వినాయక్ మాట్లాడుతూ.. 'విద్రోహి' ఫస్ట్ లుక్ చూశాను. అలాగే ఈ కథ గురించి కూడా విన్నాను. చాలా మంచి కథ. ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని అనుకుంటున్నాను. నేను విడుదల చేసిన సాంగ్ కూడా చాలా బాగుంది. దర్శక నిర్మాతలకు ఆల్ ది బెస్ట్. ఇందులో పోలీస్ ఆఫీసర్‌గా చేసిన రవి ప్రకాష్ నాకు ఎప్పటి నుంచో తెలుసు. మంచి ఆర్టిస్ట్. ఈ సినిమా, టీమ్ అందరికీ మంచి సక్సెస్‌ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్న అని అన్నారు. ఐబిఎం మెగా మ్యూజిక్ అధినేత పప్పుల కనక దుర్గారావు మాట్లాడుతూ మా 'విద్రోహి' మూవీ సాంగ్‌ను విడుదల చేసిన దర్శకులు వి వి వినాయక్‌గారికి మా టీమ్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని తెలిపారు.

దర్శకుడు వి ఎస్ వి మాట్లాడుతూ.. 'హీరో శ్రీకాంత్‌గారు విడుదల చేసిన ఫస్ట్ లుక్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మాకెంతో ఇష్టమైన దర్శకులు వివి వినాయక్ గారు మా చిత్ర సాంగ్‌ని విడుదల చేయడంతో ఎంతో హ్యాపీగా ఉంది. మా మూవీలో రవిప్రకాష్, శివ కుమార్ అద్భుతంగా నటించారు. ఇప్పటి వరకు రాని సరికొత్త పాయింట్‌తో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను రూపొందించాము. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు.

# 'ఆంధ్రా కింగ్ తాలూకా'

## సెకండ్ సింగిల్ సెప్టెంబర్ 8న విడుదల



**ఉస్తాద్ రామ్ పోతినేని** మోస్ట్ ఎవైటెడ్, యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్ తాలూక. మహేష్ బాబు పి దర్శకత్వంలో, ప్రముఖ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం నవంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. మేకర్స్ దూకుడుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. అద్భుతమైన టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ విడుదలైనప్పటి నుంచి ఈ చిత్రం హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. రామ్ పోతినేని స్వయంగా రాసిన, రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ పాడిన ఫస్ట్ సింగిల్ వైరల్ అయ్యింది. ప్రస్తుతం మ్యూజిక్ చార్టలలో అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు, సెకెండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. వివేక్ మెర్విన్ సంగీతం అందించిన ఫన్నీ నంబర్ పప్పీ షేమ్ ఆగస్టు 8న విడుదల కానుంది. పోస్టర్‌లో రామ్ ఎనర్జిటిక్ గా కనిపించారు. భారీగా జనం వున్న థియేటర్‌లో ఫస్ట్ డే ఫస్ట్ షో జరుపుకుంటున్నట్లు ప్రజెంట్ చేయడం ఆసక్తికరంగా వుంది. ఆంధ్రా కింగ్ తాలూకాలో రామ్ డైహార్డ్ సినిమా ఫ్యాన్ గా అలరించబోతున్నారు, రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే నటించగా, ఉపేంద్ర సూపర్ స్టార్ పాత్రలో కనిపించనున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, జుగిజు గణేష్ కూడా కీలక పాత్రల్లో నటించారు.




# 'మిరాయ్' అనుకున్నదానికంటే అద్భుతంగా వచ్చింది

## - డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని



**సూపర్ హీరో తేజ సజ్జా** మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **మిరాయ్ స్టోరీ ఐడియా ఎప్పుడు జనరేట్ అయింది? మిరాయ్ కథ ఎలా వుండబోతోంది?** ఏడేళ్ల క్రితమే ఈ ఐడియా పుట్టింది. ఈ ఆలోచనకి ఇతిహాసాలని ఎలా ముడి పెట్టొచ్చనే ప్రాసెస్‌కి చాలా టైం పట్టింది. చిన్నప్పటి నుంచి పురాణ ఇతిహాసాలను గురించి విన్న కథలు, పాషనేటింగ్ ఎలిమెంట్స్‌తో మిరాయ్ ని డెవలప్ చేయడం జరిగింది. ఆడియన్స్ అందరూ తప్పకుండా కనెక్ట్ అవుతారని నమ్ముతున్నాను. అశోకుని వద్ద తొమ్మిది గ్రంధాలు ఉన్నాయానే ఒక మిత్ వుంది. ఆ తొమ్మిది పుస్తకాలు దుష్టుల బారిన పడితే, వాటిని మన ఇతిహాసాలు ఆధారంగా ఎలా కాపాడవచ్చనేది మిరాయ్ ఐడియా. ఏదైనా సమస్య వచ్చినప్పుడు దానికి పరిష్కారం ఇతిహాసాల్లో పురాణాల్లో వుందనే నమ్మకంతో చేసిన కథ. ఈ కథని యాక్షన్ అడ్వెంచర్‌గా ట్రీట్ చేశాం. ఇది కంప్లీట్‌గా ఫిక్షనల్. ఈ కథ దాదాపు ప్రజెంట్ లోనే జరుగుతుంది. **మీరు డీవోపీ కావడం వలనే ఇంత పెద్ద కాన్వాస్ లో చేయగలిగారా?** ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు యాంబిషన్ పెద్దదని తెలుసు. ఈ సినిమా చేసిన ప్రాసస్ డిఫరెంట్. నటీనటులందరినీ రియల్ లోకేషన్స్ లోకి తీసుకెళ్లాం. మంచు పర్వతాల్లో, ఎడారుల్లో, అడవుల్లో .. అన్నిట్లో రియల్ గా చేశాం.వారి సపోర్ట్ వలన ఈ సినిమాకి అంత అద్భుతంగా కుదిరింది. శ్రీలంక, నేపాల్, రాజస్తాన్, బుర్జు, థాయిలాండ్.. మొత్తం ఏసియా అంతా తిరిగేశాం. **యాక్షన్ బ్లాక్స్ గురించి ?** ఇందులో ఆరేడు యాక్షన్ సీక్వెన్స్‌లు వుంటాయి. ఇందులో ఫాస్ట్ యాక్షన్‌ని ట్రై చేశాం. తేజ ఈ సినిమా కోసం థాయిలాండ్‌లో ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నారు. చాలా హార్డ్ వర్క్ చేశారు. **తేజకి హనుమాన్ తర్వాత ఈ సినిమా వస్తుంది కదా.. ఒత్తిడికి లోనయ్యరా?** లేదండి. రెండు కథలు వేరు. మిరాయ్‌ని ఎంత అద్భుతంగా తీయాలనేది అలోచించాను. **మంచు మనోజ్ గారిని తీసుకోవడానికి కారణం?** పాజిటివ్ సైడ్ ఉంటూ నేచురల్ అగ్రేషన్ ఉన్న ఒక యాక్టర్ కావాలి. మనోజ్ గారు కరెక్ట్‌గా ఈ క్యారెక్టర్‌కి ఫిట్ అవుతారు. మనోజ్ గారికి మార్షల్ ఆర్ట్స్‌లో కూడా అనుభవం వుంది. అది మాకు హెల్ప్ అయ్యింది. **వీఎఫ్ఎక్స్ గురించి ?** మా నిర్మాణ సంస్థ పీపుల్ మీడియానే వీఎఫ్ఎక్స్ వర్క్‌కూడా చేయడంతో మాకు చాలా హెల్ప్ అయ్యింది. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. ఫస్ట్ కాపీ చూసి ఆయన చాలా హ్యాపీగా ఫీలయ్యారు. **సినిమా అవుట్ పుట్ చూసుకున్నాక ఎలా అనిపించింది?** మేము అనుకున్న దానికంటే బెటర్‌గా వచ్చిందని ఫీలింగ్ కలిగింది. ప్రతి సీక్వెన్స్ కూడా మేము అనుకున్న దాని కంటే చాలా బెటర్‌గా వచ్చింది. ఈ సినిమాని యూనివర్స్ ముందుకు తీసుకెళ్ళింది. అందుకే ట్రైలర్లో 'ది పవర్ ఆఫ్ బ్రహ్మాండ' అని పెట్టాం. **మిరాయ్‌కి సీక్వెల్ చేసే ఆలోచన ఉందా ?** సీక్వెల్ చేసే పొటెన్షియల్ మిరాయ్ కథకివుంది. ఈ సినిమాకి వచ్చే రిజల్ట్‌ని బట్టి అలోచించాలి.

# 'నరేష్ 65' గ్రాండ్ గా లాంచ్



**యూనిక్ కాన్సెప్ట్స్‌తో** ఆకట్టుకున్న కామెడీ కింగ్ అల్లరి నరేష్ తన కొత్త చిత్రం 'నరేష్65'తో తిరిగి కామెడీ జానర్‌లోకి వచ్చారు. ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ను చంద్ర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండ, నిమ్మకాయల ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫాంటసీ, కామెడీ బ్లెండ్ తో రిఫ్రెషింగ్ గా ఉండబోతోంది. 'కామెడీ గోస్ కాస్మిక్' అని మేకర్స్ చెప్పడం క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రం ఈరోజు అన్నపూర్ణ స్టూడియోస్‌లో పూజా వేడుకతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. సినిమా యూనిట్, పరిశ్రమ నుండి ప్రత్యేక అతిథులు హాజరయ్యారు.నాగ చైతన్య ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టారు. స్టార్ డైరెక్టర్ బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. దర్శకుడు వి.ఐ. ఆనంద్ ఫస్ట్ షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించగా, దర్శకులు వశిష్ట, రామ్ అబ్బరాజు, విజయ్ కనకమేడల స్క్రిప్ట్‌ను నిర్మాతలకు అందజేశారు. హర్ష శంకర్, సుప్రియ యార్లగడ్డ, అనిల్ సుంకర, జెమిని కిరణ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మెయిన్‌స్ట్రీమ్ కామెడీ, డిఫరెంట్ ఆఫ్‌బీట్ పాత్రలను బ్యాలెన్స్ చేస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న అల్లరి నరేష్ ఈ సినిమాలో సరికొత్త పాత్రలో కనిపించబోతున్నారు.

# సేవలకు గుర్తింపుగా జాతీయ అవార్డు

**ఆర్కిటెక్చర్... ఒకప్పుడు అమ్మాయిలు ఉండే రంగాల్లో ఒకటి. అలాంటిదానిలో అడుగుపెట్టారు అయ్యర్ విజయలక్ష్మి కాశీనాథ్. ప్రొఫెసర్‌గా మారి నిపుణులనూ తయారుచేస్తున్నారు. ఆ సేవలకు గుర్తింపుగా తాజాగా జాతీయ అవార్డును అందుకున్నారు.**



అప్పటికి ఇంజనీరింగ్‌లో అమ్మాయిలూ కనిపిస్తున్నారు. కానీ అయ్యర్ విజయలక్ష్మి చూపు అర్కిటెక్చర్ మీద పడింది. దానిలో రాణించాలని కలలుకన్నారు. కుటుంబమూ సరేనంది. కానీ ఆమె పదహారేళ్ల వయసులో నాన్న కాశీనాథ్ చనిపోయారు. వీళ్లది చెన్నై. ముగ్గురులో ఈవిడే చిన్న కుటుంబ భారమంతా తల్లి లలిత మీద పడింది. కానీ ఆమె పిల్లలను బాగా చదివించాలనుకున్నారు. తల్లి ప్రోత్సాహంతో కలల కెరియర్‌పై దృష్టిపెట్టారు విజయలక్ష్మి. అన్నా యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్లలో బ్యాచిలర్స్, మాస్టర్స్, పీహెచ్‌ఈ పూర్తిచేశారు. తరవాత ఇటలీలో పాలిటెక్నికో డిమిలానోలో రిసెర్చ్ పూర్తిచేసి, అధ్యాపకురాలిగా మారారు. పర్యావరణానికీ, మానవాళి ఆరోగ్యానికీ మేలు చేసే సస్టెయినబుల్ నిర్మాణాలకి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పెరుగుతోంది. కొన్ని దశాబ్దాలుగా దాన్ని ప్రోత్సహిస్తున్నారు విజయలక్ష్మి. ఆమె సస్టెయినబుల్ ఆర్కిటెక్ట్. విద్యార్థులకు ఆ నైపుణ్యాలను బోధిస్తూనే కెరియర్‌లోనూ ఎదిగారు. ప్రస్తుతం విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో ప్రొఫెసర్‌గా చేస్తున్నారు. 28ఏళ్లలో అధ్యాపకులుగా వేలమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. ఆమె రాసిన 150 పరిశోధనపత్రాలు ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురితమయ్యాయి. 5 పుస్తకాలనీ రచించారు. ఐఐఎస్సీ, ఐఐటీల నిర్వహిస్తున్న నేషనల్ ప్రోగ్రామ్ టెక్నాలజీ ఆన్ ఎన్హాన్స్డ్ లార్నింగ్ (ఎన్పీటీఈఎల్) స్వయం ప్లాట్ఫాంలో నాలుగు సబ్జెక్టులను బోధిస్తున్నారు. 53 ఏళ్ల వయసులోనూ ప్రయోగాలకు ముందుంటారు. విద్యార్థులను పరిశోధన దిశగా ప్రోత్సహిస్తున్నారు. తన కృషికి గుర్తింపుగా ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. 2022లో కేంద్రమంత్రి జితేంద్రకుమార్ చేతుల మీదుగా 'సోలార్ డెకథాన్' అవార్డు అందుకున్నారు. తాజాగా మరో జాతీయ అవార్డు వరించింది. ఉన్నతవిద్య కేటగిరీలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా నిలిచారీమె. ఆర్కిటెక్చర్ రంగంలో ఇంకా పరిశోధనలు చేయాలి. మరింత మంది విద్యార్థులను మ నైపుణ్యవంతు లుగా తీర్చిదిద్ది నా లక్ష్యాలు. మా అమ్మ. నా విద్యార్థులు, నేను సేవందిస్తున్న యాజమాన్యం... వీళ్లందరి ప్రోత్సాహాన్ని మర్చిపోలేను. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది అంటారు విజయలక్ష్మి. □

## ప్రకృతి శాస్త్రవేత్త గా..



అందాల సీతాకోక చిలుక.. ఒళ్లు గగుర్పొడిచే గొంగళి పురుగు నుంచి వస్తుందని నేడు ప్రీ స్కూల్ చిన్నారులూ ఎప్పగలరు. కానీ 1670ల వరకూ ఈ రెండిటినీ వేర్వేరు జీవులుగానే శాస్త్రవేత్తలూ భావించారు. ఈ విషయాన్ని తొలిగా గుర్తించింది. జర్మనీకి చెందిన **మరియా సిబిల్లా మెరియన్** ఈమెకి చిన్నప్పటి నుంచీ కీటకాలంటే చాలా ఇష్టం. పదమూడేళ్ల వయసు నుంచీ వాటిని సేకరించడం, అధ్యయనం చేయడం, బొమ్మలు గీయడం చేసేది. ఆ క్రమంలోనే గొంగళిపురుగు తన పరిశోధనలను రెండు సంపుటాలుగా తీసుకొచ్చింది ప్రకృతి శాస్త్రవేత్త అవి కీటక శాస్త్ర పురోగతికి ఎంతో తోడ్పడ్డాయి. □

# బుల్లిరైతులుగా, ప్రకృతి రక్షకులుగా..

**ఈ తరానికి తిండి విలువ తెలియట్లేదు... ఆహారాన్ని చెత్తబుట్ట పాలు చేసే పిల్లల్ని చూసి ఈ మాట చాలాసార్లే అనుకుంటాం కదూ! అదేంత కష్టపడితే వస్తోందో పాపం వాళ్లకు మాత్రం ఏం తెలుసు? 'అమ్మ షాపు నుంచి సరకులు కొనుక్కొచ్చి ఇంట్లో వండుతుంది' అని అనుకుంటారు. అయితే ఆ కష్టమేదో రుచి చూపిస్తే చిన్నారులకు ఆహారం విలువ తెలుస్తుంది కదా అనుకున్నారు ప్రగతి చస్వాల్, ఆమె ప్రయత్నంతో వేలమంది చిన్నారి రైతులు సిద్ధమవు తున్నారు.**



అడ్వర్టైజ్మెంట్ రంగంలో దశాబ్దానికిపైగా అనుభవం. ప్రగతి. మంచి జీతం, గుర్తింపు. కానీ ఏదో లోటు, దానికి తోడు ఏదో తుది గడువులతో పోటీపడి అలసిపోయా అనిపించిందామెకు తిరిగి పుంజు కోవాలంటే కొంత విరామం కావాలనిపించి... ఉద్యోగానికి సెలవుపెట్టారు. ఈమెది ఢిల్లీ, సెలవుల్లో కొడుకుతో గడుపుతున్నప్పుడు... బాబు కూరగా యల్ని పక్కనపెట్టడం, వేస్ట్ అంటూ చెత్తబుట్టలో పడేయడం గమనించారు. స్నేహితులను కలిసినప్పుడు వాళ్ల పిల్లలూ ఇలాగే ఉండడం చూసి బాధేసిందామెకు రైతులు ఎంతో కష్టపడితే ఈ భోజనం మన పళ్లెంలోకి వస్తోంది. దాన్ని వృథా చేయడమంటే ఆ కష్టానికి విలువనివ్వనట్లే అనిపించింది. ఆహార విలువ తెలిసేలా ఏదైనా చేయాలనుకున్నానంటారు ప్రగతి. ఇంటి ఆవరణలోనే మొక్కల పెంపకం మొదలు పెట్టారామె. సేంద్రియ వ్యవసాయం, పర్మాకల్చర్‌ల్లో మెలకువలు తెలుసుకుంటూ 35 రకాల కూరగాయలు, పండ్లు పెంచారు. కొడుకునీ భాగస్వామ్యం చేశారు. దీని గురించి లోతుగా తగ్గకుండా ఇగ్నో నుంచి వ్యవసాయ కోర్సులూ చేశారు. ఈ విధమైన కొడుకులో వచ్చిన మార్పును గమనించారామె. 2017లో 'సో గుడ్ ఫౌండేషన్' కోసం ఇతర పిల్లలనూ ఎంపిక చేసింది. దీని ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులకు సాగు పాఠాలు చెప్పడమే కాదు, పిల్లలతో వ్యవసాయం చేయడమూ మొదలు పెట్టారు. ప్లాస్టిక్‌కి దూరంగా ఉంచుతూ రీయూజింగ్, రీసైక్లింగ్‌నీ నేర్పిస్తున్నారు. ఉచితంగా చేస్తూండటంతో పాఠశాలలూ ప్రగతికి అవకాశమిచ్చాయి. చేయడం ద్వారా ఎక్కువ నేర్చుకుంటారని భావిస్తున్నాను. దీనికోసం మూడు కరిక్యులమ్‌నీ రూపొందించారు. కొన్ని వానపాములు, కొన్నిరకాల పురుగులు పంటలకు ఎలా సాయపడతాయి, కొన్ని కాలాల్లోనే ఎందుకు పండుతాయి? వంటివీ నేర్పుతాం. ప్రతి విద్యార్థికీ కొన్ని మొక్కలను అప్పగిస్తా. దాంతో బాధ్యత తెలుస్తుంది. పిల్లలతో క్యాంపెయిన్లు, వర్క్షాపులూ ఉన్నారు. దీనితో వీళ్లూ ఇతరులకు నేర్పగలుగుతారు. సస్టెయినబిలిటీ ఒక జీవన విధానం. అది పాఠాలుగా నేర్చుకుంటే సరిపోదు. మట్టి నీళ్లు, చుట్టూ ఉండే జీవజాతులతో అనుబంధం ఏర్పరచుకోగలిగితేనే దానిపై ప్రేమ పెంచు కోగలుగుతారు. దీనికి బాల్యం సరైన ఎంపిక పిల్లలుగా ప్రయత్నిస్తేనే పెద్దయ్యాక ప్రకృతికి రక్షకులుగా మారతారు అంటూ ప్రగతి మూడో తరగతి నుంచి విద్యార్థులను ఎంచుకుంటారు. పండిన పంటను వాళ్లతోనే అమ్మిస్తారు. ఇప్పటి వరకు 7వేల మంది విద్యార్థులను విద్యార్థులుగా తీర్చిదిద్దారు. వాళ్లతో ఆహారవృథానీ ఆపగలిగారు. చిన్నారులను బుల్లి రైతులుగా, ప్రకృతి రక్షకులుగా తీర్చిదిద్దుతున్న ఈమె ప్రయత్నాన్ని అభినందించాల్సిందే కదూ! □



# హాబీ ఉంటే అంతా హ్యాపీ !

**పెయింటింగ్, అల్లికలు, సంగీతం.. ఇలా ఏదో ఒక హాబీ ఉంటే ఆరోగ్యానికి లాభం అంటున్నాయి పరిశోధనలు. సాధారణంగా మహిళల జీవితకాలం పురుషులకంటే ఎక్కువ. వయసు పెరిగేకొద్దీ శరీరంలో మార్పులు వస్తాయి.** దాంతో అనారోగ్య సమస్యలు వస్తాయి.



వీటికి చెక్ పెట్టడానికి హాబీలు మేలు చేస్తాయి.

♦ హాబీలు డెమెన్షియా నుంచి దూరంగా ఉంచి మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా న్యూరోప్లాస్టిసిటీని పెంచుతాయి. అంటే, నాడీవ్యవస్థ మార్పులకు లోనయ్యేలా, కొత్త అంశాలకు అలవాటుపడేలా, కొత్త వ్యవస్థలను రూపొందించుకునేలా సాయపడతాయి. ఈ వ్యవస్థలు హాబీతోపాటు ఇతర నైపుణ్యాలూ పెరిగేందుకు సాయపడుతాయి సంగీతం నేర్చుకునేవాళ్లు గణితంలోనూ రాణించడం లాంటి వాటి వెనక కారణం ఇదే కావొచ్చట. తరచూ ఇష్టమైన పనులు చేయడం వల్ల మెదడులో జీవరసాయన మార్పులు వచ్చి ఉత్తేజితమవుతుంది. మెదడును ఉపయోగించుకో లేదా పోగొట్టుకో అనే పరిస్థితి ఉంటుంది. కాబట్టి మనం ఎన్ని రకాల పనులు చేస్తే అంతగా మన మెదడు చురుకుగా మారుతుందన్నమాట.

♦ హాబీని ఆస్వాదిస్తూ సమయం గడపడంవల్ల ఆనందాన్ని కలిగించే రసాయానలైన ఎండార్ఫిన్లు విడుదలవుతాయి. ఇవి బిపినీ, అంతర్గత వాపు (ఇన్‌ఫ్లేమషన్)నీ తగ్గిస్తాయి. నిద్ర పట్టేలా చేస్తూ, వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు హాబీని కొనసాగించడంవల్ల క్రమంగా తగ్గుముఖం పడతాయనేది ఓ పరిశోధన.

♦. హాబీని కొనసాగిస్తే ఎనిమిది శాతం సంతోషం పెరుగు తుందనీ.. ఒత్తిడి, ఆందోళన 10 శాతం తగ్గుతాయనీ ఓ అధ్యయనం. పాడటం, వాద్య పరికరాలు వాయించడం, ఇతర రకాల కళలు ప్రదర్శించడం ద్వారా నలుగురిలో కలుస్తాం. ఫలితంగా ఆత్మ గౌరవమూ పెరుగు తుంది. కాబట్టి సమయం లేదనో మరో కారణం తోనో హాబీని పక్కన పెట్టేయొద్దు. □

**చెలి చిట్కా**

ఫ్రిజ్‌లో ఐసుగడ్డలుగా పేరుకోకుండా చూసుకోవాలి. ఎక్కువ మందంగా ఐస్ పేరుకున్నట్లయితే వెంటనే ఫ్రిజ్‌ఆఫ్ చేసి డీఫ్రాస్టింగ్ చేయాలి. □

# చేప రుచులు

**ఏడాదికోసారి మాత్రమే దొరికే వీటితో పులుసు పెట్టుకు తింటే అద్భుతః అనకుండా ఉండలేరు. అందేకేనేమో.. పుస్తెలు అమ్ముకునైనా పులసల పులుసు తినాలినసందేనంటారు గోదారోళ్లు. దీంతోపాటురకరకాల చేపల వేపుళ్లూ లాగించేద్దామా..**

## పులస పులుసు..

**కావలసినవి :** పులస ముక్కలు-కెజి, ఉల్లి పాయలు- మూడు, పచ్చిమిర్చి- పది, బెండ కాయలు ఆరు, చింతపండు- యాభై గ్రాములు, అల్లంవెల్లులి పేస్టు-రెండు టేబుల్‌స్పూన్లు (అప్పటికప్పుడు పేస్టు చేసుకోవాలి), కారం-నాలుగు టేబుల్‌స్పూన్లు, గరంమసాలా, ధనియాలు, జీలకర్ర పొడి-టీస్పూన్ చొప్పున, కొత్తిమీర తరుగు - గుప్పెడు, పసుపు, టీస్పూన్, ఉప్పు-తగినంత, నూనె-రిపడా (కాస్త ఎక్కువే పడుతుంది)



**తయారీ :** చేపలను గట్టి ఉప్పు, పసుపుతో శుభ్రం చేసి ముక్కలుగా కోయాలి. ఆ తర్వాత వీటిని కడగకూడదు. ఉల్లిపాయలను మిక్సీలో వేసి పేస్టు చేయాలి. చింతపండును ముందే నానబెట్టి పులుసు తీసుకోవాలి. పచ్చిమర్చిని నిలువుగా, బెండకాయలను రెండు ముక్కలుగా కోసుకోవాలి. వెడల్పాటి పాత్రలో నూనె పోసి వేడెక్కాక ఉల్లపాయ ముద్ద వేసి.. గోధుమరంగులోకి వచ్చాక అల్లంవెల్లుల్లి పేస్టు కలిపి వేయించాలి. ఇప్పుడు పచ్చిమర్చి, చేప ముక్కలు వేసి జాగ్రత్తగా కలపాలి. రెండు నిమిషాలు మగ్గనిచ్చి, చింతపండు రసం పోయాలి. తర్వాత అరలీటరు నీళ్లు పోసుకుని మూతపెట్టి, తక్కువ మంట మీద మరిగించాలి. మధ్యలో ఒకసారి పాత్ర రెండువైపులా బట్టతో పట్టుకుని కదపాలి. గరిట పెడితే ముక్కలు విరిగిపోతాయి. తర్వాత బెండకాయ ముక్కలు కొత్తమీర తురుము వేసి మూతపెట్టి మరగనివ్వాలి. మధ్యలోకదుపుతుండాలి. ఉప్పు, కారం సరిచూసుకునేఇ అవసరమైతే వేసి పులుసు దగ్గరపడిన తర్వాత దించేయాలి. ఈ పులుసును మట్టిపాత్రలో వండితే చాలా రుచిగా ఉంటుంది. తక్కువ మంట మీద ఎక్కువ సేపు మరిగించాలి.

## ఇగురు

**కావలసినవి :** చేప ముక్కలు-ఆరు, పసుపు-అర టీస్పూన్, ఉప్పు-తగినంత, ధనియాలు, జీలకర్ర-టీ స్పూన్ చొప్పున, అల్లం తురుము-రెండు టీస్పూన్లు, కారం - టీస్పూన్, ఎండుమిర్చి-నాలుగు, బిర్యానీ ఆకులు- రెండు, నల్ల జీలకర్ర-పావు టీస్పూన్, తరిగిన ఉల్లిపాయ- ఒకటి, పచ్చిమిర్చి- మూడు, ఆవనూనె- వేయించడానికి సరిపడా.



**తయారీ :** కాస్త పసుపు, ఉప్పువేసి చేప ముక్కలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. పెనం మీద నూనె పోసి వేడిచేసి, ముక్కలను గోధుమ రంగులోకి వచ్చేంత వరకూ వేయించాలి. వీటిని ప్లేటులోకి తీసుకుని స్టా ఆఫ్ చేయాలి. ఇప్పుడు ధనియాలు, అల్లం తురుము, కొంచెం పసుపు, కారం, ఉప్పు చిన్న గిన్నెలోకి తీసుకుని నీళ్లు పోసి కలపాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి నల్లజీలకర్ర, ఎండు మిర్చి వేయించాలి. ఇవి కొంచెం వేగాక బిర్యానీ ఆకులు, ఉల్లిపాయ ముక్కలు వేసి తక్కువ మంట మీద ఉడికించాలి. తర్వాత ముందుగా కలిపి పెట్టుకున్న మిశ్రమాన్ని వేసి కాస్త వేయించాలి. ఇప్పుడు చేప ముక్కలు జతచేసి కప్పు నీళ్లు పోసి.. ఆపైన చీల్చిన పచ్చిమిర్చిని వేయాలి. ముక్కలు మునిగేలా చేసి.. పావుగంటపాటు ఉడికించి వేడివేడిగా వడ్డించాలి. మధ్యస్థంగా ఉండే చేపలను చిన్న ముక్కలుగా కొయ్యకుండానూ ఇదే పద్ధతిలో కూర వండుకోవచ్చు.

## కొత్తిమీరతో...



**కావలసినవి :** చేపముక్కలు-ఆరు, పసుపు-టీస్పూన్, ఉల్లిపాయ-ఒకటి, ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి-నాలుగు, కొత్తిమీర-కట్ట, అల్లం ముక్క-ఒకటి, వెల్లుల్లి రెబ్బలు-మూడు, వేయించిన నువ్వులు, గోధుమపిండి-రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, ఆవనూనె-వేయించడానికి సరిపడా.

**తయారీ :** చేప ముక్కలను రెండు, మూడు సార్లు కడిగి శుభ్రంచేసుకోవాలి. బియ్యం కడుగుతో శుభ్రం చేస్తే నీచు వాసన రాకుండ ఉంటాయి. ఉల్లిపాయ, పచ్చిమర్చి, కొత్తిమీర, అల్లం వెల్లుల్లి మిక్సీలో వేసి మెత్తగా పేస్టు చేసుకోవాలి. అవసరమైతే కొన్ని నీళ్లు పోసుకోవాలిగానీ ఎక్కువైతే మిశ్రమం మరీ పలచగా అవుతుంది. దీన్ని చేప ముక్కలకు పట్టించి పావుగంటపాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. వేయించిన నువ్వులు, గోధుమపిండి గిన్నెలో వేసికలపాలి. కడాయిలోనూనె పోసి బాగా వేడిచేయాలి. ఇప్పుడు వేడి నూనెను చేప ముక్కల మీద పోసి.. ఆపైన నువ్వులు, గోధుమ పిండి మిశ్రమాన్ని చల్లాలి. రెండో వైపు కూడా ఇలాగే చేయాలి. తర్వాత పెనం మీద నూనె పోసి వేడిచేసి రెండు చేప ముక్కలను ఒకపక్క వేపాలి. తర్వాత మెల్లగా రెండో వైపు తిప్పి బంగారు రంగులోకి వచ్చేవరకూ వేయించాలి. వీటిపైన ముందే వేడి నూనో పోస్తాం కాబట్టి మళ్లీ కడాయిలో వేయించాల్సిన లఅవసరం లేదు. పెనం మీద కాల్చుకుంటే సరిపోతుంది. పలచగా, చక్రాల్లో కోసిన ఉల్లిపాయ ముక్కలతో నంజుకుని తింటే చాలా బాగుంటుంది. ఇష్టమైతే ఈ ముక్కల మీద కాస్త నిమ్మరసం కూడా పిండుకోవచ్చు.

## కరకరాడేలా ..

**కావలసినవి :** చేపముక్కలు-నాలుగు, మైదా-పావు కప్పు, పసుపు-టీ స్పూన్, నిమ్మరసం-టేబుల్ స్పూన్, ఉల్లిపాయ-ఒకటి, ఉప్పు-తగినంత, చిన్న అల్లంముక్క-ఒకటి, వెల్లుల్లి రెబ్బలు-రెండు, పచ్చిమిర్చి-మూడు, కొత్తిమీర తరుగు-గుప్పెడు, గుడ్లు-నాలుగు, మిరియాల పొడి-పావు టీస్పూన్, బ్రెడ్ పొడి-రెండు కప్పులు, ఆవనూనె-వేయించడానికి సరిపడా.



**తయారీ :** చేపముక్కలను శుభ్రంగా కడిగివ టిషూనయచ పేపర్‌తో నీళ్లు లేకుండా తుడవాలి. నిమ్మరసం, పసుపు, ఉప్పు పట్టించి మూతపెటినఓట అరగంటపాటు పక్కనుంచాలి. ఉల్లిపాయ, పచ్చిమర్చి, అల్లం, వెల్లుల్లి, కొత్తిమీర మిక్సీలో పేస్టు చేయాలి. ఈ మిశ్రమాన్ని చేప ముక్కలకు బాగా పట్టించి రెండు గంటలపాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. ఇప్పుడు రెండు గుడ్ల సొనలో కొంచెం ఉప్పు, మిరియాల పొడి, మైదా వేసికలిపి చేప ముక్కలకు బాగా పట్టించాలి. మరో పాత్రలో రెండు గుడ్లు కొట్టి, చిటికెడు ఉప్పు వేయాలి. వెడల్పాటి ప్లేట్‌లో బ్రెడ్‌పొడి, కొంచెం ఉప్పు, మిరియాల పొడి వేసికలిపి పక్కన పెట్టాలి. ముందుగా గుడ్ల మిశ్రమంలో చేప ముక్కలను ముంచి తీసి.. బ్రెడ్ పొడిలో దొర్లించాలి. ముక్కల మీద పొడి పరుచుకునేలా స్పూన్‌తో సర్దాలి. కడాయిలో నూనె పోసి బాగా వేడిచేసి, తగ్గించాలి. తర్వాత మధ్యస్థంగా ఉండే మంట మీద ఒక్కో ముక్కనూ జాగ్రత్తగా వేయించి తీస్తే కరకరలాడే చేపల వేపుడు సిద్ధం.

## గసగసాలతో..

**కావలసినవి :** చేపముక్కలు-ఆరు, పసుపు-టీస్పూన్, గసగసాలు-వంద గ్రాములు, పచ్చిమిర్చి-నాలుగు, అల్లం-వెల్లుల్లి పేస్టు - రెండు టేబుల్ స్పూన్లు, కొత్తమీర- చిన్న కట్ట, ఉప్పు-తగినంత, ఆవనూనె-వేయించడానికి సరిపడా.




**తయారీ :** చేప ముక్కలను శుభ్రంగా కడిగి పసుపు, కాస్త ఉప్పు పట్టించి పక్కన పెట్టాలి. గసగసాలు, పచ్చిమిర్చి, అల్లం-వెల్లుల్లి పేస్టు, కొత్తిమీర, కొంచెం ఉప్పు మిక్సీలో వేసి మెత్తని పేస్టులా చేయాలి. ఈ మిశ్రమాన్ని చేప ముక్కలకు పట్టించి గంట సేపు ఫ్రిజ్‌లో పెట్టాలి. ఫ్రిజ్ లోంచి తీసిన వెంటనే వేయిస్తే..ఎక్కువ నూనె పీల్చుకుంటాయి. అరగంటపాటు బైట పెట్టిన తర్వాత కడాయిలో నూనె పోసి వేడిచేయాలి. ముందుగా నూనెను ఎక్కువ మంట మీద వేడిచేయాలి. తర్వాత మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు ముక్కల చొప్పున గోధుమ రంగులోకి మారేంతవరకూ వేయించాలి. వర్షం పడుతున్నప్పుడు వేడి వేడిగా వీటిని తింటేఆ మజానే వేరు. □

# క్రీస్తు ప్రేమను చాటుదాం..

**అంతర్వాణి**

'వాడింక దూరముగా ఉన్నప్పుడు తండ్రి వానిని చూచి కనికరపడి, పరుగెత్తి వాని మెడమీదపడి ముద్దుపెట్టుకొనెను' (లూకా 15:20), 'ప్రభువు ఆమెను చూచి ఆమెయందు కనికరపడి-ఏడవవద్దని ఆమెతో చెప్పి, దగ్గరకు వచ్చి పాడెను ముట్టగా మోయుచున్నవారు నిలిచిరి. ఆయన చిన్నవాడా, లెమ్మని నీతో చెప్పుచున్నాననగా, ఆ చనిపోయిన వాడు లేచి కూర్చుండి మాటాడసాగెను, ఆయన అతనిని తల్లికి అప్పగించెను' (లూకా 7:13-15). ఈ రెండు ఉదంతాలను గమనిస్తే యేసుక్రీస్తు మనసును గ్రహించవచ్చు. ఆయన ప్రేమామయుడే కాదు, కనికరం, దయగల దేవుడు. 'యెహోవా దయాదాక్షిణ్య పూర్ణుడు, దీర్ఘశాంతుడు కృపాసమృద్ధిగలలాడు' (కీర్తన 103:8). దేవుడి పని చేసేవారు ఎవరైనా ఆయనకు ఉన్న మనసు కలిగి ఉండాలి. 'క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగి యుండుడి' (ఫిలిప్పీ 2:5). యేసుక్రీస్తు దేవాదిదేవుడు అయినా మానవుడిగా జన్మించి, మానవుడిగా జీవించాడు. ఆయన ప్రేమలో ఎక్కడా మార్పులేదు. కనికరం చూపడమే దేవుడికి ఇష్టం. ఈ మనసు మనకు కూడా ఉండాలి. సంఘంలో మనతోటివారిపట్ల ప్రేమ, కనికరం చూపాలి. దేవుడు ఏవిధంగా తగ్గించుకున్నాడో మనం కూడా అన్నివిషయాల్లో తగ్గింపు స్వభావాన్ని చూపాల్సిందే. అంతేకాదు మనం చేసే ఏపని అయినా అది దేవుడికే మహిమకరంగా చేయాలి. దేవుడు తన కనికరం బట్టి తన సేవకుడిని బహుగా హెచ్చించినప్పుడు అందుకు ఉప్పొంగిపోకూడదు. చాలామంది సేవకుల్లో తగ్గింపు స్వభావం కనిపించడం లేదు. దేవుడు తమకు ఇచ్చిన వరాలను తమ గొప్పతనంగా భావిస్తూ, పేరు, డబ్బును సంపాదించుకుంటున్నారు. దేవుడి మందపై కనికరాన్ని చూపడం లేదు కదా, ఆ మంద ద్వారా తాము ఉన్నతశిఖరాలకు ఎదగాలని భావిస్తున్నారు. దేవుడి పనిని ఆయన విధానంలో ఆయనకు మాత్రమే మహిమ చెందాలా చేయాలి. దేవుడు మనల్ని ఏవిధంగా దీవించినా అదంతా ఆయన కృప, కనికరంగా భావించాలే తప్ప తమ టాలెంట్ బట్టి అని భావించకూడదు. మనం ఎప్పుడూ ఇతరులను ప్రోత్సహించే వారిగా, సాయం చేసేవారిగా ఉండాలి. అప్పుడే మనవల్ల దేవుడికి మహిమ, సంఘానికి క్షేమం, సంఘస్తులకు ఆధ్యాత్మిక ఎదుగుదలకు మనం బాటలు వేసినవారంగా ఉండగలం. ఈవిధంగా ఉండేందుకు దేవుడు మనకు సాయం చేయునుగాక..



-పి.వాణిపుష్ప

# కనుల కోసం..


కంటికి దగ్గరగా వున్న వస్తువును ఒకసారి వెంటనే దూరాన వున్న వస్తువును దేనినైనా చూడాలి. ఈ విధంగా ఐదుసార్లు చేయాలి కంటిచివర్ల నుంచి ఒకసారి కుడి వైపుకు మరో సారి ఎడమ వైపుకు చూడాలి. ఇలా చూసేటప్పుడు కను గుడ్లను వీలైనంత వరకు కంటి చివరవైపు తేవాలి. ఇలా కనీసం పదిసార్లు చేయాలి. కనురెప్పలను ఐదుసార్లు మూయాలి. □

## వుషు ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అపర్ణ, కరీనా, శివాని




**న్యూఢిల్లీ:** వుషు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అపర్ణ, కరీనా, శివాని ఫైనల్స్ కు, పురుషుల 56 కేజీల విభాగంలో సాగర్ దహియా సెమీఫైనల్‌లోకి దూసుకెళ్లాడు. బ్రెజిల్‌లోని బ్రెసిలియాలో శనివారం జరిగిన 17వ ప్రపంచ వుషు ఛాంపియన్‌షిప్‌లో భారత్ అద్భుత ప్రదర్శన ఇచ్చింది, ముగ్గురు మహిళలు ఫైనల్స్ కు చేరుకోగా, ఇద్దరు పురుషులు నాకౌట్ దశల్లో పురోగతి సాధించారు. మహిళల 52 కిలోల సెమీఫైనల్లో అపర్ణ ఇండోనేషియాకు చెందిన థరిసా డీ ఫ్లోరింటినాను ఓడించి బంగారు పతక పోరులో స్థానం సంపాదించుకుంది. అలాగే 60 కిలోల విభాగంలో కరీనా కౌశిక్ బ్రెజిల్‌కు చెందిన నథాలియా బ్రిక్వేసి సిల్వాను, 5 కిలోల విభాగంలో పోటీ పడుతున్న శివాని రష్యాకు చెందిన ఎకటెరినా వాల్చుక్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకున్నారు. ఇక పురుషుల జట్టులో, సాగర్ దహియా 56 కిలోల సెమీఫైనల్‌కు చేరుకున్నాడు.

## యుఎస్ ఓపెన్‌లో అల్కరాజ్ చేతిలో జొకోవిచ్ చిత్తు



**న్యూఢిల్లీ:** జొకోవిచ్‌ను ఓడించి అల్కరాజ్ యుఎస్ ఓపెన్ 2025 ఫైనల్‌కు చేరుకున్నాడు. యుఎస్ ఓపెన్ ఫైనల్‌కు రెండవ సీడ్ కార్లోస్ అల్కరాజ్ 6-4, 7-6(4), 6-2 తేడాతో 24 సార్లు మేజర్ విజేత నోవాక్ జొకోవిచ్‌ను చిత్తు చేసి విజయం సాధించాడు. తొలి గేమ్‌లో బేస్‌లైన్ దాటి షాట్ పంపినప్పుడు జొకోవిచ్ తన సర్వ్‌ను వదులుకుని. మొదటి సెట్‌లో ఒక్క బ్రేక్ పాయింట్ అవకాశాన్ని కూడా సృష్టించలేకపోయాడు. ఏడో సీడ్ అల్కరాజ్ రెండో గేమ్‌లో బ్రేక్ పాయింట్‌ను గోల్‌గా మార్చడానికి అద్భుతమైన బ్యాక్‌హ్యాండ్‌ను పంపాడు. అయితే, ఐదవ గేమ్‌లో అల్కరాజ్ 16షాట్ల ర్యాలీని తట్టుకుని, బేస్‌లైన్ నుండి వచ్చిన అవకాశాన్ని గోల్‌గా మార్చి తర్వాత బ్రేక్ పాయింట్‌ను ఏర్పాటు చేశాడు. ట్రైబ్రేక్‌లో 0-2 తేడాతోజొకోవిచ్ వెనుకబడిపయాడు. ఆ తర్వాత జొకోవిచ్ మూడవ సెట్‌లోని నాల్గవ గేమ్‌లో డబుల్ ఫాల్ట్‌తో అతనికి బ్రేక్ పాయింట్‌ను బహుమతిగా ఇచ్చాడు. మ్యాచ్ చివరి పాయింట్ వద్ద జొకోవిచ్ మరో డబుల్ ఫాల్ట్ కొట్టాడు. అల్కరాజ్ తదుపరి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ జానిక్ సిన్నర్ లేదా కెనడాకు చెందిన 25వ సీడ్ ఫెలిక్స్ అగర్‌అలియాసిమ్‌తో తలపడతాడు.

### మహిళల హాకీ ఆసియా కప్..
## జపాన్‌ను 2-2తో డ్రాగా ముగించిన భారత్

**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025లో భారత్, జపాన్‌కు మధ్య జరిగిన మ్యాచ్ డ్రా అయింది. చైనాలోని హాంగ్‌జౌలో శనివారం జరిగిన మహిళల హాకీ ఆసియా కప్‌లో పూల్ బిలో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో జపాన్‌ను 2-2తో డ్రాగా ముగించడంలో నవనీత్ కౌర్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచింది. భారత్ తరఫున రుతుజా దాదాసో పిసల్ (30వ నిముషం), నవనీత్ (60) గోల్స్ చేయగా, జపాన్ తరఫున హిరోకా మురయామా (10), చికో ఫుజిబయాషి (58వ నిముషం) గోల్స్ చేశారు. తొలి క్వార్టర్ లో 10వ నిమిషంలో హిరోకా మురాయమా గోల్ చేయడంతో జపాన్ ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో క్వార్టర్ లో 30 సెకన్ల కంటే తక్కువ సమయంలో రుతుజా



దాదాసో పిసల్ గోల్ చేసి స్కోరును సమం చేసింది. మ్యాచ్ ముగియడానికి మూడు నిమిషాల కంటే తక్కువ సమయం ఉండగానే, చివరి క్వార్టర్‌లో చికో ఫుజిబయాషి పెనాల్టీ స్ట్రోక్ ద్వారా జపాన్ గోల్ చేసి మ్యాచ్‌లో రెండోసారి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత భారత గోల్ కీపర్ బిచ్చు దేవిని ప్రత్యామ్నాయంగా ఆట వెలుపల ఉంచారు. మ్యాచ్ చివరి క్షణాల్లో ప్రధాన కోచ్ హారేంద్ర సింగ్ అదనపు అవుట్‌ఫీల్డ్ ప్లేయర్‌ను ఎంచుకున్నాడు. పూర్తి సమయం హూటర్ మోగడానికి ముందు వెనుకబడిన జట్టు పెనాల్టీ కార్నర్ మిల్లీ సెకన్లను గెలుచుకుంది. నవనీత్ బంతిని గోల్‌లోకి డ్రిల్ చేసి మ్యాచ్‌ను డ్రా గా ముగించి భారతదేశాన్ని తన గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిపింది.




### ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్
## సెమీఫైనల్స్‌కు జైస్మిన్, ఫోగట్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మహిళా బాక్సర్లు జైస్మిన్ లంబోరియా, నీరజ్ ఫోగట్ సెమీఫైనల్స్ కు, పురుషుల బాక్సింగ్‌లో నరేందర్ బెర్వాల్, సుమిత్ కుందు కూడా ప్రీక్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నారు. ఇంగ్లాండ్‌లోని లివర్‌పూల్‌లో జరిగిన ఈ పోటీల్లో మహిళ విభాగంలో జైస్మిన్ (57 కిలోలు), నీరజ్ ఫోగట్ (65 కిలోలు) ప్రీక్వార్టర్ ఫైనల్స్ కు దూసుకెళ్లారు. జైస్మిన్ ఆధిపత్య ఆరంభాన్ని ఇచ్చింది, ఉక్రేనియన్ బాక్సర్ డారియాఓల్హా హుతారినాపై ఏకగ్రీవంగా 5-0తో బౌట్‌ను గెలుచుకుంది. మరోవైపు, నీరజ్ వారి రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో ఫిన్నిష్ బాక్సర్ క్రిస్టా కోవలైనెన్‌ను తృటిలో ఓడించి 29-28 స్కోరుతో 32 స్ప్లిట్ డెసిషన్ విజయాన్ని సాధించారు. పురుష బాక్సర్లు సుమిత్ కుందు (75 కిలోలు), నరేందర్ బెర్వాల్ (90+ కిలోలు) రెండవ రోజున నాలుగు బౌట్‌లలో నాలుగు విజయాలు సాధించారు. నరేందర్, ఐరిష్ బాక్సర్ మార్టిన్ క్రిస్టోఫర్ మెక్‌డొనాగ్‌పై 4-1 స్ప్లిట్ నిర్ణయంతో తన రౌండ్ ఆఫ్ 32 బౌట్‌ను గెలిచాడు. అతను తొలి రౌండ్ పేలవంగా ఆడి మార్టిన్‌పై స్పష్టమైన పంచ్‌లు వేయలేకపోయాడు. దీంతో న్యాయమూర్తులు ఐరిష్ బాక్సర్‌కు అనుకూలంగా 4-1 తీర్పు ఇవ్వవలసి వచ్చింది. కానీ, మార్టిన్‌పై నరేందర్ స్ట్రైయిట్ పంచ్‌లతో 2, 3 రౌండ్లలో ఆధిపత్యం చెలాయించి ప్రీక్వార్టర్ ఫైనల్స్ కు చేరాడు. సుమిత్ రౌండ్ ఆఫ్ 32 బౌట్‌లో జోర్డాన్‌కు చెందిన మొహమ్మద్ అల్ హుస్సేన్‌పై 5-0 తేడాతో గెలుపొందాడు.

### జట్టులో సెలక్టైనా
## నో ఛాన్స్
### వీరంతా బెంచ్‌కే పరిమితం
### ఒక్క మ్యాచ్‌లోనూ ఆడని ప్లేయర్లు

ఆట




**న్యూఢిల్లీ:** 2025 ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుండి యుఎఈ లో ప్రారంభమవుతుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. యుఎఈ తో పాటు, భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఒమన్, శ్రీలంక, హాంకాంగ్ ఇందులో ఉన్నాయి. ఈసారి టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఇక ప్రతి పెద్ద టోర్నమెంట్‌లో, చాలా మంది ఆటగాళ్ళు బెంచ్ మీదే ఉంటారు. ఎంపికైనా వారికి మ్యాచ్‌లో ఆడే ఛాన్స్ రాదు. ఈ ఆసియా కప్‌లో కూడా ఇలా జరిగే అవకాశాలు ఉన్నాయి. అటువంటి వారిలో అనుభవజ్ఞుడైన వికెట్ కీపర్ నూరుల్ హసన్ ఒకరు. బంగ్లాదేశ్ జట్టులో అతడు చోటు దక్కించుకున్నాడు. జట్టు కెప్టెన్ లిటన్ దాస్ కూడా వికెట్ కీపర్. నూరుల్ కు నెదర్లాండ్స్ తో జరిగిన ఒకే ఒక మ్యాచ్‌లో అవకాశం లభించింది. 2022 తర్వాత అతను ఆ జట్టు తరపున ఆడిన ఏకైక టీ20 ఇది. అలాగే పాకిస్తాన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో హసన్ అలీకి చోటు దక్కుతుందనే ఆశ చాలా తక్కువ. అతనిని జట్టులోకి తీసుకోవడం చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో, అతను దాదాపు 9 ఎకానమీ రేటుతో పరుగులు ఇస్తాడు. భారత జట్టులో అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా రూపంలో ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. శివం దూబే, హార్దిక్ పాండ్యా కూడా ఉన్నారు. అటువంటి పరిస్థితిలో, హర్షిత్ రాణాకు అవకాశం లభించే అవకాశం లేదు. ఇప్పటివరకు అతను ఒకే ఒక టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు, అది కూడా కంకషన్ ప్రత్యామ్నాయంగా మాత్రమే. దర్వేష్ రసూలి ఇప్పటివరకు ఆఫ్ఘనిస్తాన్ తరఫున 12 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో అతను కేవలం 15 సగటుతో మరియు 112 స్ట్రైక్ రేట్‌తో 149 పరుగులు చేశాడు. అందుకే అతనికి ప్లేయింగ్ ఎలెవెన్‌లో అవకాశం రావడం కష్టంగా అనిపిస్తుంది. శ్రీలంక గురించి చెప్పాలంటే, చమిక కరుణరత్నే ఆసియా కప్ 2025లో ఒక్క మ్యాచ్ కూడా ఆడటం కష్టంగా అనిపిస్తుంది. గత రెండేళ్లలో, అతను శ్రీలంక తరపున రెండు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అందులో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.

## గ్రాండ్ స్విస్‌లో వైశాలి రెండో విజయం




### ప్రజ్ఞా అర్జున్ హ్యాట్రిక్

**న్యూఢిల్లీ:** గ్రాండ్ స్విస్-2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ల దూసుకుపోతున్నారు. ఆర్ వైశాలి వరుసగా రెండో విజయాన్ని నమోదు చేయగా, ప్రజ్ఞానంద, ఎరిగైసి అర్జున్ తదితరులు రౌండ్ 2లో తమ తొలి హ్యాట్రిక్ గెలుపు సాధించారు. ఉజ్బెకిస్తాన్‌లో జరిగిన సిల్క్ రోడ్ ఎక్స్‌పోలో డిఫెండింగ్ ఛాంపియన్, గ్రాండ్‌మాస్టర్ వైశాలి, మొదటి రెండు రౌండ్లలో వరుస విజయాలతో తన గ్రాండ్ స్విస్ టోర్నమెంట్‌ను ప్రారంభించింది. ఈ మ్యాచ్‌లో వైశాలి నెదర్లాండ్స్‌కు చెందిన ఎలైన్ రోబర్స్‌ను బ్లాక్ పావులతో ఓడించి తన విజయ ఊపును కొనసాగించి, ఆస్ట్రియాకు చెందిన ఓల్గా బెడెల్కాతో కలిసి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఓపెన్ కేటగిరీలో, విజయాలతో తమ ప్రచారాన్ని ప్రారంభించిన విదిత్ గుజరాతీ, గుకేష్ దొమ్మరాజు, రెండవ రౌండ్‌లో డ్రాగా ఆడి, స్టాండింగ్స్‌లో దిగజారారు. డిఫెండింగ్ ఛాంపియన్ విదిత్, అభిమన్యు పురాణిక్ తో కలిసి ఆడిన ఈ మ్యాచ్‌లో 38 మూవ్‌ల డ్రాతో ఇద్దరు ఆటగాళ్లు 98 శాతం ఖచ్చితత్వంతో రాణించారు. ఇక గుకేష్ తుర్కియేకు చెందిన యాగిజ్ కాన్ ఎర్డోగ్మస్‌తో 46 మూవ్‌ల డ్రాగా ఆడాడు. ఇతర అగ్రశ్రేణి భారత గ్రాండ్‌మాస్టర్లు, ఆర్. పరాజ్ఞానంద, ఎరిగైసి అర్జున్ తమ తొలి రౌండ్ మ్యాచ్‌లలో డ్రాగా ముగిసిన తర్వాత చివరకు విజయాల బాటలోకి వచ్చారు. అర్జున్ నల్లటి పావులతో అర్మేనియాకు చెందిన హైక్ మార్టిరోస్యన్ పై, ప్రజ్ఞానంధ తెల్లటి పావులతో రష్యాకు చెందిన ఇవాన్ జెమ్లియాన్స్కీపై విజయం సాధించారు. అలాగే నిహాల్ సరిన్, లియోన్ మెండోంకా రెండవ రౌండ్‌లో టోర్నమెంట్‌లో తమ మొదటి విజయాన్ని సాధించారు.

### వాణిజ్యం
### మంచి రిటర్నుల కోసం సావరిన్
## గోల్డ్‌బాండ్స్ మేలు!



**ముంబయి, సెప్టెంబరు 6:** బంగారంపై పెట్టుబడి కోసం ఫిజికల్ గోల్డ్, డిజిటల్ గోల్డ్, గోల్డ్ ఈటీఎఫ్, గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ ఇలా చాలానే ఉన్నా సావరిన్ గోల్డ్‌బాండ్స్ మంచి పెట్టుబడి సాధనంగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. గతంలో సావరిన్ గోల్డ్ బాండ్స్ అన్నింటికంటే బెస్ట్ ఆప్షన్‌గా ఉండేది. ఇక్కడ బంగారాన్ని కొనుగోలు చేసి ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. మనకు బంగారం రాదు కానీ బంగారం పెరిగిన దానికి అను గుణంగా నగదు వస్తుంది. ఇక్కడ 8 సంవత్సరం కాల పరిమితి ఉంటుంది కానీ ఐదేళ్ల దాటాక కూడా ముందుగానే తీసుకునేందుకు ఆప్షన్ ఉంటుంది. ఇప్పుడు ఐదేళ్ల గడిచిన సావరిన్ గోల్డ్ బాండ్ ఒక ట్రాంచీకి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. ముందస్తు విమోచన ధర ప్రకటించింది. అదే గోల్డ్ బాండ్ 2020-21 సిరీస్ 6. దీనిని 2020, సెప్టెంబర్ 8న కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్బీఐ ఇష్యూ చేసింది. ఈసారి సెప్టెంబర్ 7,8 హాలిడేస్ ఉన్న క్రమంలో సెప్టెంబర్ 6నే రిడీమ్ చేసుకునేందుకు డేట్‌గా ప్రకటించింది. ఇండియా బులియన్ అండ్ జువెల్లర్స్ అసోసియేషన్ ధరల్ని బట్టి ఆర్బీఐ దీనిని ఖరారు చేస్తుంది. ఇప్పుడు ఈ సిరీస్‌కు సంబంధించి గోల్డ్ బాండ్ రిడెంప్షన్ ధర యూనిట్‌కు రూ. 10,610 గా పేర్కొంది. ఇది సెప్టెంబర్ 3,4,5 తేదీల్లో బంగారం ధరకు సంబంధించి సగటు ధర అని చెప్పొచ్చు. దీని ఇష్యూ ధర అంటే 2020 లో ప్రకటించిన ధర గ్రాము లేదా యూనిట్‌కు రూ. 5,117 గా ఉంది. ఇంకా ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసి డిజిటల్ మోడ్‌లో పేమెంట్ చేస్తే ఇక్కడ గ్రాముపై రూ. 50 డిస్కౌంట్ లభిస్తుంది. అంటే ఇక్కడ రూ. 5,067 కే ఒక యూనిట్ వచ్చిందన్నమాట. ఉదాహరణకు రూ. 1 లక్ష ఇన్వెస్ట్ చేసి గోల్డ్ బాండ్ యూనిట్లు కొనుగోలు చేస్తే ఇష్యూ ధర రూ. 5067 చొప్పున రూ. 1 లక్షకు 19.73 గ్రాముల బంగారం వచ్చేది. ఇక ఇక్కడ ఇప్పటి ధర రూ. 10,610 తో చూస్తే ఇది రూ. 2,09,394 అయింది. దీనికి ఇంకా 2.50 శాతం వడ్డీ రేటు అదనం. అంటే రూ. లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి రూ. 1.10 లక్షలకుపైగా లాభం వస్తుందని బాండ్ ఇన్వెస్టర్లు పేర్కొంటుండటంతో సహజంగానే కొనుగోలుకు ఆసక్తి పెరుగుతోంది.

### జియో ఐపిఒ వచ్చే
## యేడాది తెచ్చేస్తాం!
### ముకేష్ అంబాని

**ముంబయి,సెప్టెంబరు 6:** వచ్చే ఏడాది మొదటి అర్థభాగంలో రిలయన్స్ వార్షిక సర్వసభ్య సమావేశంతోపాటు జియో ఐపిఒ కూడా ఉంటుందని రిల్ అధినేత ముకేష్ అంబాని ప్రకటించారు. భారతదేశం ప్రస్తుతం పురోగ



మిస్తోందని అన్నారు. చాలాకాలంగా ఎదురు చూస్తున్న జియో ఐపిఒపై ఆయన మాట్లా డుతూ ఐపిఒకోసం అనిన ఏర్పాట్లు పూర్తి చేసిన తర్వాత 2026 మొదటి అర్ధభాగంలో తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతాయని అన్నారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఉన్నప్పటికీ భారత్ మరింత అభివృద్ధిలోకి దూసుకువెళుతున్నదని, అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరని అన్నారు. ఇప్పటికే భారత్ ప్రపంచంలోని నాలుగో ఆర్థిక వ్యవస్థ దేశంగా నమోదయిందని, ప్రధానిమోడీ నాయకత్వం లో భారత్ జిడిపి అన్ని ప్రధాన ఆర్థిక వ్యవ స్థలతో పోలిస్తే శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. భారత్ ప్రపంచ నమూ నాను కాపీచేయాల్సిన అవసరంమనకు లేదని, మనకు మన సొంత ప్రణాళిక ఉం దని, మన సొంతమైన ఇండియా ఫస్ట్‌మో డల్‌ను సృష్టించగల సామర్థ్యం మనకు ఉం దని అన్నారు. లోతైన సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగించి మా మోడల్ భారత్ దేశ భద్రతను బలోపేతంచేస్తుందన్నారు. ఇది ప్రజలజీవితాలనుమెరుగుపరుస్తుందని పర్యా వరణాన్నికాపాడుతుందని అంబాని అన్నారు.




## జీఎస్టీ హేతుబద్ధీకరణ ఏకగ్రీవ ఆమోదంతోనే
### రాష్ట్రాల ఆర్థికమంత్రులకు కేంద్ర మంత్రి నిర్మలమ్మ లేఖలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** జీఎస్టీ శ్లాబులను కుదించి రెండు శ్లాబ్‌లకే పరిమితంచేస్తూ కేంద్రంచేపట్టిన జీఎస్టీ సంస్కరణలకు రాష్ట్రాలు మద్దతు ఇవ్వడంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్యమం త్రులు, ఆర్థిక మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. జీఎస్టీ మండలికి ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఛైర్మన్‌గా వ్యవహ రిస్తారు.

ఈనెల 3వ తేదీనే సమావేశం అయిన మండలి మొత్తం పన్ను శ్లాబ్‌లనుప్రక్షాళనచేసి హేతుబద్ధీకరించారు. ఈనెల 22వ తేదీనుంచి అమలుకు వస్తున్న ఈ కొత్తశ్లాబులు సామాన్య,మధ్యతరగతి, వాణిజ్యవర్గాలకు ఎంతో మేలుచేస్తుందని ప్రధానిమోడీనుంచి కేంద్రమంత్రులు అందరూ ప్రకటించారు. ఈనేపథ్యంలో ప్రక్షాళనకు జీఎస్టీమండలిలో సభ్యులుగా ఉన్న అన్ని రాష్ట్రాలుమద్దతివ్వడంపై నిర్మలా సీతారామన్ హర్షం వ్యక్తంచేస్తూ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థికమంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి రాష్ట్ర ఆర్థిక మంత్రికి స్వయంగా తాను లేఖ రాసి మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపానని ఆమె అన్నారు. అలాగే జీఎస్టీ మండలి కూడా రాబడినష్టంపైనా పరిహారం అందించేందుకు కేంద్రం ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడంపై ఆమె హర్షం ప్రకటించారు.

ప్రస్తుతం శ్లాబుల్లో ఐదుశాతం మొత్తం సామాన్య మధ్యతరగతి కేటగిరీదేనని, 18శాతం మిగిలిన రంగాలకు ఉంటుందన్నారు. అలాగే 40శాతం శ్లాబ్ కేవలం లగ్జరీ, నాన్ ఆల్కహాలిక్ పానీయాలకు మాత్రమే విధిస్తామని చెప్పినసంగతి తెలిసిందే.

## కాసులు కురిపిస్తున్న పెన్నీ స్టాక్!




**ముంబయి, సెప్టెంబరు 6:** స్టాక్ మార్కెట్లలో పెన్నీ స్టాక్స్‌పై రిటైల్ ఇన్వెస్టర్లు సహజంగానే దృష్టి పెంచుతూ ఉంటారు. అతిచిన్న మొత్తంతో ఉన్న ఈ స్టాక్స్ ధరలు కంపెనీ పనితీరును బట్టి, ఆర్థిక పరిపుష్టినిబట్టి 52 వారాల గరిష్టాన్ని కూడా చేరుకుంటాయి. అందువల్లనే ఈ స్టాక్స్ ఎక్కువ కొనుగోలుదారులను ఊరిస్తుం టాయి. ఎక్కువగా ఎస్ఎంఇ కేటగిరీలోనే ఇలాంటి స్టాక్స్ కనిపిస్తుంటాయి. వరుసగా అప్పర్ సర్క్యూట్లు కొడుతూ అనతి కాలంలోనే ఇన్వెస్టర్లకు మల్టీ బ్యాగర్ రిటర్న్స్ అందిస్తుంటాయి. ఇందుకోసం మార్కెట్లను జాగ్రత్తగా పరిశీలించడం ముఖ్యం. ఏ కంపెనీ నుంచి ఎలాంటి ప్రకటనలు వస్తున్నాయి ఫ్యూచర్ ప్లాన్స్ ఏంటి ఫలితాలు ఎలా వస్తున్నాయి ఇలా అన్నీ గమనిస్తే ఈజీగానే మంచి రిటర్నులిచ్చే పెన్నీస్టాక్స్ గుర్తించవచ్చు..ఇప్పుడు గత కొద్ది రోజులుగా వరుసగా పెరుగుతూ కాసుల పంట పండిస్తున్న ఒక స్టాక్ గురించి చూస్తే అదే సెల్విన్ ట్రేడర్స్ లిమిటెడ్. ఈ పెన్నీ స్టాక్ ఒకటి, రెండు కాదు.. ఏకంగా వరుసగా 25 ట్రేడింగ్ సెషన్లలో అప్పర్ సర్క్యూట్ కొడుతూనే వచ్చింది. దీంతో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిం చింది. ఇది పశ్చిమ బెంగాల్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వర్తిస్తున్న ఒక కమర్షియల్ సర్వీసెస్ కంపెనీ. వరుస అప్పర్ సర్క్యూట్ల నేపథ్యంలో ఈ స్టాక్‌పై సోమవారం దృష్టి కేంద్రీకరించాలి. గురువారం సెషన్‌లో ఈ స్టాక్ ధర రూ. 11.84 వద్ద ముగియగా.. శుక్రవారం రోజు 2 శాతం అప్పర్ సర్క్యూట్‌తో రూ. 12.07 వద్ద స్థిరపడింది.

ఈ స్టాక్ అప్పర్ సర్క్యూట్ లిమిట్ 2 శాతంగానే ఉంది. అంటే రోజూ 2 శాతం చొప్పున పెరుగుతూ పోతోంది. ఈ కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 277.52 కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 12.07 కాగా.. కనిష్ట ధర రూ. 2.71 గా ఉంది. ఈ క్రమంలోనే గత 5 రోజుల్లో ఈ స్టాక్ ధర 8 శాతానికిపైగా పెరిగింది. నెలలో 47 శాతానికిపైగా పెరిగింది. ఆగస్ట్ 1 నుంచి ఈ స్టాక్ అప్పర్ సర్క్యూట్ కొడుతుంది. గత 6 నెలల్లో 260 శాతానికిపైగా పుంజుకుంది.



## 9న ఐఫోన్ 17 సిరీస్ విడుదల!

**బెంగళూరు, సెప్టెంబరు 6:** టెక్ దిగ్గజం యాపి ల్ తన కొత్త ఐఫోన్ సిరీస్‌ను ఆవిష్కరిం చేందుకు సిద్ధమైంది. 'డ్రాపింగ్' పేరుతో వచ్చే సెప్టెంబర్ 9న నిర్వహించనున్న ప్రత్యేక ఈవెంట్‌లో ఐఫోన్ 17 సిరీస్‌ను అధికారికంగా లాంచ్ చేయనుంది. ఈసారి ఐఫోన్ డిజైన్‌లో గత ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా భారీ మార్పులు ఉండబోతున్నా యని, 'ప్లస్' మోడల్ స్థానంలో సరికొత్తగా 'ఐఫోన్ 17 ఎయిర్'ను పరిచయం చేస్తున్న ట్లు అంచనా. కొత్తగా రాబోయే ఐఫోన్ 17 ఎయిర్ కేవలం 5.5 మిల్లీమీటర్ల మందంతో అత్యంత సన్నని ఐఫోన్‌గా రికార్డు సృష్టించే అవకాశం ఉంది. మ్యాక్‌బుక్ ఎయిర్, ఐప్యా డ్ ఎయిర్ స్ఫూర్తితో దీనిని రూపొందించారు. ఇందులో 6.6 అంగుళాల స్క్రీన్, ప్రోమోషన్ సపోర్ట్, ఏ19 ప్రాసెసర్ వంటి ఫీచర్లు ఉంటాయి. బేసిక్ ఐఫోన్ 17తో పాటు ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ మోడళ్లు కూడా విడుదల కానున్నాయి. ఐఫోన్ 17 ప్రో కెమెరాలో మార్పులున్నాయి. ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ మోడల్‌లో సుమారు 5,000ఎంఏహెచ్ సామర్థ్యంతో ఇప్పటివరకూ ఐఫోన్లలో కెల్లా అతిపెద్ద బ్యాటరీని అమర్చనున్నట్లు తెలుస్తోంది. ఇది ప్రస్తుత ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ (4,676ఎంఎహెచ్) కంటే ఎక్కువ. ఆకుపచ్చ, పర్పుల్ వంటి తాజా రంగులలో అందుబాటులోకి రానున్న ది. ఐఫోన్17 బేస్ ధర సుమారు రూ. 89, 900 నుంచి ఉంటుంది. ఐఫోన్ 17 ఎయిర్ ధర రూ.95,000 వరకు, అత్యంత ఖరీదైన ప్రో మ్యాక్స్ మోడల్ ధర రూ. 1,64,900 వరకు ఉండొచ్చని భావిస్తున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.